ట్టమాత్రమునిండించుకొనువాఁడు.

ఆత్మయోనిః-ఇ-పు- చతుర్ముఖః-౨మన్మథః ॥
తె॥౧బ్రహ్మ-౨మదనుఁడు.

ఆత్మా-న్-పు-జీవః-౨యత్నః- ౩ధృతిః-౪బు
ద్ధిః-౫స్వభావః - ౬బ్రహ్మ-౭దేహః-౮
ఇంద్రియమ్-౯గంధవాహః-౧౦మనః-
౧౧పరమాత్మా॥ తె॥౧జీవాత్మ-౨ప్రయ
త్నము- ౩ధైర్యము-౪మతి- ౫స్వభావ

ము-౬ బ్రహ్మదేవుఁడు-౭ శరీరము-౮ ఇం
ద్రియము-౯ గాలి-౧౦ ఉల్లము-౧౧ పర
బ్రహ్మము.
ఆత్రేయః-అ-పు- చంద్రః-౨ మునివిశేషః॥
తె॥ ౧ రేవెలుఁగు-౨ దత్తాత్రేయముని.
ఆత్రేయీ-ఈ-స్త్రీ-రజస్వలా-౨ నదీవిశేషః-
౩ మునిభార్యా॥ తె॥ ౧ బహిష్ఠి-౨ ఒకా
నొకయేఱు-౩ ఋషిభార్య
ఆథర్వణమ్-అ-న- అథర్వఋషిదృష్టవేద
భాగసమూహః - ౨ అథర్వఋషిప్రో
క్తవేదభాగసమూహః॥ తె॥ ౧ అథర్వుఁడ
నుఋషిచూచిన వేదసముదాయము-౨
అథర్వఋషిచెప్పిన వేదభాగసంఘము
ఆథర్వణః-అ-పు- అథర్వణవేదజ్ఞః- ౨ పురో
హితః॥ తె॥ ౧ అథర్వణవేదముఁ దెలిసిన
వాఁడు-౨ పురోహితుఁడు.
ఆదతః-అ-పు-బంధకస్థితసేవకః॥ తె॥ కుదువ
యుంచిన సేవకుఁడు.
ఆదర్శః-అ-పు-దర్పణః- ౨ అష్ఠీలమ్- ౩ టీకా
గ్రంథః-౪ ప్రతిపుస్తకమ్॥ తె॥ ౧ అద్దము-
౨ అష్ఠీలము- ౩ వ్యాఖ్యానగ్రంథము- ౪
వేఱుప్రతి.
ఆదానమ్-అ-న-పాణీంద్రియధర్మః- ౨ నిషం
గావధికబాణాదానమ్-౩ గ్రహణమ్-౪
అశ్వాలంకారః॥ తె॥ ౧ కర్మేంద్రియము
లలో నెకటియగు చేతిధర్మము- ౨ అమ్ము
లపొదినుండి బాణము నెత్తుట - ౩ పుచ్చు
కొనుట-౪ గుఱ్ఱముయొక్క సొమ్ము.
ఆదాయః-అ-పు-ద్రవిణమ్-౨ లాభః- ౩ తా
మ్రపర్ణీసింధుసంగమః॥ తె॥ ౧ ధనము-౨
పెట్టినదానికంటె హెచ్చుగావచ్చుట -
౩ తామ్రపర్ణియను నేఱు సముద్రము
తోఁగలియుట.
ఆది-౦-౦-ప్రకాశః-౨ ప్రథమః-౩ ప్రయోజ
నమ్-౪ విహారః॥ తె॥ ౧ వెలుఁగు-౨ మొద
టిది-౩ ప్రయోజనము-౪ క్రీడ.
ఆదిః-ఇ-పు-ఆద్యః॥ తె॥ మొదటిది.
ఆదికవిః-ఇ-పు-వాల్మీకిః॥ తె॥ మొదటఁ గావ్య
ము చెప్పినయతఁడు.
ఆదితః-౦-౦-ఆదౌ॥ తె॥ మొదటినుండి.
ఆదితాలః-అ-పు- తాలప్రాణకలావిశేషః॥
తె॥ తాలప్రాణభూతమైనయొకానొ
కకళ.
ఆదితేయః-అ-పు-దేవః॥ తె॥ వేల్పు.
ఆదిత్యః-అ-పు- దేవః-౨ ద్వాదశసంజ్ఞా- ౩
సూర్యః-౪ ద్వాదశాదిత్యగణదేవతాన్య
తమః॥ తె॥ ౧ వేల్పు-౨ పన్రెండనెడు లె
క్క- ౩ రవి-౪ పన్నిద్దరుసూర్యులలో నె
కఁడు.
ఆదిత్యా-ఆ-స్త్రీ-సరస్వతీ॥ తె॥ వాణి,
ఆదీనవః-అ-పు-క్లేశః-౨ దోషః॥ తె॥ ౧ రాగ
ద్వేషాదిప్రయుక్తదుఃఖము-౨ దోసము
ఆదీనవః-అ-త్రి-క్లిష్టః-౨ దురంతః॥ తె॥ ౧ దుః
ఖితుఁడు-౨ అంతములేనిది.
ఆదిభిక్షుః-ఉ-పు-శివః॥ తె॥ హరుఁడు.
ఆదృతః-అ-త్రి-సాదరః-౨ అర్చితః॥ తె॥ ౧ ఆ
దరింపఁబడ్డవాఁడు - ౨ పూజింపఁబడ్డ
వాఁడు.
ఆదేశః-అ-పు-ఆజ్ఞా- ౨ వ్యాకరణవిహితోప
దేశవిశేషః॥ తె॥ ౧ ఉత్తరువు-౨ వ్యాకర
ణమునందు వర్ణాదులను విధించుట.
ఆద్యః-అ-త్రి- ప్రథమః-౨ ముఖ్యః-౩ భక్ష్యః॥
తె॥ ౧ మొదటిది- ౨ ప్రధానమయినది-౩
తినఁదగినది.
ఆద్యమాషకః-అ-పు- పంచగుంజాతులామా
నసువర్ణమ్॥ తె॥ అయిదుగురివెందగింజల

మొత్తుబంగారము.

ఆద్యూనః-అ-త్రి-ఔదరికః॥ తె॥తనపొట్టమాత్రముపోషించుకొనెడువాఁడు.

ఆద్వయికః-అ-పు-అద్వయికమతప్రవర్తకః॥ తె॥అద్వైతమతప్రవర్తకుఁడు.

ఆధాతుః-ఉ-సీ-ఆధారికా॥ తె॥ఎఱ్ఱజెఱ్ఱి.

ఆధానమ్ అ-న-న్యాసః॥ తె॥ఉంచడము.

ఆధారమ్-అ-న-గుదమ్॥ తె॥ముడ్డి.

ఆధారః-అ-పు-తటాకః-౨శాల్యాదిరతుణార్థజలధారణమ్-౩ఆలవాలమ్-౪అధికరణమ్॥ తె॥ ౧కోనేరు-౨బడ్డుచెరువు-౩పాదు-౪ధరించునది.

ఆధారదణ్డః-అ-పు-కశేరుకా॥ తె॥ వెన్నుయెముక.

ఆధారశక్తిః-ఇ-సీ-సర్వలోకభారకాధస్థితశక్తిః॥ తె॥లోకములన్నిటిని మోయువానిక్రిందనుండుశక్తి.

ఆధారికా-ఆ-సీ ధారీ-౨ఆధాతుః॥ తె॥౧ కోరెందచెట్టు-౨ఎఱ్ఱజెఱ్ఱి.

ఆధారీ-ఈ-సీ-ధారీ॥ తె॥కోరెందచెట్టు.

ఆధిః-ఇ-సీ - అనిష్టావాప్తిజాతమనోవ్యథా-౨అధిష్ఠానమ్-౩వ్యసనమ్ - ౪బంధకః॥ తె॥౧అనిష్టమువచ్చుటచేతఁగలిగెడు చిత్తబాధ-౨ఆశ్రయము-౩ జూదము మొదలైనవ్యసనము-౪తాకట్టు.

ఆధీగవః-అ-పు-సామవిశేషః-౨ మునివిశేషః ౩మాతులః॥ తె॥౧ ఒకానొకసామము-౨ఒకానొకఋషి-౩ మేనమామ.

ఆధూతః-అ-త్రి-ప్రేంఖితః॥ తె॥ కదిలింపఁబడ్డది.

ఆధేయః-అ-త్రి-ఆధారప్రతిసంబంధీ॥ తె॥ఒకదానిమీఁదనుండునది.

ఆధేయపర్యాయః-అ-పు-అలంకారవిశేషః॥ తె॥ఒకానొకయలంకారము.

ఆధోరణః-అ-పు-హాస్తిపకః॥ తె॥మావటీఁడు

ఆధోరూపికా-ఆ-సీ - అధోరూపభావప్రాశస్త్యమ్-౨అధోరూపకర్మప్రాశస్త్యమ్॥ తె॥౧ అధోరూపమయిన యభిప్రాయముయొక్క ప్రసిద్ధి-౨అధోరూపమయిన పనియొక్క ప్రసిద్ధి.

ఆధ్మాతః-అ-త్రి-శబ్దితః-౨పవనః-౩ వ్యాధిః-౪దధి॥ తె॥౧ఊదఁబడ్డది-౨గాలి-౩ రోగము-౪పెరుగు.

ఆధ్యానమ్-అ-న-ఇష్టానిష్టకార్యవిచారః॥ తె॥ ఇష్టానిష్టములగుపనులుగురించి యాలోచించుట.

ఆనకః-అ-(సీ)-పటహవాద్యమ్-౨భేరీ-౩మృదంగః-౪ధ్వనన్మేఘః-౫గోవిందః - ౬మదనాలయః॥ తె॥౧తప్పెట-౨దుందుభి ౩ మద్దెల-౪శబ్దించునట్టిమేఘము-౫ గోవిందుఁడు-౬యోని.

ఆనకదుందుభిః-ఇ-పు-వసుదేవః॥ తె॥ కృష్ణునియొక్కతండ్రి.

ఆనఙ్జః-అ-పు-కుబేరః-౨శివః॥ తె॥౧ కుబేరుఁడు-౨శంభువు.

ఆనఙ్జః-అ-త్రి-స్వారస్యగ్రాహీ॥ తె॥స్వారస్యమునుదెలుసుకొనువాఁడు.

ఆనతమ్-అ-న-సంగమః॥ తె॥ చేరిక.

ఆనతః-అ-త్రి-అధోముఖనమ్రః॥ తె॥ దివరకొంచముక్రిందికివంగినది.

ఆనద్ధమ్-అ-న - చర్మాచ్ఛాదితమద్దలాదివాద్యమ్॥ తె॥తోలుచేతఁ గప్పఁబడ్డ మద్దెల మొదలైనవాద్యము.

ఆనద్ధః-అ-త్రి-ఆబద్ధః॥ తె॥కట్టఁబడ్డది.

ఆననమ్-అ-న-ముఖమ్॥ తె॥ మొగము.

ఆనన్దమ్-అ-న-ఆకాశః॥ తె॥ఆకసము.

ఆనన్దః-అ-పు-సంవత్సరవిశేషః-౨సుఖమ్-౩యతిసంప్రదాయభేదజ్ఞానార్థచిహ్నమ్-౪-వార్షుకసూర్యకిరణః॥ తె॥ ౧అఱువదియేండ్లలోనొకటి-౨అసౌఖ్యము-౩సన్న్యాసులసంప్రదాయమును దెలిపెడి గుఱుతు-౪వర్షప్రదమైనసూర్యకిరణము.

ఆనన్దకాననమ్-అ-న-కాశీపురమ్॥ తె॥ కాశీపత్తనము.

ఆనన్దథుః-ఉ-పు-ఆనందః॥ తె॥ సంతసము.

ఆనన్దనమ్-అ-న-చిరకాలాగతబంధుమిత్రాలింగనాదిజనితసుఖానుభవః॥ తె॥ పెద్దకాలమునకువచ్చినచుట్టములను స్నేహితులనుగౌఁగలించుకొనుటచేతఁగలిగెడుసంతోషానుభవము.

ఆనన్దనీ-ఈ-సీ-బ్రహ్మపురీ॥ తె॥ బ్రహ్మదే { (వునిపట్టణము

ఆనన్దాత్మా-న్-పు-చతుర్ముఖః॥ తె॥ బ్రహ్మ.

ఆనన్దాలయః-అ-పు-చంద్రలోకః॥ తె॥ చంద్రునియొక్క-లోకము.

ఆనర్తః-అ-పు-యుద్ధమ్-౨నృత్తశాలా-౩దేశవిశేషః-౪జనమ్-౫అబ్ధిః॥ తె॥ ౧జగడము-౨నాట్యశాల-౩ఒకానొకదేశము-౪తోలు-౫సముద్రము.

ఆనాయః-అ-పు-జాలమ్-౨మూలఫలోదుంబరవృక్షః॥ తె॥ ౧వల-౨అడుగునఁగాచునట్టిమేడిచెట్టు.

ఆనాయ్యః-అ-పు-గార్హపత్యానీతదక్షిణాగ్నికుండసంస్కృతాగ్నిః॥ తె॥ గార్హపత్యము నుండితెచ్చి దక్షిణాగ్నియందుమంటచేసిననిప్పు.

ఆనాహః-అ-పు-మలమూత్రబంధనరోగః-౨వస్త్రాదిదైర్ఘ్యమ్॥ తె॥ ౧మలమూత్రములనుగట్టెడిరోగము - ౨బట్టలుమొదలైనవాటిపొడవు.

ఆనిరహతః-అ-పు-దేవసంఖ్యమ్-౨ప్రాణిసంఖ్యమ్-౩జనార్దనః॥ తె॥ ౧దేవతులయుద్ధము - ౨జంతువులయుద్ధము - ౩విష్ణువు.

ఆనీలయష్టికా-ఆ-సీ-అంబుదఫలీ॥ తె॥ మూలుగుచెట్టు.

ఆనుపూర్వకమ్-అ-న-అనుక్రమః॥ తె॥ వరుస

ఆనుపూర్వీ-ఈ-సీ-అనుక్రమః॥ తె॥ వరుస.

ఆనుపూర్వ్యమ్-అ-న-అనుక్రమభావః-౨అనుక్రమకర్మ॥ తె॥ ౧వరుసఁదనము-౨వరుసపని.

ఆనుపూర్వ్యా-ఈ-సీ-అనుక్రమభావః-౨అనుక్రమకర్మ॥ తె॥ ౧వరుసఁదనము-౨వరుసపని.

ఆనేతవ్యమ్-అ-న-ఆనయనమ్॥ తె॥ తేవడము.

ఆన్త్రమ్-అ-న-పురీతత్॥ తె॥ పేఁగు.

ఆన్త్రసమావృతః-అ-పు-జలకుక్కుటః॥ తె॥ నీరుకోడి.

ఆన్దోలః-అ-పు-ఆందోలికా॥ తె॥ అందలము.

ఆన్దోలనమ్-అ-న-ఆందోలికా॥ తె॥ అందలము.

ఆన్దోలికా-ఆ-సీ-ఆందోలనమ్॥ తె॥ అందలము

ఆన్దోలితః-అ-త్రి-ప్రేంఖోలితః॥ తె॥ ఊఁగింపఁబడ్డది.

ఆన్ధకమ్-అ-న-పాతాళలోకః-౨అంధసమూహః॥ తె॥ ౧పాతాళలోకము-౨గుడ్డివాండ్రగుంపు.

ఆన్ధకీ-ఈ-సీ-నైరృతదిక్॥ తె॥ నిరృతిదిక్కు.

ఆన్ధతీ-ఈ-సీ-నైరృతిపురీ॥ తె॥ నిరురుతియొక్క-పట్టణము.

ఆన్ధసికః-అ-త్రి-పాచకః॥ తె॥ వండెడివాఁడు.

ఆన్వీక్షికీ-ఈ-సీ-దండనీతిః॥ తె॥ దండనశాస్త్రము.

ఆపమ్-అ-న-జలసమూహః॥ తె॥ నీళ్లరాశి.

ఆపః-ప్-స్త్రీ-జలమ్॥ తె॥నీరు.

ఆపః-స్-న-జలమ్॥ తె॥ఉదకము.

ఆపక్వమ్-అ-న-అభ్యూషః॥ తె॥ నానఁబెట్టి యుడకఁబెట్టినగుగ్గిళ్లు.

ఆపగా-ఆ-స్త్రీ-నదీ॥ తె॥ఏఱు.

ఆపగ్నసఖః-అ-పు-శాకోటవృక్షః॥ తె॥ పెద్ద రేకుచెట్టు.

ఆపణః-అ-పు-నిషద్యా॥ తె॥అంగడి.

ఆపణికః-అ-పు-సార్ధవాహః॥ తె॥ క్రయవిక్రయకారకుఁడు, దుకాణదారియును.

ఆపత్-ద్-స్త్రీ-విపత్తిః॥ తె॥ఆపద.

ఆపత్తిః-ఇ-స్త్రీ-ప్రాపణమ్-౨దోషః॥ తె॥ ౧పొందించుట-౨దోషము.

ఆపత్ప్రాప్తః-అ-త్రి-ఆపన్నః॥ తె॥ ఆపదనొందినవాఁడు.

ఆపన్నః-అ-త్రి-ఆపత్ప్రాప్తః-౨ప్రాప్తః॥ తె॥ ౧ఆపదనొందినవాఁడు-౨పొందినవాఁడు

ఆపన్నగ్రామః-అ-పు-ప్రాప్తగ్రామః॥ తె॥ గ్రామమును జెందినవాఁడు.

ఆపమిత్యకమ్-అ-న-నియమాప్తమ్॥ తె॥ కుదువయుంచియెరవు తెచ్చినవస్తువు

ఆపాతః-అ-పు-తదాత్వమ్॥ తె॥అప్పుడు.

ఆపానమ్-అ-న-పానగోష్ఠీ॥ తె॥ సంఘముగానుండిపానము చేయుచోటు.

ఆపీడః-అ-పు-శేఖరః॥ తె॥ శిఖయందుఁగట్టి గాఁజుట్టినపూలదండ.

ఆపీనమ్-అ-న-ఊధః॥ తె॥పొదుగు.

ఆపీవరః-అ-పు-ఆపీవరేక్షుః॥ తె॥ దలముగా బలిసినచెఱుకు.

ఆపూపికమ్-అ-న-భక్ష్యసమూహః॥ తె॥పిండివంటలగుంపు.

ఆపూపికః-అ-త్రి-భక్ష్యకారః॥ తె॥ పిండివంటలువండెడివాఁడు.

ఆపౌగణ్డః-అ-పు-శిశుకః-౨వికలాంగః-౩భీరుకః॥ తె॥ ౧కుఱ్ఱవాఁడు-౨అవయవములలోఁదక్కువఁగలవాఁడు-౩పంద.

ఆప్తమ్-అ-న-భాగహారః॥ తె॥ వంతుపుచ్చుకొనుట.

ఆప్తః-అ-పు-విశ్వాసయోగ్యమిత్రమ్॥ తె॥ నమ్మఁదగినచెలికాఁడు.

ఆప్తః-అ-త్రి-భాగహారవాన్-౨లబ్ధః-౩సఖ్యమ్॥ తె॥ ౧వంతుపుచ్చుకొన్నవాఁడు-౨పొందఁబడినది-౩చెలిమి.

ఆప్తిః-ఇ-స్త్రీ-సంబంధః-౨లాభః॥ తె॥ ౧చేరిక-౨ఆదాయము.

ఆప్యమ్-అ-న-పారిభావ్యమ్-౨పట్వదాభశక్తికాకృతపింగళవర్ణసాధు॥ తె॥ ౧చెంగలికోష్టు-౨తుమ్మెదవంటియాఁగెలుబెట్టిన గోరోచనపువన్నెగలతేనె.

ఆప్యః-అ-త్రి-జలమయః-౨జలజాతసర్వవస్తు॥ తె॥ ౧నీటిమయము-౨నీటియందుఁబుట్టినయన్నివస్తువులు.

ఆప్యాయనమ్-అ-న-తృప్తిః-౨హర్షః-౩బంధుసంగమః॥ తె॥ ౧తృప్తి-౨సంతోషము-౩చుట్టముల చేరిక.

ఆప్రపదీనః-అ-త్రి-ప్రపదపర్యంతలంబమానాంశుకమ్॥ తె॥ మీఁగాలుపర్యంతము వ్రేలాడుబట్ట.

ఆప్లవః-అ-పు-స్నానమ్॥ తె॥మునుఁగుట.

ఆప్లావః-అ-పు-స్నానమ్॥ తె॥మునుఁగుట.

ఆప్లుతః-అ-పు-స్నాతకః॥ తె॥ వేదముచదివిన వెనుక వేఱాశ్రమమునుబొందక వ్రతముచేయువాఁడు.

ఆప్లుతః-అ-త్రి-స్నాతః॥ తె॥ స్నానముచేసిన వాఁడు.

ఆబన్ధః-అ-పు-యుగహాలబంధనమ్-౨దృఢబం

ధః-౩ ప్రేమ-౪ అలంకారః॥ తె॥ ౧ నాఁగటికిని ప్రాఁజుకును గట్టే మోకు-౨ గట్టిదైన బంధము-౩ ఇష్టము-౪ ఆభరణము.

ఆబ్దికః-అ-పు-వేణుధ్మః॥ తె॥ పిల్లఁగ్రోవి నూఁదువాఁడు.

ఆభరణమ్-అ-న-విభూషణమ్॥ తె॥ నగ.

ఆభాణకః-అ-పు-అమూలకలోకప్రవాదః॥ తె॥ నిరాధారమయిన జనవాదము.

ఆభాషణమ్-అ-న-బంధుమిత్రసంభాషణమ్ తె॥ చుట్టములతోను స్నేహితులతోను మాటలాడుట.

ఆభాస్వరః-అ-పు-చతుఃషష్ట్యాభాస్వరగణదేవతాన్యతమః-౨ చతుఃషష్టిసంజ్ఞా॥ తె॥ ౧ అఱువదినాలుగు భాస్వరగణదేవతలలోనొకఁడు-౨ అఱువదినాలుగు.

ఆభిషుః-ఉ-పు-కిరణః॥ తె॥ కిరణము.

ఆభీరః-అ-పు-గోపాలః॥ తె॥ గొల్లవాఁడు.

ఆభీరపల్లీ-ఈ-సీ-ఘోషః॥ తె॥ గొల్లపల్లె.

ఆభీరీ-ఈ-సీ-గోపాలభార్యా-౨ గోపాలజాతి(స్త్రీ)॥ తె॥ ౧ గొల్లవాని పెండ్లాము-౨ గొల్లది.

ఆభీలమ్-అ-న-భయానకరసః-౨ కష్టమ్॥ తె॥ ౧ దారుణరసము-౨ సంకటము.

ఆభీలః-అ-త్రి-భయానకరసవాన్-౨ కష్టవాన్॥ తె॥ ౧ దారుణరసముగలవాఁడు-౨ సంకటముగలవాఁడు.

ఆభీలః-అ-పు-వరుణః॥ తె॥ పడమటిదిక్కునకధిపతి.

ఆభీషుః-ఉ-పు-కిరణః-౨ పాశః॥ తె॥ ౧ కిరణము-౨ పగ్గము.

ఆభోగః-అ-పు-చిత్తపరిపూర్ణతా-౨ రచనాదిపరిపూర్ణతా-౩ యత్నః-౪ వరుణచ్ఛత్రమ్॥ తె॥ ౧ మనస్సుయొక్క పరిపూర్తి-౨ కర్మాదిపరిపూర్తి-౩ యత్నము-౪ వరుణునియొక్క గొడుగు.

ఆమ-౦-౦-జ్ఞాననిశ్చయః-౨ ఆనుగుణ్యమ్॥ తె॥ ౧ తెలిసియున్ననుట-౨ ఔఁగా.

ఆమః-అ-పు-రోగః॥ తె॥ తెగులు.

ఆమః-అ-త్రి-అపక్వః॥ తె॥ ఉడకనిది.

ఆమగన్ధిః-ఇ-త్రి-అపక్వమత్స్యమాంసాదిగంధవదామద్రవ్యమ్॥ తె॥ పచనము కాని మత్స్యమాంసాదులవాసనగల యామ ద్రవ్యము.

ఆమణ్డః-అ-పు-ఏరండవృక్షః॥ తె॥ ఆముదపు చెట్టు.

ఆమనస్యమ్-అ-న-ప్రసూతివ్యాధికృతకష్టమ్॥ తె॥ ప్రసవవేదన.

ఆమన్త్రణమ్-అ-న-ఆహ్వానమ్॥ తె॥ పిలవడము

ఆమబద్ధః-అ-పు-ప్రస్తుతః-౨ సుతః-౩ రోగవిశేషః॥ తె॥ ౧ స్తోత్రము చేయఁబడ్డవాఁడు-౨ కొడుకు-౩ ఒకానొకరోగము.

ఆమయః-అ-పు-రోగః॥ తె॥ వ్యాధి.

ఆమయావీ-న్-త్రి-రోగీ॥ తె॥ రోగగ్రస్తుఁడు.

ఆమరమ్-అ-న-హ్రీబేరమ్॥ తె॥ కురువేరు.

ఆమరా-ఆ-సీ-ఇంద్రపురీ॥ తె॥ ఇంద్రుని నగరము.

ఆమరీ-ఈ-సీ-ఇంద్రపురీ॥ తె॥ ఇంద్రుని ప్రోలు

ఆమర్షః-అ-పు-క్రోధః॥ తె॥ కోపము.

ఆమలకః-అ-(సీ)-ధాత్రీ॥ తె॥ ఉసిరిక చెట్టు.

ఆమలకీ-ఈ-సీ-భూధాత్రీ-౨ ధాత్రీ॥ తె॥ ౧ నేలయుసిరిక చెట్టు-౨ ఉసిరిక చెట్టు.

ఆమిక్షా-ఆ-సీ-క్షీరవికృతిః॥ తె॥ జున్ను.

ఆమిషమ్-అ-న-ఉత్కోచః-౨ ఉపధానమ్-౩ లోభః-౪ మాంసమ్॥ తె॥ ౧ కానుక-౨ తలగడ-౩ లోభము-౪ మాంసము

ఆమిషః-అ-పు-సుందరాకారరూపాదివిష

యః॥ తె॥ చక్ర నిరూపము మొదలయినవి
షయము.

ఆమిషః-అ-త్రి-భోగ్యవస్తు॥ తె॥ భుజింపఁదగినద్రవ్యము.

ఆమిషాశీన్-త్రి-మాంసభక్షకః॥ తె॥ మాంసముతినెడివాఁడు.

ఆమిషీ-ఈ-సీ-భూతజటా-౨రోగవిశేషః॥ తె॥ ౧జటామాంసి-౨ఒకానొకరోగము

ఆమీవత్సరః-అ-పు-దేవసంఘః-౨దేవదారువృక్షః॥ తె॥ ౧దేవతలసముదాయము-౨దేవదారుచెట్టు.

ఆమీషమ్-అ-న-మాంసమ్॥ తె॥ మాంసము.

ఆముక్తః-అ-త్రి-శరీరబద్ధకవచమ్॥ తె॥ శరీరమందుఁదొడుగుకొనెడియినుపచొక్కాయి.

ఆముష్యాయణః-అ-పు-సత్కులప్రసూతః॥ తె॥ మంచివంశమందుఁబుట్టినవాఁడు.

ఆమోదః-అ-పు-ఆనందః-౨విమర్దోత్థమనోహరదూరవ్యాపిగంధః॥ తె॥ ౧సంతోషము-౨జనసమ్మర్దమందుఁబుట్టి దూరము వ్యాపించుమంచివాసన.

ఆమోదీన్-త్రి-ముఖవాసనగంధద్రవ్యమ్॥ తె॥ యక్షకర్దమాదులు.

ఆమోదీన్-పు-సప్తవర్షగజః॥ తె॥ ఏడేండ్లఏనుఁగు-

ఆమ్నాతః-అ-పు-శిక్షితః-౨సద్గుణసంపన్నః॥ తె॥ ౧చదువుకొన్నవాఁడు-౨మంచిగుణములుగలవాఁడు.

ఆమ్నాయః-అ-పు-వేదః-౨గురుపరంపరోపదేశప్రాప్తవేదవ్యాకరణాది విద్యాస్థానమ్-౩సద్గురుపరంపరాగత రహస్యోపదేశః-౪సంప్రదాయః-౫కులమ్-౬అధ్యయనమ్॥ తె॥ ౧శ్రుతి-౨గురుపరంపరోపదేశముచేతబొందఁబడినవేదవ్యాకరణాదివిద్యాస్థానము-౩సద్గురుపరంపరాగతమయినరహస్యోపదేశము-౪వాడుక-౫వంశము-౬చదువుట.

ఆమ్రః-అ-పు-చూతవృక్షః॥ తె॥ మామిడి (చెట్టు)

ఆమ్రాతకః-అ-పు-పీతనవృక్షః॥ తె॥ అంబాళపుచెట్టు.

ఆమ్రేడితం-అ-న-ద్వి(స్త్రి)రుక్తమ్॥ తె॥ రెండుమూఁడుమాఱ్లుపలకడము.

ఆమ్లః-అ-త్రి-ఆమ్లరసవాన్॥ తె॥ పుల్లనిది.

ఆమ్లః-అ-పు-ఆమ్లరసః-౨ఆమ్లఫలమ్-౩చాంగేరికౌషధిః॥ తె॥ ౧పులుసు-౨చింతపండు౩పులిచింత.

ఆమ్లఖలః-అ-త్రి-ఆమ్లకృతఖలః॥ తె॥ చారు,దప్పలము మొదలైనది.

ఆమ్లమల్లికా-ఆ-సీ-వన్యశింబీధాన్యమ్॥ తె॥ అడవిశింబిధాన్యము.

ఆమ్లవేతసః-అ-పు-సహస్రవేధీ॥ తె॥ పుల్లప్రబ్బచెట్టు.

ఆమ్లాతకః-అ-పు-పీతనవృక్షః॥ తె॥ అంబాళపుచెట్టు.

ఆమ్లానికా-ఆ-సీ-తాంబూలవల్లీ॥ తె॥ తమలపాకుతీఁగె.

ఆయతః-అ-త్రి-దీర్ఘః॥ తె॥ నిడుపయినది,

ఆయతనమ్-అ-న-దేవాలయః-౨గృహమ్॥ తె॥ ౧గుడి-౨ఇల్లు.

ఆయతా-ఆ-సీ-సంగీతశ్రుతిజాతవిశేషః॥ తె॥ సంగీతశ్రవణముచేతఁగలిగినవిశేషము.

ఆయతిః-ఇ-సీ-భవిష్యత్కాలః-౨దీర్ఘతా-౩ప్రభావః-౪ఆగామిఫలమ్-౫స్నేహః౬వశిత్వమ్-౭వాసరః-౮మర్యాదా-౯ఆయత్తః॥ తె॥ ౧రాఁబోవుకాలము-౨నే

దుపు - ౩ మాహాత్మ్యము - ౪ రాఁగలప్ర
యోజనము-౫ చెలిమి-౬ ఇంద్రియనిగ్ర
హము-౭ దినము - ౮ మర్యాద- ౯ స్వాధీ
నుఁడు.

ఆయత్తః-అ-త్రి-పరాధీనః॥ తె॥ ఒకనికిలోఁ
బడ్డవాఁడు.

ఆయశ్శూలికః-అ-త్రి-తీక్ష్ణసాధనవధాయో
గ్యః॥ తె॥ పదునైనయాయుధముచేతఁజం
పఁదగనివాఁడు.

ఆయస్తః-అ-త్రి-క్షిప్తః-౨కుపితః-౩హృతః-
౪క్లేశితః-౫తేజితః॥ తె॥ ౧విసరఁగొట్టఁ
బడ్డది-౨కోపముఁగలది-౩హరింపఁబడ్డది-
౪ఖేదముఁగలది-౫సానపెట్టఁబడ్డది.

ఆయామః-అ-పు-దైర్ఘ్యమ్॥ తె॥ నిడివి.

ఆయాసః-అ-పు-ఉద్యోగః॥ తె॥ వ్యాపారము

ఆయుః-స్-న-జీవితకాలః-౨ఆజ్యమ్-౩అష్ట
సంఖ్యా॥ తె॥ ౧బ్రతుకుకాలము-౨నెయ్యి
౩ఎనిమిది.

ఆయుధమ్-అ-న-ప్రహరణమ్॥ తె॥ ఆయుధము

ఆయుధికః-అ-పు-ఆయుధజీవీ॥ తె॥ ఆయుధ
ములచేతఁ బ్రతుకువాఁడు.

ఆయుధేన్ద్రమ్-అ-న-విష్ణుచక్రమ్॥ తె॥ విష్ణు
వుయొక్కచక్రాయుధము.

ఆయుష్మాన్-త్-త్రి-దీర్ఘాయుర్యుక్తః॥ తె॥ దీ
ర్ఘాయువుఁగలవాఁడు.

ఆయుష్మాన్-త్-పు-పంచాంగయోగవిశేషః
॥ తె॥ ఒకానొకపంచాంగయోగము.

ఆయూరేఖా-ఆ-సీ-ఆయుర్లక్షణమ్॥ తె॥ ఆ
యువునుదెలిపెడిరేఖ.

ఆయోగః-అ-పు- గంధమాల్యాపహారః-౨
రోధః-౩వ్యాపృతిః॥ తె॥ ౧గంధమునుపూ
లదండనుదోఁచుకొనడము-౨రోధము-
౩వ్యాపించుట.

ఆయోగవః-అ-పు-వైశ్యస్త్రీశూద్రపురుష
జాతః॥ తె॥ కోమటిదానియందుశూద్రు
నిచేతఁగలిగినవాఁడు.

ఆయోధనమ్-అ-న-యుద్ధమ్-౨వధః॥ తె॥ ౧జ
గడము-౨చంపుట.

ఆరః-అ-పు-అంగారకః-౨శనిః॥ తె॥ ౧మూఁ
డవగ్రహము-౨ఏడవగ్రహము.

ఆరకూటః-అ-(సీ)-రీతిః॥ తె॥ ఇత్తడి.

ఆరక్షః-అ-పు- గజకుంభాధోదేశః-౨పురర
క్షకః-౩దక్షిణః॥ తె॥ ౧ఏనుఁగుగండస్థల
ముయొక్కక్రిందిభాగము-౨కొత్తవా
లుబంట్రోతు-౩దక్షిణనాయకుఁడు.

ఆరక్షః-అ-త్రి-రక్షణీయః॥ తె॥ కాపాడఁద
గినది.

ఆరగ్వధః-అ-పు- శమ్యాకవృక్షః॥ తె॥ రేల
చెట్టు.

ఆరఘట్టః-అ-పు-అంధకూపః॥ తె॥ లోఁతు నుయ్యి

ఆరట్టజః-అ-పు-ఆరట్టదేశజాతాశ్వః॥ తె॥ ఆ
రట్టమనుదేశమందుఁబుట్టినగుఱ్ఱము.

ఆరణిః-ఇ-పు-కుక్కుటః॥ తె॥ కోడి.

ఆరతిః-ఇ-సీ-ఉపరమః॥ తె॥ చాలించడము.

ఆరనాళకమ్-అ-న-తండులోదకమ్॥ తె॥ పులి
గడుగు.

ఆరభటః-అ-పు-భటః॥ తె॥ కాలిబంటు.

ఆరభటీ-ఈ-సీ-కావ్యవృత్తివిశేషః॥ తె॥ కా
వ్యమందలివృత్తిభేదము.

ఆరమ్భమ్-అ-న-నాటకాంగవిశేషః॥ తె॥ ఒ
కానొకనాటకాంగము.

ఆరమ్భః అ-పు-ఉద్యోగః-౨వధః-౩దర్పః-౪
త్వరా॥ తె॥ ౧వ్యాపారము-౨చంపుట-
౩క్రొవ్వు-౪వేగము.

ఆరవః-అ-పు-ధ్వనిః॥ తె॥ చప్పుడు.

ఆరా-ఆ-సీ-చర్మభేదనీ॥ తె॥ తోళ్లకుట్టెఆరె.

ఆరాత్-౦-౦-దూరమ్-౨సమీపమ్-౩అపాయః-౪ఉత్సంగః-౫కోమలమ్-౬అన్యతః॥ తె॥ ౧దవ్వు-౨చెంత-౩హాని-౪తొడ-౫మెత్తనిది-౬కల్ల.

ఆరాధనమ్-అ-న-సేవా-౨వచనమ్-౩తోషణమ్-౪ప్రాప్తిః॥ తె॥ ౧కొలువు-౨మాట-౩సంతోషపెట్టుట-౪పొందడము.

ఆరామః-అ-పు-పురసమీపకృత్రిమవనమ్-౨మత్స్యవిశేషః॥ తె॥ ౧పట్టణమునకుదాపయినతోఁట-౨ఒకానొకచేఁప.

ఆరామశాకమ్-అ-న-బాష్పమ్॥ తె॥ తోఁటకూర.

ఆరామశీతలః అ-పు-దేవగంధః॥ తె॥ గోడసాలచెట్టు.

ఆరాలికః-అ-త్రి-పాచకః॥ తె॥ వండెడివాఁడు.

ఆరావః-అ-పు-ధ్వనిః॥ తె॥ చప్పుడు.

ఆరేవతః-అ-పు-ఆరగ్వధవృక్షః॥ తె॥ రేలచెట్టు.

ఆరోగ్యమ్-అ-న-అనామయః॥ తె॥ రోగములేకయుండుట.

ఆరోహః-అ-పు-వస్త్రాదిదైర్ఘ్యమ్-౨శ్రోణ్యామ్-౩ఆరోహణమ్-౪సముచ్ఛ్రాయః-౫మానః-౬అశ్వాదిసాదీ॥ తె॥ ౧బట్టలుమొదలయినవాటినిడుపు-౨పిఱుఁదు-౩ఎక్కుట-౪పొడుగు-౫నెల-౬గుఱ్ఱముమొదలయినవాటిరౌతు.

ఆరోహణమ్-అ-న-సోపానమ్-౨సమారోహః-౩ప్రరోహణమ్॥ తె॥ ౧మెట్టు-౨ఎక్కుట-౩మొలచుట.

ఆరోహ్యః-అ-పు-తరండకః॥ తె॥ పటినిదాఁటుపుట్టి.

ఆర్కవకమ్-అ-న-మాక్షికనామపర్వతధాతుః॥ తె॥ మాక్షికమనెడిపేరుగలకొండలోనిధాతువు.

ఆర్గ్వధః-అ-పు-శమ్యాకవృక్షః॥ తె॥ రేలచెట్టు.

ఆర్చీ-ఈ-సీ-వైదికచ్ఛందఃకృతమంత్రపాదవిశేషః॥ తె॥ వైదికఛందస్సులోనియొకానొకమంత్రపాదము.

ఆర్జకః-అ-పు-సంపాదకః-౨వృక్షవిశేషః॥ తె॥ ౧సంపాదించువాఁడు-౨ఒకానొకచెట్టు.

ఆర్జవమ్-అ-న-ఋజుత్వమ్॥ తె॥ సరిగానుండుట.

ఆర్జవః-అ-పు-పర్ణాసవృక్షః॥ తె॥ ౧గగ్గెరచెట్టు.

ఆర్జునీ-ఈ-సీ-బాహుదానదీ-౨ఉషాకన్యా-౩కుట్టనీ॥ తె॥ ౧బాహుదయనుపేఱు-౨ఉషయనుకన్నియ-౩కుంటెనకత్తె.

ఆర్తగలః-అ-పు-ఝింటీవృక్షః-౨తుజాలకః॥ తె॥ ౧నల్లపెద్దగోరింటచెట్టు-౨ఆరుదొండచెట్టు.

ఆర్తదలః-అ-పు-బింబికాలతా॥ తె॥ దొండచెట్టు.

ఆర్తవమ్-అ-న-స్త్రీధర్మః-౨పుష్పమ్॥ తె॥ ౧కెలుపు-౨పువ్వు.

ఆర్తవః-అ-త్రి-ఋతుభవః॥ తె॥ ఋతువునందుఁబుట్టినది.

ఆర్తిః ఇ-సీ-పీడా-౨ధనుష్కోటీ॥ తె॥ ౧బాధ-౨వింటికొన.

ఆర్థికమ్-అ-న-వృద్ధిజీవనమ్॥ తె॥ వడ్డిచేతఁబ్రతుకుట.

ఆర్ద్రః-అ-త్రి-క్లిన్నః॥ తె॥ తడిసినది.

ఆర్ద్రకమ్-అ-న-శృంగిబేరమ్॥ తె॥ అల్లము.

ఆర్ద్రకః-అ-పు-విశ్వదేవవిశేషః-౨కీటవిశేషః॥ తె॥ ౧విశ్వదేవతలలోనొకఁడు-౨ఆర్ద్రపురుగు.

ఆర్ద్రా-ఆ-సీ-నక్షత్రవిశేషః॥ తె॥ ఆరుద్రయనునక్షత్రము.

ఆర్యః-అ-పు-నాట్యోక్తపతిః॥ తె॥ నాట్యసంకేతమందుఁబెనిమిటి.

ఆర్యః-అ-త్రి-కులీనః ౨న్యాయ్యః-౩ సాధుః ॥ తె॥ ౧ మంచికులమునఁబుట్టినవాఁడు-౨ న్యాయముతోఁగూడినది-౩ సాధువు

ఆర్యపుత్రః అ పు- నాట్యోక్తస్వపతిః॥ తె॥ నాట్యసంకేతమందుఁ దనమిండగాఁడు.

ఆర్యా-ఆ-సీ-పార్వతీ- ౨పూజ్యస్త్రీ- ౩ ధాన్యవిశేషః-౪వృత్తవిశేషః॥ తె॥ ౧ గౌరి-౨ పూజ్యురాలు-౩ ఒకానొకధాన్యము-౪ ఒకానొకవృత్తము.

ఆర్యాణీ- ఈ- సీ- పూజ్యస్త్రీ॥ తె॥ పూజ్యురాలు.

ఆర్యావర్తః-అ- పు - హిమవద్వింధ్యమధ్య ప్రాక్సముద్రాదిపశ్చిమసముద్రపర్యంతదేశః॥ తె ॥ హిమవత్పర్వతమునకును వింధ్యపర్వతమునకును నడుమనుండు దేశము.

ఆర్యీ-ఈ-సీ- పూజ్యభార్యా ॥ తె ॥ పూజ్యునియిల్లాలు.

ఆర్షమ్-అ-న-పదమధ్యపాదావసానద్వితీయపాదవత్త్రిపాదిమంత్రః ॥ తె ॥ పదముయొక్క నడుమను-పాదముయొక్క కొనను రెండవపాదముగలిగిన మూఁడుపాదములమంత్రము.

ఆర్షజగతీ-ఈ-సీ-ఆర్షజగతీచ్ఛందః ॥ తె ॥ ఋషిప్రోక్తమైనజగతీచ్ఛందస్సు.

ఆర్షపఙ్క్తిః-ఇ-సీ- ఆర్షపఙ్క్తిచ్ఛందః ॥ తె॥ఋషిప్రోక్తమైనపఙ్క్తిచ్ఛందస్సు.

ఆర్షబృహతీ-ఈ సీ- ఆర్షబృహతీచ్ఛందః ॥ తె॥ఋషిప్రోక్తమైనబృహతీఛందస్సు.

ఆర్షభ్యః-అ-పు-షండతాయోగ్యః॥ తె॥ అచ్చుపోడిచేటందుకు యోగ్యమైనయెద్దు.

ఆర్షగాయత్రీ- ఈ-సీ - ఆర్షగాయత్రీచ్ఛందః॥ తె ॥ ఋషిప్రోక్తమైనగాయత్రీఛందస్సు.

ఆర్షత్రిష్టుప్-భ్-సీ-ఆర్షత్రిష్టుప్ఛందః తె॥ఋషిప్రోక్తమైనత్రిష్టుప్ఛందస్సు.

ఆర్షానుష్టుప్-భ్-సీ-ఆర్షానుష్టుప్ఛందః॥ తె॥ఋషిప్రోక్తమైనయనుష్టుప్ఛందస్సు

ఆర్షోష్ణిక్-హ-సీ-ఆర్షోష్ణిక్ఛందః॥ తె॥ ఋషిప్రోక్తమైనఉష్ణిక్ఛందస్సు.

ఆర్హతః-అ-పు-జైనశాస్త్రవేత్తా॥ తె॥ జైనశాస్త్రమెఱిఁగినవాఁడు.

ఆర్హతీ-ఈ-సీ- ఆర్హతభావః-౨ఆర్హతకర్మ తె॥౧ యోగ్యునిధర్మము౨యోగ్యునిపని

ఆర్హత్యా-ఆ-సీ-ఆర్హతభావః-౨ఆర్హతకర్మ తె ॥ ౧ యోగ్యునిభావము - ౨యోగ్యునిపని.

ఆర్హత్యమ్-అ-న-ఆర్హతభావః - ౨ఆర్హతకర్మ॥ తె॥౧ యోగ్యునిధర్మము-౨యోగ్యునిపని.

ఆలమ్-అ-న- వృశ్చికపుచ్ఛాగ్రశూకమ్ - ౨హరితాలకమ్॥ తె॥ ౧ తేలుకొండి-౨హరిదలము.

ఆలః-అ-పు-వికీరణః- ౨కుంతలః-౩ మృత్యుః-౪మదనాలయః॥ తె ॥ ౧ ఉద్వింత-౨తలవెంట్రుక-౩ మిత్తి-౪ భగము.

ఆలకః-అ-పు-మహానీలీ॥ తె॥ పెద్దనీలిచెట్టు.

ఆలప్తిః-ఇ-సీ- సంగీతరాగాభివ్యక్తిః॥ తె ॥ సంగీతరాగముయొక్క ప్రకాశము.

ఆలప్యాలమ్-౦-౦-నాలపితవ్యమ్॥ తె॥ పలుకవద్దు.

ఆలమ్భః-అ-పు- మారణమ్-౨స్పర్శః॥ తె॥ ౧ చంపుట-౨ముట్టడము.

ఆలయః-అ-పు-గృహమ్॥ తె॥ఇల్లు.

ఆలవాలమ్-అ-న-ఆవాలమ్॥ తె॥ పాదు.

ఆలస్యమ్ అ-న- వ్యభిచారిభావవిశేషః-౨అలసత్వమ్-౩ అతిక్రమః॥ తె॥ ౧ ఒకానొ

కవ్యభిచారిభావము-౨సోమరితనము-౩మీఱుట.

ఆలస్యః-అ-పు-జలసూకరః-౨మందః॥ తె॥౧నీటిపంది-౨అలసుఁడు.

ఆలానమ్-అ-న-గజబన్ధనస్థమ్భః॥ తె॥ఏనుఁగుఁగట్టునట్టికంబము.

ఆలాపః-అ-పు-బన్ధుమిత్రసమ్భాషణమ్-౨సఙ్గీతరాగాభివ్యక్తిః॥ తె॥ ౧బంధుమిత్రులతోమాటలాడుట-౨గానమందలి రాగములప్రకాశము.

ఆలాపినీ-ఈ-సీ-వీణావిశేషః॥ తె॥ ఒకానొక వీణ.

ఆలావర్తమ్-అ-న-వస్త్రాదికృతచ్ఛత్రమ్॥ తె॥ఆలవట్టము.

ఆలిః-ఇ-సీ-సేతుః-౨విరళవృక్షాదిపఙ్క్తిః-౩సఖీ॥ తె॥౧కట్ట,గట్టు-౨చెట్టుమొదలైనవాటిబారు-౩చెలికత్తె.

ఆలిః-ఇ-పు-అనర్థః-౨విశదాశయః॥ తె॥ ౧అర్థములేనిది-౨అస్పష్టమైన యభిప్రాయము.

ఆలిఙ్గనమ్-అ-న-బాహ్యరతిభేదోపగూహనమ్॥ తె॥ కౌఁగలించడము

ఆలిఙ్గ్యః-అ-పు-గోపుచ్ఛాకారమర్దలః॥ తె॥ఆదోఁకమద్దెల.

ఆలిన్దః-అ-పు-ద్వారబాహ్యప్రకోష్ఠకః॥ తె॥ ఇంటిచోపా.

ఆలిన్దకిః-ఇ-సీ-చిక్రోడః॥ తె॥ఉడుత

ఆలీన్-పు-వృశ్చికః॥ తె॥ తేలు.

ఆలీ-ఈ-సీ-సేతుః-౨విరళవృక్షాదిపఙ్క్తిః ౩సఖీ॥ తె॥౧కట్ట,గట్టు-౨చెట్టుమొదలైనవాటిబారు-౩చెలికత్తె.

ఆలీఢమ్-అ-న-ధనుర్ధరవిన్యస్తపాదస్థితివిశేషః॥ తె॥ విలుకాఁడుకుడికాలుముందలికిఁ జాఁచినిలుచుట.

ఆలీనమ్-అ-న-నిధానమ్॥ తె॥ పాతపెట్టిన సొమ్ము

ఆలుః-ఊ-సీ-గలన్తికా-౨కదమ్బవృక్షః॥ తె॥ ౧గరిగెపిడత-౨కడిమిచెట్టు.

ఆలుకః-అ-పు-తుమ్బలతా॥ తె॥ఆనుఁగుచెట్టు

ఆలూః-ఊ-సీ-గలన్తికా॥ తె॥గరిగెపిడత.

ఆలోకః-అ-పు-దర్శనమ్-౨ద్యోతః-౩వన్దిభాషణమ్॥ తె॥ ౧చూపు-౨ప్రకాశము-౩చిత్రగింపులు.

ఆలోకనమ్-అ-న-దర్శనమ్॥ తె॥చూడడము.

ఆలోకితమ్-అ-న-స్వభావదృగ్విశేషః॥ తె॥ స్వభావమయినదృష్టివిశేషము.

ఆలోలః-అ-త్రి-చఞ్చలః-౨విషయలోలః॥ తె॥ ౧చంచలుఁడు-౨స్త్రీయందాసక్తిగలవాఁడు.

ఆవపనమ్-అ-న-పాత్రమ్॥ తె॥ గోనె,గూనయును.

ఆవర్తః-అ-పు-ఉదకభ్రమణమ్-౨శరీరరోమావర్తః-౩ఆవర్తకమేఘః-౪ఆవర్తనమ్-౫చిన్తా॥ తె॥౧నీళ్లసుడి-౨వెండ్రుకలసుడి-౩ఆవర్తకమను మేఘము-౪గిరగిరతిరగడము-౫చింత.

ఆవర్తనీ-ఈ-సీ-చర్మరఙ్గా। తె॥నులిదడచెట్టు

ఆవలిః-ఇ-సీ-వృక్షాదిపఙ్క్తిః॥ తె॥ చెట్లుమొదలైనవాటిబారు.

ఆవశః-అ-పు-ఇష్టానిష్టకార్యజాతత్వరా॥ తె॥ఇష్టానిష్టములగుపనులయందుఁగలిగెడితొందర

ఆవసితః-అ-త్రి-బుద్ధః॥ తె॥నూర్చినధాన్యము.

ఆవాపః-అ-పు-తాలప్రాణక్రియావిశేషః-౨తరపణ్యమ్-౩ఆలవాలమ్-౪పరరాజ్యచిన్తా-౫ప్రక్షేపః॥ తె॥ ౧తాలప్రాణభూతమయినయొకానొకక్రియ-౨ఓ

డదాఁటించుటకుఁగూలి-౩ పాము-౪ పరా యిదొరతనపువింత-౫ ఎత్తివేయడము.

ఆవాపకః-అ-పు-పారిహార్యమ్॥ తె॥ బంగారు పుసూడిగము.

ఆవాలమ్-అ-న-ఆలవాలమ్॥ తె॥ పాదు.

ఆవాసః అ-పు-గృహమ్॥ తె॥ ఇల్లు.

ఆవిః-౦-౦-ప్రకాశః॥ తె॥ అగపడ్డది.

ఆవిగ్నః-అ-పు-కరమర్దకవృక్షః ॥ తె॥ ఒకచెట్టు.

ఆవిధమ్-అ-న-పాషాణప్రేరకయంత్రః॥ తె॥ ఱాతినెత్తునట్టియంత్రము.

ఆవిధః-అ-పు - మణిద్వారాదిరంధ్రకరణసాధనమ్॥ తె॥ పోగర, బరమాయున్న.

ఆవిద్ధః-అ-పు-రంధ్రకరణసాధనమ్॥ తె॥ రంధ్రము చేయుబరమా మొదలయినది.

ఆవిద్ధః-అ-త్రి-వక్రః-అక్షిప్తః॥ తె॥౧ వంకరది-౨ఎగరఁగొట్టఁబడ్డది.

ఆవిలః అ-త్రి-కలుషః॥ తె॥ కలఁగినది.

ఆవుకః-అ-పు-నాట్యోక్తపితా ॥ తె॥ నాట్యసంకేతమందుఁదండ్రి.

ఆవుత్తః-అ-పు-నాట్యోక్తభగినీపతిః॥ తె॥ నాట్యసంకేతమందలియక్కపెనిమిటి.

ఆవృత్-ఆ-స్త్రీ-అనుక్రమః॥ తె॥ వరుస.

ఆవృతః-అ-త్రి-సంవీతః॥ తె॥ పొదుగఁబడ్డది.

ఆవృత్తః-అ-పు-నాట్యోక్తభగినీపతిః ॥ తె॥ నాట్యసంకేతమందలియక్కపెనిమిటి.

ఆవృత్తిదీపకమ్ అ-న-అలంకారవిశేషః ॥ తె॥ ఒకానొకయలంకారము.

ఆవేగః-అ-పు-వ్యభిచారిభావవిశేషః-౨ఇష్టానిష్టకార్యజాతత్వరా-౩ కోపః॥ తె॥ ౧ ఒకానొకవ్యభిచారిభావము - ౨ఇష్టమయినపనియందునసిష్టమయినపనియందు నుఁగలిగెడివడి-౩ కోపము.

ఆవేగీ-ఈ-స్త్రీ-వృద్ధదారుకలతా ॥ తె॥ బొద్దిచెట్టు.

ఆవేగి-న్-పు-వృద్ధదారుకలతా ॥ తె॥ బొద్దిచెట్టు.

ఆవేలమ్-అ-న-తాంబూలకల్కమ్॥ తె॥ తమ్మ్యు.

ఆవేశః అ-పు-ఇష్టానిష్టకార్యజాతత్వరా-౨ ఉద్దేశ్యకార్యవ్యగ్రతా-౩ భూతావ్యావేశః॥ తె॥౧ఇష్టానిష్టములగు పనులయందుఁగలిగెడి వేగము - ౨పనితొందర - ౩ భూతము మొదలయినవాటియావేశము.

ఆవేశనమ్-అ-న-శిల్పిశాలా-౨భూతావేశః-౩ ప్రవేశః॥ తె॥౧ కమ్మరి మొదలయినవారుపనులుచేయుచోటు - ౨దయ్యమావేశించుట-౩ చొచ్చుట.

ఆవేశికః-అ-త్రి-అతిథిః॥ తె॥ ఆగంతువు.

ఆవేష్టకః-అ-పు-వృతిః॥ తె॥ కంచెకోట.

ఆవ్రశ్చనమ్-అ-న-మంత్రవిశేషః - ౨కోటరమ్॥ తె॥౧ఒకానొకమంత్రము-౨తొఱ్ఱ.

ఆశంసితా-ఋ-త్రి - పరోక్షస్తోత్రకర్తా ॥ తె॥ పరోక్షమునందుఁబొగడువాఁడు.

ఆశంసుః-ఉ-త్రి-పరోక్షస్తోత్రకర్తా ॥ తె॥ పరోక్షమునందుఁబొగడువాఁడు.

ఆశః-అ-పు-వ్యాప్తిః-౨భుజః॥ తె॥౧ వ్యాపించుట-౨భుజము.

ఆశయః-అ-పు-ఆశ్రయః-౨ అభిప్రాయః-౩ మానసమ్-౪[illegible]-౫ కాసారః॥ తె॥ ౧ఆశ్రయము-౨అభిప్రాయము-౩మనస్సు-౪[illegible]-౫ చెఱువు.

ఆశరా-ఆ-స్త్రీ-గుండాలా॥ తె॥ గుండాలయనుగడ్డి.

ఆశయాశయః-అ-పు-అగ్నిః॥ తె॥ అగ్ని.

ఆశరః-అ-పు-నైరృతిః-౨రాక్షసః॥ తె॥ నిరుతి-౨రాక్షసుఁడు.

ఆశా-ఆ-స్త్రీ-దిక్-౨ఇచ్ఛా-౩ తృష్ణా॥ తె॥౧ దిక్కు-౨ఇచ్ఛ-౩ దప్పి.

ఆశాబన్ధః-అ-పు-[illegible]-౨[illegible]॥ తె॥౧[illegible]-౨సాలెపురుగు[illegible]

ఆశాస్తిః-ఇ-సీ-ఇచ్ఛా॥ తె॥ఇచ్ఛ.

ఆశితః-అ-త్రి-పూర్వగవాశితక్షేత్రమ్-౨ భక్షితః॥ తె॥ ౧ముందుఆవులను మేపిన భూమి-౨తినఁబడ్డది.

ఆశితభవమ్-అ-న-అన్నాద్యం॥ తె॥ అన్నము మొదలయినది.

ఆశితభవా-ఆ-సీ-తృప్తిః॥ తె॥తనివి.

ఆశితసుతః-అ-పు-సగరచక్రవర్తీ॥ తె॥ సగర చక్రవర్తి.

ఆశీః-ఈ-సీ-సర్పదంష్ట్రా॥ తె॥పాముకోఱ.

ఆశీః-స్-సీ-శుభవాక్-౨అభిలాషః-౩ హితమ్-౪శంసా॥ తె॥౧దీవించడము-౨కోరిక ౩ మేలు-౪తలఁచుట.

ఆశిరః-అ-పు-క్షీరవికృతిః-౨భోజనమ్-౩ పావకః-౪సూర్యః॥ తె॥౧జున్ను-౨సాపాటు-౩నిప్పు-౪రవి.

ఆశీవిషః-అ-పు-సర్పః॥ తె॥పాము.

ఆశు-ఉ-న-వేగః-౨ప్రచురమ్॥ తె॥ ౧వడి-౨తఱుచు.

ఆశుః-ఉ-పు-వ్రీహివిశేషః॥ తె॥ ఎఱ్ఱజిలమవరి.

ఆశుః-ఉ-త్రి-వేగవాన్॥ తె॥వడిగలది.

ఆశుగః-అ-పు-వాయుః-౨బాణః॥ తె॥౧గాలి-౨అమ్ము.

ఆశువక్రోష్టిః-ఇ-(న)-ఆరామశాకవిశేషః॥ తె॥తోఁటకూరలో భేదము.

ఆశువ్రీహిః-ఇ-పు-పాటలః॥ తె॥ ఎఱ్ఱజిలమవరి.

ఆశుశుక్షణిః-ఇ-పు-అగ్నిః-౨ఉష్ణనిశ్వాసః-౩సూర్యః-౪దశమోచ్ఛిష్టః॥ తె॥౧నిప్పు-౨వేఁడియూర్పు-౩రవి-౪కఱచిమిగిలినది

ఆశ్చర్యమ్-అ-న-అద్భుతరసః॥ తె॥ ఆశ్చర్యరసము.

ఆశ్చర్యః-అ-త్రి-అద్భుతరసవాన్॥ తె॥ఆశ్చర్యరసముగలవాఁడు.

ఆశ్రమః-అ-(సీ)-బ్రహ్మచారిగృహస్థవానప్రస్థయత్యన్యతమః॥ తె॥ నాలుగాశ్రమములు.

ఆశ్రమః-అ-పు-మునిస్థానమ్-౨యతిసంప్రదాయభేదజ్ఞానార్థదిహ్నానమ్ - ౩మఠః॥ తె॥౧ఋషులునివసించెడుతావు-౨సన్న్యాసులసంప్రదాయభేదమునుఁదెలిపెడిగుఱుతు-౩శిష్యులు మొదలైనవారుండునిల్లు.

ఆశ్రయః-అ-పు - రాజషాడ్గుణ్యవిశేషబలవదాశ్రయః-౨విషయః॥ తె॥ ౧రాజుయొక్క షాడ్గుణ్యాధిక్యముచేతబలిష్ఠమయినయాశ్రయము-౨దేశము.

ఆశ్రయః-అ-త్రి-ప్రాపకః॥ తె॥పొందించువాఁడు.

ఆశ్రయాశః-అ-పు-అగ్నిః॥ తె॥అగ్గి.

ఆశ్రయాశః-అ-త్రి-ఆశ్రయనాశకః॥ తె॥ ఆశ్రయించినవానినిజెఱుపువాఁడు.

ఆశ్రయాశీ-న్-పు-అగ్నిః॥ తె॥అగ్గి.

ఆశ్రవః-అ-త్రి-వచఃప్రకారకర్తా॥ తె॥ మాటలలో భేదముగల్పించువాఁడు.

ఆశ్రవః-అ-పు-శ్రవణగతబుద్ధిః-౨-ప్రతిజ్ఞానమ్-౩క్లేశః॥ తె॥ ౧శ్రవణేంద్రియముతోఁగూడుకొనినబుద్ధి-౨ప్రతిజ్ఞ- ౩దుఃఖము.

ఆశ్రారణమ్-అ-న-నాటకాంగవిశేషః॥ తె॥ ఒకానొకనాటకాంగము.

ఆశ్రుతః-అ-త్రి-అంగీకృతః-౨మంత్రభేదః-౩హోమద్రవ్యమ్-౪మాయానిర్మితకాంతారమ్॥ తె॥౧అంగీకరింపఁబడ్డది-౨ఒకానొకమంత్రము-౩ హోమవస్తువు-౪మాయచేతజేయబడినయడవి.

ఆశ్లేషా-ఆ-సీ-ఆశ్లేషానక్షత్రమ్॥ తె॥ఆశ్లేషానక్షత్రము.

అశ్వమ్-అ-న-అశ్వసమూహః॥ తె॥ గుఱ్ఱపుస ముదాయము.

అశ్వమాత్రీ-ఈ-సీ-సల్లకీవృక్షః॥ తె॥ అందు గుచెట్టు.

అశ్వయుజః-అ-పు-ఆశ్వినమాసః॥ తె॥ అశ్వ యుజమాసము.

అశ్వయుజీ-ఈ-సీ - ఆశ్వయుజమాసపూర్ణి మా॥ తె॥ ఆశ్వయుజపుపున్నమ.

ఆశ్వాసః-అ-పు-ఆఖ్యాయికాపరిచ్ఛేదః - ౨ నిర్వృతిః-౩ శ్వసనవిశేషః - ౪ సాంత్వ నమ్॥ తె॥ ౧ఆఖ్యాయికయను వచనకావ్య ములోనివగ్గువు-౨సుఖము-౩ఊర్ధ్వశ్వా సము-౪ఓఁదార్పడము.

ఆశ్వికమ్-అ-న-రతిబంధవిశేషః ॥ తె ॥ ఒకా నొకరతిబంధము.

ఆశ్వినీ-ఈ-సీ-అశ్వినీనక్షత్రమ్॥ తె॥ అశ్వినీ నక్షత్రము.

ఆశ్వినః-అ-పు-ఆశ్వయుజమాసః॥ తె॥ ఆశ్వ యుజమాసము.

ఆశ్వినః-అ-త్రి - ఏకదినాశ్వగమ్యమార్గః॥ తె॥ గుఱ్ఱముచేతనొకదినమునఁబోఁదగిన త్రోవ. (శ్వినీదేవతలు.

ఆశ్వినేయౌ-అ-పు-అశ్వినీసుతౌ॥ తె॥ అ

ఆశ్వీకమ్-అ-న-రతిబంధవిశేషః ॥ తె॥ ఒకా నొకరతిబంధము.

ఆషాఢః-అ-పు-శుచిమాసః-౨బ్రహ్మచారి ప లాశదండః-౩మలయపర్వతః॥ తె॥ ౧ఆ షాఢమాసము-౨బ్రహ్మచారిపట్టుకొను మోదుగుకఱ్ఱ-౩మలయాచలము.

ఆషాఢీ-ఈ-సీ-ఆషాఢపూర్ణిమా॥ తె॥ ఆషాఢ పుపున్నమ.

అష్టగుణితః-అ-త్రి - అష్టగుణార్థో త్తమర్ణః॥ తె॥ ఎనిమిదిరెట్లువడ్డికిచ్చెడివాఁడు.

ఆసక్తః-అ-త్రి-తత్పరః॥ తె॥ ఆసక్తికలవాఁడు

ఆసక్తిః-ఇ-సీ-సంగః-౨లాభః॥ తె॥ ౧కూడి క-౨ఆయతి.

ఆసనమ్-అ-న- పీఠమ్ - ౨సర్వవస్త్రాదౌస్థిస తౌ-౩గజస్కంధదేశః-౪రాజషాడ్గుణ్య విశేషః॥ తె॥ ౧పీట-౨ఏవస్తువు నకదలే కుండుట-౩ఏనుఁగుమెడ-౪దేశకాలాద్య పేక్షచేతనిలిచియుండుట.

ఆసనః-అ-పు-సర్జకవృక్షః॥ తె॥ వేగిసచెట్టు.

ఆసనా-ఆ-సీ-స్థితిః॥ తె॥ ఉనికి.

ఆసన్దిః-ఇ-పు-శవవాహనమ్- ౨చతురశ్రఖ ట్వారూపాసనమ్॥ తె॥ ౧కటుకు-౨చౌ కమైనమంచమువంటిపీట.

ఆసన్దిః-ఇ-సీ-శవవాహనమ్- ౨చతురశ్రఖ ట్వాకారాసనమ్ ॥ తె ॥ ౧కటుకు-౨చ చ్చౌకమైనమంచమువంటిపీట.

ఆసన్నమ్-అ-న-సమీపమ్॥ తె॥ చెంత.

ఆసన్నః-అ-త్రి- దేశకాలప్రయుక్తసామీ ప్యవాన్॥ తె॥ దేశముచేతనుగాలముచేత నుదాపించినవాఁడు.

ఆసన్నవింశాః - అ-త్రి- ప్రాప్తవింశతిసం ఖ్యావర్ధిన్యాణి॥ తె॥ ఇరువదిలెక్కగల వస్తువులు.

ఆసవః-అ-పు-ఇక్షురసపక్వమద్యమ్॥ తె॥ చె ఱుకురసముతోఁజేసినసారాయి.

ఆసాదితః-అ-త్రి-ప్రాప్తః॥ తె॥ పొందఁబడ్డది.

ఆసారః-అ-పు-సంతతవృష్టిః-౨శిగ్రువృక్షః ౩అరకపర్ణవృక్షః-౪మిత్రబలమ్-౫ప్రస రణమ్-౬వేదః॥ తె॥ ౧జడివాన-౨మును గచెట్టు-౩జిల్లేడుచెట్టు- ౪మిత్రులసేన ౫దండువిడుచుట-౬తొలిచమువు.

ఆసికా-ఆ-సీ-ఉపవేశనమ్॥ తె ॥ కూర్చుండ డము.

ఆసితా-ఆ-సీ-ఇచ్ఛా॥ తె॥ ఇచ్ఛ.

ఆసీనః-అ-త్రి-ఉపవిష్టః॥ తె॥ కూర్చున్నవాఁడు.

ఆసురమ్-అ-న-ఘౌరద్రావణమ్॥ తె॥ చవుటియుప్పు.

ఆసురః-అ-పు-నైరృతిః-౨ద్రోణకాకః-౩రాక్షసః॥ తె॥ ౧నిరురుతి-౨పోఁతుకాకి-౩రక్కసుఁడు.

ఆసురిః-ఇ-సీ-క్రోధః-౨గుడేతరద్రవ్యకృతమద్యసారః॥ తె॥ ౧కోపము-౨బెల్లముకాక వేఱువస్తువులచేతఁజేసినసారాయి.

ఆసురీ-ఈ-సీ-మూలనక్షత్రమ్-౨ఆర్షచ్ఛందఃకృతమంత్రపాదవిశేషః-౩కృష్ణికా॥ తె॥ ౧మూలనక్షత్రము-౨ఆర్షచ్ఛందోబద్ధమైనయొకానొకమంత్రపాదము ౩నల్లావాలు.

ఆసేచనకః-అ-త్రి-దర్శనతృప్త్యంతాజనకః॥ తె॥ ఎంతసేపుచూచినను దృప్తిఁగలుగని వస్తువు.

ఆసేదివాన్-స్-త్రి-అధిష్ఠితః॥ తె॥ కూర్చున్నవాఁడు.

ఆస్కందనమ్-అ-న-యుద్ధమ్-౨తిరస్కారః॥ తె॥ ౧పోరు-౨అవమానము.

ఆస్కందితమ్-అ-న-అశ్వగతివిశేషః॥ తె॥ గుఱ్ఱపునడకభేదనము.

ఆస్తరణమ్-అ-న-గజోపరిచిత్రకంబలః॥ తె॥ ఏనుఁగుమీఁదవేయునట్టిచిత్రకంబలము.

ఆస్తికః-అ-త్రి-శ్రద్ధాయుక్తః॥ తె॥ శ్రద్ధగలవాఁడు.

ఆస్థా-ఆ-సీ-ప్రతిజ్ఞా-౨తాత్పర్యమ్-౩గోష్ఠీ-౪యత్నః-౫ఉపలంభనమ్-౬ఆస్థానీ-౭ఆలంబనమ్-౮అపేక్షా॥ తె॥ ౧శపథము-౨అభిప్రాయము-౩సభ-౪ప్రయత్నము-౫అనుభవించుట-౬కొలువుకూటము-౭పట్టు-౮అపేక్ష.

ఆస్థానమ్-అ-న-ధర్మజ్ఞసభా॥ తె॥ తగవర్లసభ.

ఆస్థానీ-ఈ-సీ-ధర్మజ్ఞసభా॥ తె॥ తగవర్లసభ

ఆస్థికా-ఆ-సీ-వజ్రాయుధమ్॥ తె॥ ఇంద్రాయుధము.

ఆస్పదమ్-అ-న-స్థానమ్-౨కృత్యమ్॥ తె॥ ౧స్థానము-౨చేయఁదగినది.

ఆస్పృజిత్-త్-పు-శుక్రః॥ తె॥ శుక్రుఁడు

ఆస్ఫుటః-అ-పు-అర్కపర్ణవృక్షః॥ తె॥ జిల్లేడుచెట్టు.

ఆస్ఫోటః-అ-పు-అర్కపర్ణవృక్షః॥ తె॥ జిల్లేడుచెట్టు.

ఆస్ఫోటనీ-ఈ-సీ-వేధనికా॥ తె॥ రత్నాదులకుఁదొలపట్టుపిడిసాన.

ఆస్ఫోటా-ఆ-సీ-ప్రకుటీ॥ తె॥ అడవిమల్లెతీఁగె

ఆస్ఫోతః-అ-పు-అర్కపర్ణవృక్షః-౨కోవిదారవృక్షః-౩గిరికర్ణీ-౪నవమాలికా॥ తె॥ ౧జిల్లేడుచెట్టు-౨ఎఱ్ఱకాంచనపుచెట్టు-౩విష్ణుక్రాంతము-౪విరజాజి.

ఆస్యమ్-అ-న-ముఖమ్-౨ముఖబిలమ్॥ తె॥ ౧ముఖము-౨నోరు.

ఆస్యః-అ-త్రి-ముఖభవః-౨స్థాతవ్యః॥ తె॥ ౧మొగమందుండునది-౨ఉండఁదగినది.

ఆస్యా-ఆ-సీ-స్థితిః॥ తె॥ ఉనికి.

ఆస్యోటా-ఆ-సీ-ప్రకుటీలతా॥ తె॥ అడవిమల్లె

ఆస్రమ్-అ-న-రుధిరమ్॥ తె॥ నెత్తురు.

ఆస్రవః-అ-పు-క్లేశః-౨రాగద్వేషాదిప్రయుక్తదుఃఖమ్॥ తె॥ ౧దుఃఖము-౨రాగద్వేషాదిప్రయుక్తదుఃఖము,

ఆస్వనితమ్-అ-న-మనః॥ తె॥ డెందము.

ఆహ-౦-౦-ఉవాచేత్యర్థః॥ తె॥ పలికెను.

ఆహతమ్-అ-న-జీర్ణవస్త్రమ్-౨నూతనవస్త్రమ్॥ తె॥ ౧ప్రాఁతబట్ట-౨క్రొత్తబట్ట.

ఆహతః-అ-త్రి-మృషార్థకవచనమ్-౨గుణితః ౩ తాడితః॥ తె॥౧ అసంభావితార్థము:౮గలమాట-౨హెచ్చగుణింపఁబడ్డది-౩ కొట్టఁబడ్డవాఁడు.

ఆహతలక్షణః-అ-పు-సుగుణప్రసిద్ధపురుషః॥ తె॥సద్గుణములచేతఁ బ్రసిద్ధి కెక్కినవాఁడు.

ఆహవః-అ-పు-యుద్ధమ్-౨నిపానమ్-౩ యాగః॥ తె॥౧జగడము-౨నూఁతివద్దిగాడి-౩ జన్నము.

ఆహవనీయః-అ-పు-ప్రాగ్భాగచతురస్రకుండస్థాగ్నిః॥ తె॥యజ్ఞశాలయందుఁదూర్పువైపునఁ జచ్చౌకమైన కుండమందుండునగ్ని.

ఆహారః-అ-పు-అన్నమ్-౨భోజనమ్-౩ ఆహరణమ్-౪కందుకః-౫గజకబలః॥ తె॥౧ అన్నము-౨తిండి-౩ తేవడము-౪చెండు-౫ ఏనుఁగునకిచ్చునట్టికబళము.

ఆహార్యమ్-అ-న-భూషణాదివేషసామగ్రీ॥ తె॥సొమ్ము మొదలయిన వేషోపకరణము.

ఆహికః-అ-పు-పూరకవాద్యవిశేషః-౨జ్వరవిశేషః॥ తె॥౧నోటితోనూఁదునట్టి యొకానొక వాద్యము-౨ఒకానొకజ్వరము.

ఆహితలక్షణః-అ-పు-సుగుణప్రసిద్ధపురుషః॥ తె॥మంచిగుణములచేతఁ బ్రసిద్ధిఁ జెందిన పురుషుఁడు.

ఆహితుణ్డికః-అ-పు-సర్పగ్రాహకః॥ తె॥పాములవాఁడు.

ఆహిరిణీ-ఈ-స్త్రీ-విషయుక్తద్విశిరస్సర్పః॥ తె॥విసముగల రెండుతలలపాము.

ఆహిపః-అ-పు-ఉత్కోచః॥ తె॥లంచము.

ఆహేయః-అ-త్రి-సర్పసంబంధివిషాదికః॥ తె॥ పాముయొక్క విసము మొదలైనది.

ఆహో-అ-౦-సంశయః-౨విచారః-౩ ప్రశ్నః॥ తె॥ ౧సందియము-౨చర్చ-౩ అడుగుట.

ఆహోపురుషికా-ఆ-స్త్రీ-యుద్ధకాలీనగర్వప్రయుక్తపరనిందాపూర్వకాత్మసంభావనా॥ తె॥జగడమందుగర్వముచేశత్రునిదూషించితన్నుఁబొగడుట.

ఆహోపౌరుషికా-ఆ-స్త్రీ-ఆముష్యపుత్రభావః-౨ఆముష్యపుత్రకర్మ॥ తె॥౧ప్రసిద్ధకులజాతునియభిప్రాయము-౨ప్రసిద్ధకులజాతునిపని.

ఆహ్రీకః-అ-పు-ఆహ్రీకమతప్రవర్తకః॥ తె॥ ఆహ్రీకమనుమతమునుఁ గలుగఁ జేసినవాఁడు.

ఆహ్వయః-అ-పు-నామధేయమ్॥ తె॥ పేరు.

ఆహ్వా-ఆ-స్త్రీ-నామధేయమ్॥ తె॥పేరు.

ఆహ్వానమ్-అ-న-ఆమంత్రణమ్॥ తె॥పిలుచుట

ఆహ్వారకన్థమ్-అ-న-ఉశీనరదేశభవాహ్వారాణాంకథా॥ తె॥గాంధారదేశమునబుట్టినయాహ్వారములకథ.

ఇ

ఇ-౦-౦-చిత్రమ్-౨కోపభేదః-౩ఉక్తిః॥ తె॥ ౧వింత-౨కోపములోభేదము-౩ పలుకు.

ఇః-ఇ-పు-మన్మథః-౨సర్పః-౩మణిః-౪లక్ష్మి-౫అగ్రతీర్థమ్-౬గుహ్యార్థః-౭హరః-౮కేణుకుత్స్యంతః-౯చంద్రకిరణః॥ తె॥ ౧మదనుఁడు-౨పాము-౩రత్నము-౪ ... ౫కొనతీర్థము-౬రహస్యార్థము-౭శివుఁడు-౮ అండమేనుఁగుయొక్క ... ర్భాంతర్భాగము-౯చంద్రునికిరణము.

ఇక్షుః-ఉ-పు-మధుతృణమ్॥ తె॥చెఱుకు.

ఇక్షుకుట్టకః-అ-పు-సురాజీవీ॥ తె॥ గమ్లవాఁడు.

ఇక్షుగన్ధా-ఆ-సీ-విదారీ-౨గోక్షురకః-౩కోకిలాక్షః-౪అశ్వవాలకతృణమ్॥ తె॥ ౧తెల్ల నేలగుమ్మఁడుచెట్టు-౨పసుఁగపల్లేరుచెట్టు-౩గోలిమిడిచెట్టు-౪ఆశ్వలాయనదర్భ.

ఇక్షుచ్ఛాయమ్-అ-న-మధుతృణచ్ఛాయా॥ తె॥ చెఱుకుచెట్లనీడ.

ఇక్షుచ్ఛాయా-ఆ-సీ-ఏకేక్షుచ్ఛాయా॥ తె॥ ఒకచెఱుకుచెట్టునీడ.

ఇక్షుజః-అ-పు-త్రేంకణచ్ఛాయావదిక్షుజాతమౌక్తికమ్॥ తె॥ త్రేంకణపుచెట్టుయొక్క-నీడఁగలచెఱుకునుండిపుట్టినముత్తియము.

ఇక్షుపుష్పః-అ-పు-మణికాచః॥ తె॥ వెంపలిచెట్టు.

ఇక్షుభక్షికా-ఆ-సీ-ఇక్షుభక్షణమ్॥ తె॥ చెఱుకుతినుట.

ఇక్షురకః-అ-పు-కోకిలాక్షవృక్షః॥ తె॥ గోలిమిడిచెట్టు.

ఇక్షురజ్జికా-ఆ-సీ-శేణః॥ తె॥ ఱెల్లుగడ్డి.

ఇక్షువణః-అ-త్రి-ఇక్షువనమ్॥ తె॥ చెఱుకుతోఁట.

ఇక్షువల్లీ-ఈ-సీ-క్షీరవిదారీ॥ తె॥ పాలుగల నేలగుమ్మఁడుచెట్టు.

ఇక్షుశరాసనః-అ-పు-మన్మథః॥ తె॥ చెఱుకువిలుకాఁడు.

ఇక్షుశాకటః-అ-త్రి-ఇక్షుభవనోచితక్షేత్రమ్॥ తె॥ చెఱుకుపండఁదగిననేల.

ఇక్షుశాకినః-అ-త్రి-ఇక్షుభవనోచితక్షేత్రమ్॥ తె॥ చెఱుకుపండుభూమి

ఇక్షుసాయకః-అ-పు-మన్మథః॥ తె॥ చెఱుకువిలుకాఁడు.

ఇక్ష్వాకరః-అ-పు-ఇక్షురససముద్రః॥ తె॥ చెఱుకుపానకపుసముద్రము.

ఇక్ష్వాకుః-ఉ-పు-రాజవిశేషః॥ తె॥ సూర్యవంశములోని యొకానొక రాజు.

ఇక్ష్వాకుః-ఉ-సీ-కటుతుంబీలతా-౨తురుష్క-నామకగ్రంధిద్రవ్యమ్-౩శిల్హకమ్॥ తె॥ ౧చేఁదానుగు-౨తురుష్కమనుగ్రంధిద్రవ్యము-౩అందుగుబంక.

ఇక్ష్వారికా-ఆ-సీ-కాశేక్షుః। తె। కుందుఱెల్లు

ఇక్ష్వాలికా-ఆ-సీ-అనుమతా॥ తె॥ మొనవగడ్డి.

ఇఙ్గః-అ-త్రి-జంగమః॥ తె॥ తిరుగునది.

ఇఙ్గః-అ-పు-అభిప్రాయసూచకభ్రుకుటీభంగాదిః-౨అద్భుతమ్-౩జ్ఞానమ్॥ తె॥ ౧అభిప్రాయమునుఁదెలిపెడి బొమముడిపాటు మొదలయినది-౨ఆశ్చర్యము-౩తెలివి

ఇఙ్గాలః-అ-పు-శిభ్రికః॥ తె॥ బొగ్గు.

ఇఙ్గితమ్-అ-న-హృద్గతభావః-౨అభిప్రాయసూచకభ్రుకుటీభంగాదిః-౩గమనమ్॥ తె॥ ౧మనసులోనుండు నభిప్రాయము-౨అభిప్రాయమునుఁదెలిపెడిభ్రూభంగము మొదలయినది-౩పోవుట.

ఇఙ్గుదః-అ-పు-తాపసతరుః॥ తె॥ గారచెట్టు.

ఇఙ్గుదీ-ఈ-సీ-తాపసతరుః॥ తె॥ గారచెట్టు.

ఇచ్ఛా-ఆ-సీ-కాంక్షా॥ తె॥ కోరిక.

ఇచ్ఛావతీ-ఈ-సీ-గంధపుష్పాద్యలంకారవిశేషాభిలాషయుక్తస్త్రీ॥ తె॥ గంధపుష్పము మొదలయినవాటియందువిశేషాపేక్షగలయాఁడుది.

ఇచ్ఛావసుః-ఉ-పు-కుబేరః॥ తె॥ ఉత్తరదిక్కు-దొర.

ఇజ్యః-అ-పు-బృహస్పతిః-౨సత్కులప్రసూతః-౩అంతఃపురపాలకః॥ తె॥ ౧సురాచార్యుఁడు-౨మంచికులమందుఁ బుట్టినవాఁడు-౩అంతిపురపుకావలివాఁడు,

ఇజ్యా-ఆ-సీ-భూమిః-౨మాతా-౩యాగః.

౪ దానమ్-౫ అర్చా-౬ సంగః॥ తె॥ ౧ పుడమి-౨ తల్లి-౩ జన్మము-౪ ఈవి-౫ పూజ-౬ చేరిక.

ఇట్వరః-అ-పు-గోపతిః॥ తె॥ అచ్చువేసిన యాఁబోఁతు.

ఇడా-ఆ-సీ ఇంమనాడీ-౨ వాక్-౩ గౌః-౪ ద్యౌః-౫ భూమిః ౬ బుధగ్రహపత్నీ-౭ పురోడాశపాత్రమ్॥ తె॥ ౧ ముక్కునెడమరంధ్రము-౨ వాక్కు-౩ ఆవు-౪ దివి ౫ పుడమి-౬ బుధునియొక్క భార్య-౭ యజ్ఞమందలిహవిస్సునుంచుపాత్ర.

ఇడ్వరః-అ-పు-గోపతిః॥ తె॥ ఆఁబోఁతు.

ఇతః-అ-త్రి-జ్ఞాతః-౨ గతః॥ తె॥ ౧ తెలిసినవాఁడు-౨ వెళ్లినవాఁడు.

ఇతః-౦-౦-పురోర్థః-౨ పశ్చాదర్థః-౩ తదర్థః-౪ పాలనమ్॥ తె॥ ౧ ముందర-౨ వెనుక-౩ అది-౪ రక్షణము.

ఇతరః-అ-పు-నీచః॥ తె॥ హీనుఁడు.

ఇతరః-అ-త్రి-అన్యః॥ తె॥ మఱియొకటి.

ఇతరేతరమ్-అ-న-అన్యోన్యమ్॥ తె॥ పరస్పరము. (కనాఁడు.

ఇతరేద్యుః-౦-౦-ఇతరదినే॥ తె॥ మఱియొ

ఇతి-౦-౦-హేతుః-౨ ప్రకరణమ్-౩ ప్రకర్షః-౪ ఆదిః-౫ సమాప్తిః ౬ వాక్యనిర్దేశః-౭ వాక్యార్థనిర్దేశః-౮ మతిః-౯ ఏవమర్థః-౧౦ నియమః॥ తె॥ ౧ కారణము-౨ పరిచ్ఛేదము-౩ ఉత్కర్షము-౪ మొదలు-౫ ముగించుట-౬ వాక్యమును నిర్దేశించుట-౭ వాక్యార్థమును నిర్దేశించుట-౮ బుద్ధి-౯ ఇట్లు-౧౦ నియమము.

ఇతికథా-ఆ-సీ-అపార్థవాక్యమ్-౨ అశ్రద్ధేయవాక్యమ్-౩ నష్టధర్మః॥ తె॥ ౧ తప్పర్థముగలవాక్యము-౨ నమ్మఁదగనిమాట-౩ నశించినధర్మము.

ఇతిహ-౦-౦-అనాదిప్రవాదః॥ తె॥ పెద్దకాలముగనుండుప్రవాదము.

ఇతిహాసః-అ-పు-భారతాదిగ్రంథః॥ తె॥ భారతము మొదలైనగ్రంథము.

ఇత్థమ్-౦-౦-ఇత్థంప్రకారేణేత్యర్థే॥ తె॥ ఈలాగు.

ఇత్యా-ఆ-సీ-యానవిశేషః॥ తె॥ అందలము.

ఇత్వరః-అ-పు-గోపతిః-౨ పాంథః-౩ నీచః-౪ క్రూరకర్మా॥ తె॥ ౧ ఆఁబోఁతు-౨ తెరువరి-౩ నీచుఁడు-౪ కఠినమైనపనిగలవాఁడు.

ఇత్వరీ-ఈ-సీ-జారస్త్రీ॥ తె॥ ఱంకులాఁడి.

ఇదమ్-మ్-త్రి-పురోవర్తిపదార్థః॥ తె॥ ఇది.

ఇదానీమ్-౦-౦-అస్మిన్కాలే-౨ వాక్యాలంకారః-౩ అభివ్యాప్తిః ౪ పాదపూరణమ్ ౫ శోభా॥ తె॥ ౧ ఇప్పుడు-౨ వాక్యాలంకారము-౩ వ్యాపించుట-౪ పాదములను నిండించుట-౫ కాంతి. (వాఁడు.

ఇద్ధః-అ-త్రి-ప్రకాశమానః॥ తె॥ వెలయు

ఇధ్మమ్-అ-న-ఇంధనమ్॥ తె॥ కఱ్ఱ

ఇనః-అ-పు-సూర్యః-౨ భూపాలః॥ తె॥ ౧ రవి-౨ రాజు. (భువు-౨ ధనవంతుఁడు.

ఇనః-అ-త్రి-స్వామీ-౨ ధనికః॥ తె॥ ౧ ప్ర

ఇన్దిః-ఇ-సీ-లక్ష్మీః॥ తె॥ శ్రీ.

ఇన్దిరః-అ-పు-భృంగః॥ తె॥ తుమ్మెద.

ఇన్దిరా-ఆ-సీ-లక్ష్మీః॥ తె॥ విష్ణుభార్య.

ఇన్దీ-ఈ-సీ-లక్ష్మీః॥ తె॥ కమల.

ఇన్దీవరమ్-అ-న-నీలోత్పలమ్-౨ పద్మమ్॥ తె॥ ౧ నల్లఁగలువ-౨ తామర.

ఇన్దీవరః-అ-పు-విష్ణుః॥ తె॥ వెన్నుఁడు.

ఇన్దీవరా-ఆ-సీ-యుగ్మఫలికాలతా॥ తె॥ మష్టపుచెట్టు. (రచెట్టు

ఇన్దీవరీ-ఈ-సీ-నారాయణీ॥ తె॥ పిల్లిపీఁచ

ఇన్దుః ఉ-పు-చంద్రః-౨ తిందుకవృక్షః-౩ ఇడా-౪ రజితఫలమ్॥ తె॥ ౧ జాబిల్లి-౨ నల్లతుమికిచెట్టు-౩ ముక్కునెడమరంధ్రము-౪ పావుసేరు వెండి.

ఇన్దుకక్షా-ఆ-సీ-నదీసర్జవృక్షః॥ తె॥ మద్దిచెట్టు.

ఇన్దుక్షయః-అ-పు-అమావాస్యా। తె। అమవస

ఇన్దుభమ్-అ-న-మృగశిరోనక్షత్రమ్॥ తె॥ మృగశిరనక్షత్రము.

ఇన్దువారః-అ-పు-సోమవారః॥ తె॥ సోమవారము.

ఇన్ద్రమ్-అ-త్రి-స్వామీ॥ తె॥ సామి.

ఇన్ద్రః-అ-పు-ద్వాదశాదిత్యగణదేవతావిశేషః-౨ అసురపతిః-౩ ముంజేయః-౪ చతుర్దశసంజ్ఞా-౫ వృషః-౬ ఆత్మా-౭ పంచాంగయోగవిశేషః-౮ ఫణీశ్వరః-౯ స్వామీ-నిత్యముత్తరపదే-౧౦ సజాతీయసమూహశ్రేష్ఠః॥ తె॥ ౧ పన్నిద్దరుసూర్యులలో నొకఁడు-౨ వేల్పులదొర-౩ కాకివెదురు-౪ పదునాలుగు-౫ ఆఁబోఁతు-౬ ఆత్మ-౭ ఒకానొకపంచాంగయోగము - ౮ పాఁపతేఁడు-౯ పతి-౧౦ సరియయినవారిగుంపులోఁబెద్దవాఁడు- ఈయర్థము ఈశబ్దముత్తరపదముగానుండునపుడగును.

ఇన్ద్రకోశః-అ-పు-కోధ్రంగః॥ తె॥ తమగము.

ఇన్ద్రగోపః-అ-పు-కీటవిశేషః॥ తె॥ ఆరుద్రపురుగు.

ఇన్ద్రజిత్-త్-పు-గరుడః-౨ రావణపుత్రః॥ తె॥ ౧ గరుత్మంతుఁడు-౨ రావణునికొడుకు.

ఇన్ద్రద్రుః-ఉ-పు-నదీసర్జవృక్షః-౨ కలింగః॥ తె॥ ౧ మద్దిచెట్టు-౨ కొడిసచెట్టు.

ఇన్ద్రనీలమ్-అ న-మయూరకంఠచ్ఛాయనీలరత్నమ్॥ తె॥ నెమలిమెడచాయవంటి చాయగలనీలమణి.

ఇన్ద్రపుత్రః-అ-పు-కుబేరవాహననరః॥ తె॥ కుబేరునికివాహనమైనమనుజుఁడు.

ఇన్ద్రపుష్పీ-ఈ-సీ-కలికారీ॥ తె॥ తరిగొజ్జచెట్లభేదము.

ఇన్ద్రప్రియమ్-అ-న-మలయపర్వతజాతపీతచందనమ్॥ తె॥ మలయమనుకొండయందుఁబుట్టినపసపువన్నెగలగందము.

ఇన్ద్రమూర్ధా-న్-పు-వల్మీకః॥ తె॥ పుట్ట.

ఇన్ద్రయవమ్-అ-న-భద్రయవమ్॥ తె॥ కొడిసెకాయ.

ఇన్ద్రలుప్తః-అ-పు-యూకః॥ తె॥ పేను.

ఇన్ద్రలుప్తకమ్-అ-న-కేశఘ్నమ్॥ తె॥ పేనుకొఱుకుట.

ఇన్ద్రవల్లీ-ఈ-సీ-రుచకా-౨ భద్రా॥ తె॥ ౧ ఇల్లిందచెట్టు-౨ సవిరలచెట్టు.

ఇన్ద్రవారుణీ-ఈ-సీ-విశాలా॥ తె॥ పెద్దపాపరచెట్టు.

ఇన్ద్రసాహ్వా-ఆ-సీ-ఇంద్రవారుణీ॥ తె॥ పెద్దపాపరచెట్టు.

ఇన్ద్రసురసః-అ-పు-నిర్గుండీ॥ తె॥ వావిలిచెట్టు

ఇన్ద్రాక్షః-అ-పు-వృషభాఖ్యవృక్షః॥ తె॥ వృషభమనుచెట్టు.

ఇన్ద్రాక్షీ-ఈ-సీ-పార్వతీ॥ తె॥ గౌరి.

ఇన్ద్రాణికా-ఆ-సీ-నిర్గుండీవృక్షః॥ తె॥ వావిలి.

ఇన్ద్రాణీ-ఈ-సీ-శచీదేవీ-౨ సింధువారవృక్షః-౩ రతిబంధః-౪ రక్తవచా-౫ స్వామినీ॥ తె॥ ౧ ఇంద్రునిభార్య-౨ వావిలిచెట్టు-౩ రతిబంధము-౪ ఎఱ్ఱవసచెట్టు-౫ యజమానురాలు.

ఇన్ద్రాయుధమ్-అ-న-ఇంద్రధనుః॥ తె॥ దేవేంద్రునివిల్లు.

ఇన్ద్రాయుధః-అ-పు-నీలనేత్రాశ్వః॥ తె॥ నల్లనికన్నులుగలగుఱ్ఱము.

ఇన్ద్రారిః-ఇ-పు-రాక్షసః॥ తె॥ రక్కసుఁడు

ఇన్ద్రావరః-అ-పు-విష్ణుః॥ తె॥హరి.

ఇన్ద్రావరజః-అ-పు-విష్ణుః॥ తె॥కరివేల్పు.

ఇన్ద్రియమ్-అ-న-కర్మజ్ఞానాత్మకేంద్రియమ్-౨రేతః-౩పంచసంజ్ఞా॥ తె॥ ౧ జ్ఞానేంద్రియములుకర్మేంద్రియములు-౨వీర్యము-౩ఐదనులెక్క.

ఇన్ద్రియార్థః-అ-పు-ఇంద్రియవిషయశబ్దాదిభూతగుణః॥ తె॥ఇంద్రియవిషయములగుశబ్దముమొదలైన పంచభూతములగుణములు.

ఇన్ధనమ్-అ-న-ఇధ్మమ్॥ తె॥కట్టెలు

ఇన్వకాః-ఆ-స్త్రీ-మృగశిరోనక్షత్రశిరోదేశస్థితతారాః॥ తె॥మృగశిరానక్షత్రముయొక్కతలమీఁదనుండుచుక్కలు.

ఇభః-అ-పు-గజః-౨చంద్రః-౩గణపతిః॥ తె॥ ౧ఏనుఁగు-౨జాబిల్లి-౩వినాయకుఁడు.

ఇభాశ్వప్రియా-ఆ-స్త్రీ-క్రోష్టీ॥ తె॥ నల్లనేలగుమ్ముఁడుచెట్టు.

ఇభైరవః-అ-పు-చతుర్దశవర్షగజః॥ తె॥ పదునాలుగేండ్లగలఏనుఁగు.

ఇభ్యః-అ-త్రి-ధనికః॥ తె॥ఆస్తికాపు.

ఇభ్యా-ఆ-స్త్రీ-కరేణుః॥ తె॥ఆఁడుయేనుఁగు.

ఇయాన్-త్-త్రి-ఏతాదృశపరిమాణవాన్॥ తె॥ఇంతవాఁడు.

ఇయాన్-స్-పు-పరిమాణమ్-౨స్వర్ణగృహమ్-౩రాజాంగణమ్-౪సూర్యకిరణః-౫కించిదర్థః॥ తె॥౧కొలత-౨బంగారపుయిల్లు-౩రాజుయొక్కముంగిలి-౪సూర్యునికిరణము-౫కొంచము.

ఇరమ్మదః-అ-పు-మేఘాగ్నిః-౨నిర్ఘాతాగ్నిః॥ తె॥౧మెఱుపు-౨పిడుగునిప్పు.

ఇరా-ఆ-స్త్రీ-జలమ్-౨సురా-౩వాక్-౪భూమిః-౫సేనాముఖమ్-౬ఆజ్యధారా॥ తె॥ ౧ఉదకము-౨సార-౩వాక్కు-౪పుడమి-౫దండుయొక్కముందటిభాగము-౬నేతియొక్కధార.

ఇరావతమ్-అ-న-మేఘలోకః॥ తె॥ మేఘలోకము.

ఇరావతః-అ-పు-సూర్యాశ్వః॥ తె॥ సూర్యునియొక్కగుఱ్ఱము.

ఇరావతీ-ఈ-స్త్రీ-లతావిశేషః-౨నదీవిశేషః-౩యమపురీ॥ తె॥౧ఒకానొకతీఁగె-౨ఒకానొకఏరు-౩ఎమునినగరము.

ఇరిఙ్గణః-అ-పు-చండవాయుః॥ తె॥పెద్దగాలి

ఇలసః-అ-పు-హింజులః॥ తె॥నీటిగన్నేరు.

ఇలా-ఆ-స్త్రీ-భూమిః-౨బుధగ్రహభార్యా-౩గౌః-౪వాక్॥ తె॥౧పుడమి-౨బుధునిపెండ్లాము-౩ఆవు-౪వాక్కు.

ఇలాపతిః-ఇ-పు-బుధగ్రహః॥ తె॥ నాలవగ్రహము.

ఇలిః-ఇ-పు-మూషకః॥ తె॥ఎలుక.

ఇలికః-అ-పు-మూషకః॥ తె॥ఎలుక.

ఇలిఙ్గః-అ-పు-యమశంఖః॥ తె॥ యమునిదిందము.

ఇలిన్దకమ్-అ-న-నీలోత్పలమ్॥ తె॥నల్లకలువ.

ఇలిపాషాణః-అ-పు-ఆఖుపాషాణః॥ తె॥ ఉల్లిపాషాణము.

ఇల్వకాః-ఆ-స్త్రీ-మృగశిరోనక్షత్రశిరోదేశస్థితతారాః॥ తె॥ మృగశీర్షానక్షత్రముయొక్కతలమీఁదనుండుచుక్కలు.

ఇల్వలః-అ-పు-దైత్యవిశేషః॥ తె॥ఒకానొకరక్కసుఁడు.

ఇల్వలాః-ఆ-స్త్రీ-మృగశిరోనక్షత్రశిరోభాగస్థితనక్షత్రాః॥ తె॥మృగశిరానక్షత్రముయొక్కతలవైపుననుండుచుక్కలు.

ఇవ-అ-అ-సామ్యమ్॥ తె॥వలెను.

ఇషః-అ-పు-ఆశ్వయుజమాసః॥ తె॥ ఆశ్వయుజమాసము.

ఇషీకా-ఆ-సీ-తృణదలమ్-౨గజాక్షికూటకమ్ ౩తూలికా॥ తె॥౧గడ్డిపరక-౨ ఏనుఁగకంట్లపైనుండెడుగుంటలు-౩ పటచిత్రకారులకుంచె, కాగిదములు వ్రాసేకలమున్ను.

ఇషుః-ఉ-ద్వి-బాణః॥ తె॥కోల.

ఇషుధిః-ఇ-ద్వి-తూణీరః॥ తె॥అమ్ములపొది.

ఇష్టమ్ అ-న-యజ్ఞకర్మ - ౨యజ్ఞమధ్యకృతహోమానుదానాదికమ్-౩ఆశంసితమ్-౪దత్తమ్-౫హుతమ్-౬పూజితమ్-క్రియావిశేషణత్వే-౭యథేప్సితమ్॥ తె॥౧ యజ్ఞము చేయుట-౨యజ్ఞమునడుమ జేయునట్టి హోమానుదానాదికము-౩కోరఁబడినది-౪ఒసఁగఁబడినది-౫వేల్వఁబడినది-౬పూజింపఁబడినది-౭యథేచ్ఛముగా - ఇందు క్రియావిశేషణము.

ఇష్టః-అ-త్రి - ఇచ్ఛావిషయవస్తు - ౨ప్రియతమః॥ తె॥౧ఇచ్ఛగలవస్తువు-౨మిక్కిలి ప్రియుఁడు.

ఇష్టకాపథమ్-అ-న-లామజ్జకమ్॥ తె॥ తెల్లవట్టివేరు.

ఇష్టిః-ఇ-సీ-ఇచ్ఛా-౨యజ్ఞః-౩ఖడ్గః - ౪దేవపూజా-౫అదనమ్-౬సంగ్రహశ్లోకః॥ తె॥౧ఇచ్ఛ-౨యజ్ఞము-౩అడిదము-౪ దేవతలనుఁబూజించుట-౫తినుట - ౬టూకీగా చేసినపద్యము.

ఇష్వాసః-అ-పు-కార్ముకః - ౨సాయకక్షేపకద్రోణీ-౩ధనుర్ధరః॥ తె॥ ౧విల్లు - ౨అమ్ములపొది-౩విలుకాఁడు.

ఇహ-౦-౦-అస్మిన్ దేశ ఇత్యర్థః॥ తె॥ ఇక్కడ.

ఈ

ఈ-ఈ-సీ-లక్ష్మీః-౨వాణీ-౩ఉమా-౪రశనా-౫అబ్జదలమ్-౬కమలకేసరః-౭ఇంద్రచాపమ్-౮బాణః-౯సర్పః-౧౦కందరః॥ తె॥౧కమల-౨సరస్వతి-౩పార్వతి-౪మొలనూలు-౫తామరరేకు-౬తామరకేసరము - ౭ఇంద్రునివిల్లు-౮అమ్ము - ౯పాము-౧౦గుహ.

ఈ-౦-౦-కోపః-౨దుఃఖభావనమ్॥ తె॥ ౧క్రోధము-౨దుఃఖచింత.

ఈః-ఈ-సీ-లక్ష్మీః॥ తె॥నారాయణప్రియ.

ఈక్షణమ్-అ-న-నేత్రమ్-౨దర్శనమ్॥ తె॥౧కన్ను-౨చూడడము.

ఈక్షణికా-ఆ-సీ-విప్రశ్నికా॥ తె॥ సోదెకత్తె.

ఈడా-ఆ-సీ-స్తోత్రమ్॥ తె॥పొగడుట.

ఈడితః-అ-త్రి-ప్రణుతః॥ తె॥ స్తోత్రముచెయ్యఁబడ్డది.

ఈతిః-ఇ-సీ-అతివృష్ట్యాదిషట్కాన్యతమా-౨డింభః-౩ప్రవాసః॥ తె॥౧ అతివృష్టిమొదలైనదేశోపద్రవములు-౨పిల్ల-౩పయనం.

ఈతికా-ఆ సీ-సహాదేవీ॥ తె॥ముత్తవపులగముచెట్టు.

ఈతిశమనః-అ-పు-రథద్రుమః॥ తె॥నల్లమద్దిచెట్టు.

ఈత్వరీ-ఈ-సీ-జారస్త్రీ॥ తె॥వ్యభిచారిణి.

ఈదృక్-శ-త్రి-ఈదృశః॥ తె॥ఇటువంటిది.

ఈదృక్షః-అ-త్రి-ఈదృశః॥ తె॥ ఇటువంటిది.

ఈదృశః-అ-త్రి-ఈదృక్షః॥ తె॥ఇటువంటిది.

ఈధ్రమ్-అ-న-అన్నతప్తోదకమ్॥ తె॥దిట్టుడుకునీళ్లు.

ఈప్-శ-త్రి-స్వామీ॥ తె॥ ప్రభువు.

ఈప్సా-ఆ-సీ-ఇచ్ఛా॥ తె॥ఇచ్ఛ.

ఈరః-అ-పు-చంద్రః-౨గోవిందః-౩మందగర్వః॥ తె॥౧చందమామ - ౨గోపాలుఁడు-౩కొంచెపుక్రొవ్వుగలవాఁడు.

ఈరణః-అ-త్రి-సూన్యభూప్రదేశః-౨ఊషరః॥ తె॥౧వట్టినేల-౨చవిటినేల.

ఈరితః-అ-త్రి-నుత్తః-౨ఉక్తః॥ తె॥౧తోయ్య(బడ్డది-౨చెప్ప(బడ్డది. (వడము.

ఈర్ష్య-ఆ-సీ-అసహనమ్॥ తె॥ఓర్వలేకపో }

ఈర్మమ్-అ-న-వ్రణః॥ తె॥కురుపు.

ఈర్యా-ఆ-సీ-శ్రుతిస్మృత్యాచారస్థిరవృత్తిః॥ తె॥ శ్రుతిస్మృత్యుక్తమైన క్రమప్రకారమునడుచుట. (వడము.

ఈర్ష్యా-ఆ-సీ-అసహనమ్॥ తె॥ఓర్వలేకపో }

ఈర్ష్యాలుః-ఉ-త్రి-ఈర్ష్యాయుక్తః॥ తె॥అసూయగలవా(డు.

ఈలితః-అ-త్రి-ప్రణుతః॥ తె॥ స్తోత్రముచెయ్యబడ్డది.

ఈలీ-ఈ-సీ-కరవాలికా॥ తె॥నిమిచాకత్తి.

ఈవిలా-ఆ-సీ-కరవాలికా॥ తె॥ నిమిచాకత్తి.

ఈశః అ-పు-శివః-౨దిక్పాలవిశేషః॥ తె॥౧హరు(డు-౨ఒకానొకదిక్పాలకు(డు.

ఈశః-అ-త్రి-స్వామీ॥ తె॥నాయకు(డు.

ఈశవాచకః-అ-పు-శిరీషవృక్షః॥ తె॥ దిరిసెనచెట్టు.

ఈశా-ఆ-సీ-లాం(గలదండః॥ తె॥ మేడికొాల.

ఈశానః-అ-పు-శివః-౨దిక్పాలవిశేషః-౩దాతా॥ తె॥౧హరు(డు-౨ఎనిమిదిదిక్పాలకులలోనొక(డు-౩ఇచ్చేవా(డు.

ఈశానీ-ఈ-సీ-పార్వతీ॥ తె॥గౌరి.

ఈశితా-ఋ-త్రి-స్వామీ॥ తె॥అధిపు(డు.

ఈశిత్వమ్-అ-న-శివలీలావిభూతివిశేషః॥ తె॥ శివునిఅష్టైశ్వర్యములలోనొకటి.

ఈశీ-ఈ-సీ-పార్వతీ॥ తె॥గౌరి.

ఈశ్వరః-అ-పు-శివః - ౨సంవత్సరవిశేషః॥ తె॥౧శివు(డు-౨ఒకానొకసంవత్సరము.

ఈశ్వరః-అ-త్రి-స్వామీ॥ తె॥ ప్రభువు.

ఈశ్వరవల్లరీ-ఈ-సీ-లింగినీలతా॥ తె॥ లింగిదొండచెట్టు.

ఈశ్వరవల్లికా-ఆ-సీ-వసుకలతా॥ తె॥ వసుకయనేతీ(గె.

ఈశ్వరా-ఆ-సీ-పార్వతీ॥ తె॥దుర్గ.

ఈశ్వరీ-ఈ-సీ-పార్వతీ-౨నాగదమనీ॥ తె॥ ౧గౌరి-౨ఈశ్వరిచెట్టు.

ఈశ్వరేశ్వరీ-ఈ-సీ-పార్వతీ॥ తె॥అంబిక.

ఈషత్-౦-౦-అల్పమ్॥ తె॥కొంచము.

ఈషా-ఆ-సీ-లాంగలదండః॥ తె॥ మేడికోల.

ఈషికా-ఆ-సీ-తూలికా॥ తె॥పటచిత్రకారులకుంచ-కాగిదములువ్రాసే కలమున్ను

ఈహా-ఆ-సీ-ఇచ్ఛా-౨ఉద్యమః-౩ కిరణః-౪కాంతిః॥ తె॥౧ఇచ్ఛ-౨యత్నము-౩కిరణము-౪శోభ.

ఈహామృగః-అ-పు-వృకః-౨ రూపకవిశేషః॥ తె॥౧తో(డేలు-౨ రూపకములోభేదము.

ఉ

ఉ-౦-౦-సంబుద్ధిః-౨కోపః-౩ తపః-౪ప్రశ్నః ౫విహారః॥ తె॥౧పిలుచుట-౨క్రోధము - ౩తపస్సు - ౪ఊ:కొనుట-౫విహరించుట.

ఉమ్-౦-౦-ప్రశ్నః॥ తె॥ ఊ(కొనుట.

ఉః-ఉ-పు-క్షత్రియః-౨నేత్రమ్-౩హరిః- ౪హరః-౫హరమౌళిః॥ తె॥ ౧రాజు-౨కన్ను-౩విష్ణువు-౪శివు(డు-౫శివునిశిరస్సు.

ఉకః-అ-పు-పక్షీ॥ తె॥పులుగు.

ఉకః-అ-(సీ)-త్వక్-౨ప్రీతిః ౩ఖలమ్॥ తె॥ ౧చర్మము-౨హర్షము - ౩వికలము.

ఉక్తమ్-అ-న-భాషణమ్॥ తె॥పలుకు.

ఉక్తః-అ-త్రి-భాషితః॥ తె॥పలుక(బడ్డది.

ఉక్తవిషయస్వరూపోత్ప్రేక్షా-ఆ-సీ - అలంకారవిశేషః॥ తె॥ఒకానొకయలంకారము.

ఉక్తా-ఆ-సీ-ప్రథమచ్ఛందః॥ తె॥ మొదటిఛందస్సు.

ఉక్తిః-ఇ-సీ-వచనమ్॥ తె॥ మాట.

ఉక్థమ్-అ-న-సామవిశేషః - ౨ఋక్సమూహః॥ తె॥ ౧ఒకానొకసామము - ౨ఋక్కులయొక్క-గుంపు.

ఉక్షః-అ-పు-చాటుః-౨ఉత్థానమ్॥ తె॥ ౧చాటువాక్యము మొదలయినది-౨లేవడము- బయలువెళ్లడమున్ను.

ఉక్షా-న్-పు-వృషభః॥ తె॥ ఎద్దు.

ఉఖా-ఆ-సీ-కుంభః-౨సూర్యకిరణః॥ తె॥ ౧కుండ-౨సూర్యునికిరణము.

ఉఖ్యః-అ-త్రి-కుంభపక్వభక్ష్యమ్॥ తె॥ ఉండ్రాళ్లుకుడుములు మొదలయినవి

ఉగ్రమ్-అ-న-రౌద్రరసః॥ తె॥ రౌద్రరసము.

ఉగ్రః-అ-పు-శివః-౨క్షత్రియపురుషశూద్రస్త్రీసుతః॥ తె॥ ౧హరుఁడు-౨క్షత్రియజాతిమగవానికి-శూద్రదానియందు పుట్టినవాఁడు.

ఉగ్రః-అ-త్రి-రౌద్రరసవాన్॥ తె॥ రౌద్రరసముఁగలవాఁడు.

ఉగ్రగన్ధమ్-అ-న-రామఠమ్॥ తె॥ ఇంగువ.

ఉగ్రగన్ధః-అ-పు-లశునమ్॥ తె॥ తెల్లఉల్లి.

ఉగ్రగన్ధా-ఆ-సీ-వచా-౨దీప్యః॥ తె॥ ౧నల్లవసచెట్టు-౨ఓమువుచెట్టు.

ఉగ్రా-ఆ-సీ-వచా॥ తె॥ నల్లవస.

ఉగ్రాక్షః-అ-పు-శివః॥ తె॥ ఈశ్వరుఁడు.

ఉచకః-అ-పు-ఏరండవృక్షః॥ తె॥ ఆముదపుచెట్టు.

ఉచితః-అ-త్రి-యుక్తః - ౨నియతః-౩యోగ్యః-౪జ్ఞాతః-౫అభ్యస్తః-౬సమంజసః॥ తె॥ ౧తగినది-౨నియమముఁగలవాఁడు-౩యోగ్యుఁడు-౪తెలిసినవాఁడు-౫ పరిచయముఁగలది-౬మంచిది.

ఉచ్చః-అ-త్రి-ఉన్నతః॥ తె॥ పొడుగుది.

ఉచ్చటా-ఆ-సీ-చూడాలా॥ తె॥ గుండ్రతుంగముస్తె.

ఉచ్చణ్డః-అ-త్రి-త్వరాయుక్తః॥ తె॥ త్వరతోగూడినది.

ఉచ్చయః-అ-పు-సీవీ-౨గజమందబుద్ధిప్రచారః॥ తె॥ ౧ఆఁడుదానికోకకట్టు-౨ఏనుఁగుయొక్క-బుద్ధిమందముగా ప్రసరించుట.

ఉచ్చారః-అ-పు-పురీషమ్॥ తె॥ మలము.

ఉచ్చావచః-అ-త్రి-అనేకభేదవాన్॥ తె॥ నానావిధమయినది.

ఉచ్చూడః-అ-పు-కేతనపటోర్ధ్వభాగకూర్చః॥ తె॥ జెండాగుడ్డమీఁదికుచ్చు.

ఉచ్చైః-స్-౦-మహాన్॥ తె॥ గొప్పది.

ఉచ్చైశ్శ్రవాః-స్-పు-ఇంద్రాశ్వః॥ తె॥ దేవేంద్రునిగుఱ్ఱము.

ఉచ్చైస్తమామ్-౦-౦-అధికతమః॥ తె॥ మిక్కిలిగొప్పయయినది.

ఉచ్చైస్తరామ్-మ్-౦-అధికతరః॥ తె॥ మిక్కిలిగొప్పయయినది.

ఉచ్ఛూనకమ్-అ-న-దంతక్షతవిశేషః॥ తె॥ ఒకానొకదంతక్షతము.

ఉచ్ఛృఙ్ఖలః-అ-త్రి-నిరర్గలః॥ తె॥ అడ్డములేనిది.

ఉచ్ఛ్రయః-అ-పు-వృక్షాద్యౌన్నత్యమ్॥ తె॥ చెట్లు మొదలయినవాటిపొడవు.

ఉచ్ఛ్రాయః-అ-పు-వృక్షాద్యౌన్నత్యమ్॥ తె॥ చెట్లు మొదలయినవాటిపొడవు.

ఉచ్ఛ్రితః-అ-పు-సరళదేవదారువృక్షః-౨దేవాలయధ్వజః॥ తె॥ ౧సరళదేవదారుచెట్టు-౨దేవాలయపుజెండ.

ఉచ్ఛ్రితః-అ-త్రి-ఉన్నతః-౨ప్రవృద్ధః-౩జాతః॥ తె॥ ౧పొడవైనది-౨పెరిగినది-౩పుట్టినది.

ఉచ్ఛ్వాసః-అ-పు-ప్రాణనిశ్వాసః-౨గద్య

పద్యగుణాంతరమ్ - ౩ గ్రంథపరిచ్ఛేదః॥ తె॥౧ఎగవూపిరి -౨గద్యపద్యములయొక్క-గుణభేదము-౩ గ్రంథముయొక్క-ప్రకరణము.

ఉచ్ఛ్వాసారోధః-అ-పు-యాకమ్॥ తె॥ ఊపిరికుట్టునొప్పి.

ఉజ్జయినీ-ఈ-సీ-అవంతీపట్టణమ్॥ తె॥ అవంతి యనుపురము.

ఉజ్జాసనమ్-అ-న-మారణమ్॥ తె॥చంపుట.

ఉజ్జ్వలః-అ-పు-శృంగారరసః-౨విశదః॥ తె॥ ౧రసములలో మొదటిది-౨స్పష్టము.

ఉజ్జ్వలః-అ-త్రి-వికసితః-౨స్వచ్ఛః-౩దీప్తః-౪విలాసీ॥ తె॥౧వికసించినది-౨మురికిలేనిది-౩ప్రకాశించునది-౪విలాసముఁగలది

ఉఞ్ఛః-అ-పు-కణశఆదానమ్॥ తె॥రోళ్లవద్దనున్న చేలలోనున్న ఒకొక్కక్కగింజవాప్పనయేరడము.

ఉఞ్ఛశిలమ్ అ-న-శిలోంఛవృత్తిద్వయ జీవనమ్॥ తె॥శిలోంఛవృత్తులచేత బ్రతుకుట.

ఉటజః-అ-(సీ)-మున్యాశ్రమః॥ తె॥ పర్ణశాల.

ఉడుః-ఉ-(పు)-నక్షత్రమ్॥ తె॥ చుక్క.

ఉడుపమ్-అ-న-ప్లవః॥ తె॥ తెప్ప.

ఉడుపః-అ-పు-చంద్రః॥ తె॥చందురుఁడు.

ఉడుపుష్పమ్-అ-న-జపాపుష్పి॥ తె॥ దాసనపుష్పి.

ఉడ్డీనమ్-అ-న-ఉడ్డీనమ్ ॥ తె ॥ పక్షిమీఁదికెగరడము.

ఉడ్డీనమ్-అ-న-పక్షిగతివిశేషః॥ తె॥ పక్షిమీఁది కెగరడము.

ఉత-౦-౦-అవ్యక్తే-౨వికల్పాత్మకసంశయః-౩వితర్కః-౪పాదపూర్తిః-౫ప్రశ్నః ౬అనుకంపా - ౭అనువాదః ౮పరిచ్ఛేదః॥ తె॥౧ఇంతేకాదు - ౨వికల్పాత్మకమనే సందియము-౩వితర్కము-౪పాదమును నిండించుట-౫అడుగుట-౬దయ-౭మఱల చెప్పుట-౮ప్రకరణము.

ఉతః-అ-త్రి-స్యూతః॥ తె॥కుట్టఁబడ్డది.

ఉతాహో-ఓ-౦ - వికల్పాత్మకసంశయః-౨ప్రశ్నః-౩విచారః॥ తె॥౧ అదేవో-ఇదేవో-౨అడుగుట-౩విచారము.

ఉత్కః-అ-త్రి-సంతుష్టమానసః॥ తె॥ ప్రీతిజెందినమనస్సుఁగలవాఁడు.

ఉత్కటమ్-అ-న-వరాంగకమ్॥ తె॥ లవంగపుచెక్క.

ఉత్కటః-అ-త్రి-సురాపానాదిమత్తః-౨బలవాన్-౩అతిరిక్తః॥ తె॥ ౧కల్లుద్రాగుట మొదలయినదానిచేత మదించినవాఁడు-౨బలవంతుఁడు-౩హెచ్చైనది.

ఉత్కణ్ఠా-ఆ-సీ-ప్రియవస్తుప్రాప్తిత్వరా-౨సితవీర్యా॥ తె॥ ౧ఇష్టమయినవస్తువును పొందుటయందు వేగిరపడుట - ౨జీలుగుచెట్టు.

ఉత్కరః-అ-పు-ధాన్యాదిరాశిః॥ తె॥ ధాన్యము మొదలయినవాటికుప్ప.

ఉత్కలనమ్ అ-న - వివాహోద్యుత్సవః॥ తె॥ పెండ్లి మొదలయిన వేఁడుక.

ఉత్కలికా-ఆ-సీ-మహాతరంగః - ౨ఉత్కంఠా-౩హేలా॥ తె॥౧గొప్పకెరటము-౨విరహమునుఓర్వజాలమి-౩లీల.

ఉత్కలితమ్-అ-న- గణితశాస్త్రాధికారవిశేషః॥ తె॥సంకలితమునకు మూలముతియ్యడము.

ఉత్కర్షః-అ-పు-అతిశయః॥ తె॥ఎక్కువ.

ఉత్కా-ఆ-సీ-ప్రియానాగమన చింతాయుక్తసంకేతస్థలగతనాయికా॥ తె॥ కాంతుఁడు రానందునఁగలిగినచింతతో సంకేతస్థ

లవమునుఁబొందిన నాయిక.

ఉత్కారః-అ-పు-ధాన్యోత్క్షేపణమ్॥ తె॥ ధాన్యము తూఁరుపారపట్టడము.

ఉత్కారికా-ఆ-సీ-కుంభపక్వభక్ష్యమ్॥ తె॥ ఉండ్రాళ్లు-పిల్లఁగుడుములు మొదలైనవి.

ఉత్కృతః-అ-త్రి-రతికూజితమ్-౨బాహ్యరతే-౩హస్తతాడనజాతధ్వనివిశేషః॥ తె॥ ౧క్రీడాకాలమందలి శబ్దము-౨బాహ్యరతము-౩చేతిదెబ్బ చేతఁగలిగిన చప్పుడు.

ఉత్కృతిః ఇ-సీ-షడ్వింశచ్ఛందః - ౨షడ్వింశతిసంజ్ఞా ॥ తె ॥ ౧ఇరువదాఱవ ఛందస్సు-౨ఇరువదాఱవ లెక్క.

ఉత్కోచః-అ-పు-ఉపాయనమ్॥ తె॥ కానుక.

ఉత్కోశః-అ-పు-లంచః-౨క్రోధః॥ తె॥ ౧లంచము-౨క్రోధము.

ఉత్క్రోశః-అ-పు- కృష్ణలోహితచంచుచరణకలహంసః-౨కాకః-౩దీర్ఘక్రోధః॥ తె॥ ౧నలుపు ఎఱుపైన ముక్కు-కాళ్లుగల అంచయనుపులుగు-౨కాకి-౩దీర్ఘకోపము.

ఉత్క్షేపః-అ-పు-నిద్రావికారవిశేషః॥ తె॥ నిద్రయొక్క ఒకానొక వికారము.

ఉత్క్షేపణః-అ-పు-వ్యజనమ్-౨ ధాన్యమర్దనవస్తు॥ తె॥ ౧విసనకఱ్ఱ-౨రోఁకలి.

ఉత్ఖాతః-అ-త్రి-ఉన్మూలితః॥ తె॥ పెల్లగించఁబడ్డది.

ఉత్తంసః-అ-పు-అవతంసః-౨శేఖరః॥ తె॥ ౧స్త్రీపురుషులు చెవికొననుంచే పుష్పపల్లవాదులు-౨శిరస్సున ధరియించే పుష్పపల్లవాదులు.

ఉత్తః-అ-త్రి-ఆర్ద్రః॥ తె॥ తడిసినది.

ఉత్తణ్డకీ-ఈ-సీ-కాంభోజీలతా॥ తె॥ బండిగురివెందచెట్టు.

ఉత్తప్తమ్-అ-న-శుష్కమాంసమ్॥ తె॥ ఎండిన మాంసము.

ఉత్తప్తః-అ-త్రి-సంతప్తః-౨పరిప్లుతః॥ తె॥ ౧తపింపఁబడ్డవాఁడు-౨చలించినవాఁడు.

ఉత్తమః-అ-త్రి - ఏకజాతీయసమూహముఖ్యః-౨శ్రేష్ఠః॥ తె॥ ౧ ఒకవిధమైన గుంపులో ముఖ్యుఁడు-౨గొప్పవాఁడు.

ఉత్తమకన్యా-ఆ-సీ-యుగ్మఫలికాలతా ॥ తె॥ దుష్టుపుతీఁగె.

ఉత్తమర్ణః-అ-త్రి అర్థప్రయోక్తా॥ తె॥ అప్పిచ్చినవాఁడు.

ఉత్తమా-ఆ-సీ-భూధాత్రీ-౨శాస్త్రోక్తలక్షణయుక్తస్త్రీ-౩ నాయికా-౪అహితకారిప్రియహితకారినాయికా॥ తె॥ ౧ నేలవుసిరిక- ౨శాస్త్రోక్తమైన లక్షణములుఁగల యాఁడుది-౩ఉత్తమ యనెడు నాయిక-౪అనిష్టము చేయునట్టి - ప్రియునికి మంచి జేయు నాయిక.

ఉత్తమాఙ్గమ్-అ-న-శిరః-౨శిశ్నః-౩యోనిః-౪గరుడాలయః॥ తె॥ ౧తల- ౨శిశ్నము-౩భగము-౪గరుడుని యొక్క యిల్లు.

ఉత్తమాఙ్గః-అ-త్రి-యోగ్యః - ౨వరాననః॥ తె॥ ౧అర్హుఁడు-౨శ్రేష్ఠమయిన ముఖముఁగలవాఁడు.

ఉత్తమాహః-అ-పు-ఉత్తమదినమ్॥ తె॥ మంచిదినము.

ఉత్తరమ్-అ-న-ప్రతివాక్యమ్-౨అలంకారవిశేషః-౩చుంబనవిశేషః॥ తె॥ ౧ జవాబు-౨ఒకానొకయలంకారము-౩ ఒకానొక చుంబనము.

ఉత్తరః-అ-పు-విరాటసుతః-౨అగ్నిః॥ తె॥ ౧ విరటునికొడుకు-౨అగ్గి.

ఉత్తరః-అ-త్రి-ఉదీచ్యః-౨ఉత్తమః - ౩ఊర్ధ్వః॥ తె॥ ౧ఉత్తరపుది-౨ఘనుఁడు- ౩పై

డవయినది.

ఉత్తరక్రీడా-ఆ-సీ - తాలప్రాణకలావిశేషః॥ తె॥ తాలప్రాణభూతమయినయొకానొకకళ.

ఉత్తరఙ్గమ్-అ-న-ద్వారోపరిదారు॥ తె॥ లక్ష్మీకమ్మి

ఉత్తరపశ్చిమా-ఆ-సీ-ఉత్తరపశ్చిమదిఙ్మధ్యదిక్॥ తె॥ వాయవ్యదిక్కు.

ఉత్తరఫల్గునీ-ఈ-సీ- ఉత్తరానక్షత్రమ్॥ తె॥ ఉత్తరయనుతార.

ఉత్తరవారుణీ-ఈ-సీ - యుగ్మఫలికాలతా॥ తె॥ మద్దుపుచెట్టు.

ఉత్తరా-ఆ-సీ-నక్షత్రవిశేషః - ౨విరాటతనయా-౩ఉత్తరదిక్-రథనుర్లక్ష్మీః॥ తె॥ ౧ ఒకానొకనక్షత్రము-౨విరటరాజుఁకూతురు-౩ఉత్తరపుదెస-రవింటికలిమి.

ఉత్తరా-ం-ం- ఉత్తరదిశి - ప్రథమాసప్తమ్యోః॥ తె॥ ఉత్తరపుదిక్కు - ప్రథమా సప్తమీ విభక్తుల యర్థముతో వచ్చును.

ఉత్తరాత్-ం-ం-సప్తమీపంచమీ ప్రథమార్థేషు-౧ఉత్తరదిగ్దేశకాలేషు॥ తె॥ ౧సప్తమీ పంచమీప్రథమావిభక్తుల యర్థముతోఁఉత్తరదిగ్దేశకాలములయందు వర్తించును.

ఉత్తరాపరా-ఆ-సీ-ఉత్తరాపర దిఙ్మధ్యదిక్॥ తె॥ వాయవ్యదిక్కు.

ఉత్తరాభాద్రా-ఆ-సీ-నక్షత్రవిశేషః॥ తె॥ ఒకానొకనక్షత్రము.

ఉత్తరాషాఢా-ఆ-సీ-నక్షత్రవిశేషః॥ తె॥ ఒకానొకనక్షత్రము.

ఉత్తరాసఙ్గః-అ-పు-ఉత్తరీయమ్॥ తె॥ పైబట్ట.

ఉత్తరాహి-ం-ం-ప్రథమాసప్తమ్యోః-౧ఉత్తరస్యాందిశి॥ తె॥ ౧ఉత్తరపుదిక్కు - ఉత్తరపుదిక్కునందు.

ఉత్తరీయమ్-అ-న-ప్రావారః - ౨స్త్రీకుచాచ్ఛాదనవస్త్రమ్॥ తె॥ ౧ పయిబట్ట - ౨పయ్యాద.

ఉత్తరేణ-ం-ం-ప్రథమాసప్తమ్యోః-౧సమీపోత్తరదిగ్దేశకాలేషు॥ తె॥ దాపయినఉత్తరపుదిగ్దేశకాలములనుదెలుపునది - ఇది-ప్రథమ - సప్తమియనువిభక్తులయొక్క యర్థమునందువచ్చును.

ఉత్తరేద్యుః-ం-ం-ఉత్తరదినే॥ తె॥ మఱునాఁడు.

ఉత్తరేర్మః-అ-పు-వ్యాధకృతోత్తరశరీరభాగవ్రణయుక్తమృగః॥ తె॥ శరీరముయొక్క ఉత్తరభాగమందెరుకలవానిచేత కలిగినవ్రణముతోఁగూడుకొన్నమృగము.

ఉత్తానమ్-అ-న-రతివిశేషః॥ తె॥ ఒకానొకరతి

ఉత్తానః-అ-పు-అనిమ్నః - ౨ఊర్ధ్వముఖశాయీ-౩సుప్తోన్ముఖః॥ తె॥ ౧ మెరక-౨వెల్లకిత్తలపడున్నవాఁడు-౩ నిద్రబోయిలేచినవాఁడు.

ఉత్తానపత్రకః-అ-పు-రక్తైరండవృక్షః॥ తె॥ ఎఱ్ఱాఁముదపుచెట్టు.

ఉత్తానవఞ్చితః-అ-పు- అభినయసంయుతహస్తవిశేషః॥ తె॥ అభినయముచేయునట్టి ఒకానొకహస్తము.

ఉత్తానశయః-అ-త్రి-స్తనపః॥ తె॥ పాలుదాగేశిశువు.

ఉత్తాలః-అ-త్రి-కర్మవ్యగ్రః - ౨ఉత్కటః-౩శ్రేష్ఠః॥ తె॥ ౧పనియెందుజురుకుఁగలవాఁడు-౨బలవంతుఁడు-౩గొప్పవాఁడు.

ఉత్తాలకః-అ-పు-తిరీటకవృక్షః॥ తె॥ తెల్లలొద్దుగుచెట్టు.

ఉత్తుణ్డీ-ఈ-సీ-కాకతుండీ॥ తె॥ గురుజచెట్టు.

ఉత్థానమ్-అ-న-నాటకాంగవిశేషః-౨ బంధనమ్-౩ అధిశ్రయణీ-౪ యుద్ధమ్-౫ ఉద్గతిః-౬ ఉద్గమః-౭ ఆక్రాంతపౌతంత్రః-౮ పౌరుషమ్-౯ వస్తు-౧౦ మలోత్సర్జనమ్-౧౧ హర్షః-౧౨ ఉద్యోగః-౧౩ సమాప్తిః॥ తె॥ ౧ ఒకానొక నాటకాంగము-౨ కట్టడము-౩ పొయ్యి-౪ జగడము-౫ లేవడము-౬ పుట్టుట-౭ ఇచ్చకులోబడ్డవాఁడు-౮ పరాక్రమము-౯ వస్తువు - ౧౦ బహిర్భూమికి వెళ్లడము-౧౧ సంతోషము-౧౨ వ్యాపారము-౧౩ ముగియుట.

ఉత్పతనమ్-అ-న-జన్మ-౨ ఉద్గతిః॥ తె॥ ౧ పుట్టుక-౨ మీఁదికిపోవడము, ఎగరడమున్ను.

ఉత్పతితా-ఋ-త్రి-ఉత్పతనశీలః॥ తె॥ మీఁదికి యెగిరేస్వభావముకలది.

ఉత్పతిష్ణుః-ఉ-త్రి-ఉత్పతనశీలః॥ తె॥ ఎగిరేది.

ఉత్పత్తిః-ఇ-పు-జననమ్॥ తె॥ పుట్టక (త్రోవ

ఉత్పథమ్-అ-(స్త్రీ)-ఉపరిమార్గః॥ తె॥ మీఁది

ఉత్పలమ్-అ-న-కువలయమ్-౨ పారిభావ్యమ్-౩ గరిండః-౪ మాంసశూన్యమ్-౫ కాకధ్వనిః-౬ పాతాళమ్॥ తె॥ ౧ కలువ-౨ చంగలికోష్టు-౩ పిడక-౪ మాంసములేనిది-౫ కాకిఅరుపు-౬ పాతాళము.

ఉత్పలపత్త్రకమ్-అ-న-నఖక్షతవిశేషః॥ తె॥ ఒకానొకనఖక్షతము.

ఉత్పలపూరకా-ఆ-స్త్రీ-పానసీలతా॥ తె॥ ఆఁగాకరచెట్టు.

ఉత్పలశారిబా-ఆ-స్త్రీ-అనంతా॥ తె॥ నల్లసుగంధిపాలచెట్టు.

ఉత్పలా-ఆ-స్త్రీ-ఉత్పలశారిబా॥ తె॥ నల్లసుగంధిపాలచెట్టు.

ఉత్పలాహ్వయా-ఆ-స్త్రీ-క్రకరవృక్షః - ౨ సహాదేవీ॥ తె॥ ౧ వెణుమరుచెట్టు-౨ సహాదేవిచెట్టు. (కొన్నవాఁడు.

ఉత్పశ్యః-అ-త్రి-ఉన్ముఖః॥ తె॥ తలయెత్తి

ఉత్పాటితః-అ-త్రి-ఉత్ఖాతః॥ తె॥ పెల్లగించఁబడ్డది.

ఉత్పాత్-ద్-పు-శరభమృగః॥ తె॥ ఎనిమిదికాళ్లమెకము.

ఉత్పాతః-అ-పు-అజన్యమ్॥ తె॥ తెలియకుండావచ్చేది.

ఉత్పాదశయనః-అ-పు-టిట్టిభపక్షీ॥ తె॥ లకుముకుపిట్ట.

ఉత్ప్రాసః-అ-పు- సదూషణోపహాస్యవచనమ్॥ తె॥ నిందఁగూడినపరిహాసపుమాట.

ఉత్ప్రేక్షా-ఆ-స్త్రీ-అలంకారవిశేషః - ౨ అనవధానమ్॥ తె॥ ౧ ఒకానొకయలంకారము-౨ పరాకుపాటు.

ఉత్ఫుల్లమ్-అ-న-సంగీతగమకవిశేషః॥ తె॥ ఒకానొకసంగీతగమకము.

ఉత్ఫుల్లః-అ-త్రి-వికసితపుష్పాదిః॥ తె॥ వికసించినపువ్వు మొదలయినది.

ఉత్ఫుల్లః-అ-పు-రతిబంధవిశేషః-౨ ఉత్తానః॥ తె॥ ౧ ఒకానొకరతిబంధము - ౨ పనియెందాసక్తిగలవాఁడు.

ఉత్ఫుల్లకమ్-అ-న-రతిబంధవిశేషః॥ తె॥ ఒకానొకరతిబంధము.

ఉత్సః-అ-పు-పర్వతప్రవజ్జలమ్ - ౨ మూత్రమ్॥ తె॥ ౧ కొండవూట-౨ ఉచ్చ.

పలఙ్కషా-ఆ-సీ- గోక్షురకః-౨మూలకమ్-౩లాక్షా-౪అలక్తః॥ తె॥ ౧పనుఁగుపల్లేరుచెట్టు-౨ముల్లంగిచెట్టు-౩లక్క--౪లత్తుక.

పలప్రియః-అ-పు-ద్రోణకాకః॥ తె॥ బొంతకాకి.

పలప్రియః-అ-త్రి-మాంసాశని॥

పలభా-ఆ-సీ-మేషసంక్రమణాదర్వాక్సపాదాష్టదినేమధ్యాహ్నే ద్వాదశాంగులశంకుజాఛాయా॥

పలలమ్-అ-న-మాంసమ్-౨తిలచూర్ణః-౩పంకమ్-౪చరువిశేషః-౫పరిపాకః॥ తె॥౧ఆమిషము-౨నువ్వుపొడుము- ౩అడుసు-౪పాయసాన్నము-౫పరిపక్వము,

పలలః-అ-పు- రాక్షసః-౨ఇంద్రపుత్రః॥ తె॥ ౧పాలసుతిండిపోఁతు-౨జయంతుఁడు.

పలలజ్వరః-అ-పు-పిత్తమ్॥

పలలాతురా-ఆ-సి-పంపరా॥ తె॥పంపరపనసచెట్టు.

పలలాశయః-అ-పు-గండరోగః॥

పలవః-అ-పు-మత్స్యధారణోపాయః॥

పలాగ్నిః-ఇ-పు-పిత్తమ్॥

పలాఙ్గః-అ-పు-శిశుమారః॥

పలాణ్డుః-ఉ-పు-యవనేష్టః॥ తె॥నీఉల్లిచెట్టు.

పలాండః-అ-(న)-రాక్షసః॥

పలాదనః-అ-ద్వి-రాక్షసః॥

పలాదనః అ-త్రి- మాంసభక్షణశీలే॥

పలాపః-అ-పు-కంఠపాశకః-హస్తికపోలః॥

పలాయనమ్-అ-న-నిద్రావః॥ తె॥ పాఱిపోవడము.

పలాయితః అ-త్రి-పలాయనవిశిష్టః॥

పలాలః-అ-(సీ)-నిష్ఫలకాండః॥ తె॥ ధాన్యాదులగడ్డి.

పలాలదోహదః-అ-పు-ఆమ్రవృక్షః॥

పలాలీ-ఈ-సీ- మహత్పలాలః॥ తె॥ ధాన్యాదులపెద్దగడ్డి.

పలాశమ్-అ-న-దలమ్॥ తె॥ ఆకు.

పలాశః-అ-పు-పలాశవర్ణః-౨కింశుకవృక్షః ౩కచ్చూరః ౪రాక్షసః॥ తె॥ ౧ఆకుపచ్చన-౨మోదుగుచెట్టు.౩ఆఱుగండ్లకచ్చూరము-౪రాక్షసుఁడు.

పలాశః-అ-త్రి-పలాశవర్ణవాన్-౨నిర్దయః

పలాశకః-అ-పు-శటీ-౨పలాశవృక్షః॥

పలాశపర్ణీ-ఈ-సీ-అశ్వగంధా॥

పలాశాఖ్యః-అ-పు- నాడీహింగు॥

పలాశాన్తా-ఆ-సీ-గంధపత్రా॥

పలాశీ-న్-పు- వృక్షః-౨రాక్షసః- ౩క్షీరివృక్షః॥ తె॥౧చెట్టు-౨పాలసుతిండిపోఁతు.

పలాశీ-ఈ-సీ-క్రోష్టి-౨లాక్షా- ౩లతావిశేషః॥ తె॥౧నల్లనేలగుమ్ముడుచెట్టు.

పలికా-ఆ-సీ-పిణ్యాకమ్॥ తె॥ తెలికపిండి.

పలిక్నీ-ఈ-సీ-వృద్ధా-౨బాలగర్భగౌః॥ తె॥౧ముసలిది-౨తొలుచూలుపెయ్య.

పలిఘః-అ-పు-కాచకలశః - ౨ఘటః-౩ప్రాకారః-౪గోపురమ్॥

పలితమ్-అ-న- జరసాకేశశౌక్ల్యమ్- ౨మరీచమ్-౩శైలేయమ్॥ తె॥ ౧నెఱయడము, అనగా నెఱసినది- ౨మిరియాలు- ౩నేలతాడిచెట్టు.

పలితః-అ-పు-కర్దమః-౨వృద్ధః॥ తె॥ ౧బురద.

పలితః-అ-త్రి-జరసా కేశశౌక్ల్యవాన్॥ తె॥ నెఱిసినవాఁడు.
పలితా-ఆ-సీ-వృద్ధా॥
పల్యఙ్కః-అ-పు-ఖట్వా-౨బృసీ॥ తె॥ ౧మంచము-౨యత్యాద్యాసనము.
పల్యయనమ్-అ-న-పల్యాణమ్॥ తె॥ గుఱ్ఱపుపల్లము.
పల్యాణమ్-అ-న-పల్యయనమ్॥ తె॥ గుఱ్ఱపుపల్లము.
పల్లః-అ-పు-స్థూలకుశూలకమ్॥
పల్లకర్కటకః-అ-పు-జాతిపత్రికా॥ తె॥ జాపత్రి.
పల్లవః-అ-(సీ)-కిసలయమ్-౨వస్త్రాంతః-౩విటపః-౪విస్తరః-౫బలమ్-౬శృంగారః-౭అలక్తరాగః-౮వలయః-౯చాపలః॥ తె ౧చిగురు-౨కోకచెంగు-మైజారునున్న.
పల్లవః-అ-పు-జారః-౨సూదః-౩గీతాంగమ్ తె॥ ౧లంజకాఁడు-౨వండువాఁడు-౩గీతాంగము.
పల్లవకః-అ-పు-వేశ్యాపతిః-౨మత్స్యవిశేషః॥
పల్లవద్రుః-ఉ-పు-అశోకవృక్షః॥
పల్లవాత్-ద్-పు-శశః॥ తె॥ చౌలపిల్లి.
పల్లవాధారః-అ-పు-శాఖా॥
పల్లవాస్త్రః-అ-పు-మన్మథః॥ తె॥ మదనుఁడు.
పల్లవికః-అ-త్రి-విటః॥ తె॥ జారుఁడు.
పల్లవితః-అ-త్రి-లాక్షారక్తః-౨సప్రసవః॥ తె॥ ౧లత్తుకచేతనెఱ్ఱనైనది-౨చిగిర్చినది-పూచినదియున్న.
పల్లవీ-న్-పు-వృక్షః॥
పల్లిః-ఇ-సీ-గ్రామకః-౨కుటీసముదాయః-౩కుటీ-౪గ్రామః-౫గృహమ్-౬కుటీగ్రామకయోఃపల్లీతిశాశ్వతః-౭స్థానమితి స్వామీ॥

పల్లికా-ఆ-సీ-గృహగోధికా॥
పల్లివాహః-అ-పు-తృణభేదః॥
పల్లీ-ఈ-సీ-లతా-౨గృహగోధికా-౩అల్పగ్రామః-౪కుటిః॥ తె॥ ౧తీఁగె-౨బల్లి-౩పల్లె-౪చిన్నయిల్లు-గుడిసెయున్న.
పల్వలః-అ-(సీ)-అల్పసరః॥ తె॥ పడియకుంట.
పవమ్-అ-న-గోమయమ్॥
పవః-అ-పు-పవనమ్-౨వాయుః॥ తె॥ ౧ధాన్యముతూర్పెత్తడము.
పవనమ్-అ-త్రి-ప్రయతె-౨పవిత్రీకరణంచ॥
పవనమ్-అ-న-పవః-౨కులాలపాకస్థానమ్-౩జలమ్॥ తె॥ ౧ధాన్యముతూర్పెత్తడము-చెరగడమున్న-౨కుమ్మరవానివంటయిల్లు.
పవనః-అ-పు-వాయుః-౨నిష్పావః॥ తె॥ ౧గాలి
పవననన్దనః-అ-పు-పశ్చిమసముద్రాంతరస్థవరుణః॥
పవనవిజయః-అ-పు-శుభాశుభసూచకశ్వాసవాయుజయోపాయకగ్రంథవిశేషః
పవనవ్యాధిః-ఇ-పు-ఉద్ధవః-శ్రీకృష్ణస్యసఖా ౨వాయురోగశ్చ॥
పవనాత్మజః-అ-పు-హనూమాన్-౨హవ్యవాహనః-వాయోరగ్నిరితిస్మరణాత్॥
పవనాలః-అ-పు-ధాన్యవిశేషః॥
పవనాశః-అ-పు-సర్పః॥ తె॥ పాము.
పవనాశనః-అ-పు-సర్పః॥ తె॥ పాము.
పవనాశనాశః-అ-పు-గరుడః-౨మయూరః॥
పవనేష్టః-అ-పు-మహానింబః॥
పవనోమ్బుజమ్-అ-న-పరూషమ్॥
పవమానః-అ-పు-వాయుః-౨నిర్మంథ్యాగ్నిః-సచగార్హపత్యాగ్నిః॥
పవమానాత్మజః-అ-పు-హవ్యవాహనః॥
పవాకా-ఆ-సీ-వాత్యా-చక్రవాతః॥

పవిః-ఇ-పు-వజ్రాయుధమ్-౨వజ్రరత్నమ్-౩అస్త్రధారా॥ తె॥ ౧నూఅంచులవాలు-౨వజ్రము-౩ఆయుధములయంచు.

పవితమ్-అ-న-మరీచమ్॥

పవితః-అ-త్రి-పూతః॥

పవితా-ఋ-త్రి-పవిత్రతాకారకః॥

పవిత్రమ్-అ-న-విష్ణుచక్రమ్-౨కుశమ్-౩దధికలశః-౪గోమయమ్-౫జలమ్-౬తామ్రమ్-౭బ్రహ్మసూత్రమ్-౮మంత్రః-౯హేమ॥ తె॥ ౧విష్ణువుయొక్క చక్రము-౨కుశదర్భగడ్డి-౩పెరుగుకుండ-౪పేడ-౫జలము-౬రాగి-౭జందెము-౮మంత్రము-౯బంగారము.

పవిత్రః-అ-పు-అశ్వత్థవృక్షః-౨పుత్రజీవః-౩దవనః-౪శంభుః-౫అగ్నిః-౬దర్పణః॥ తె॥ ౧రావిచెట్టు-౨పుత్రజీవిచెట్టు-౩దవనము-౪హరుండు-౫నిప్పు-౬అద్దము.

పవిత్రః-అ-త్రి-స్వయంపవిత్రోన్యపవిత్రీకరణక్షమః॥

పవిత్రకమ్-అ-న-జాలారజ్జుః-౨ఆజ్యమ్॥ తె॥ ౧వలత్రాడు-౨నెయ్యి.

పవిత్రకః-అ-పు-కుశః-౨దమనకః-౩అశ్వత్థః-౪ఉదుంబరః॥

పవిత్రధాన్యమ్-అ-న-యవః॥

పవిత్రా-ఆ-స్త్రీ-అశ్వత్థికా-౨హరిద్రా-౩తులసీ-౪నదీభేదః॥ తె॥ ౧కండ్లగావిచెట్టు-౨పసపు.

పవిత్రారోపణమ్-అ-న-శ్రీకృష్ణసంప్రదానకోపవీతదానరూపోత్సవవిశేషః॥

పవిత్రారోహణమ్-అ-న-పవిత్రారోపణమ్.

పవిత్రితః-అ-త్రి-శుద్ధః॥

పశవ్యమ్-అ-త్రి-పశుసంబంధి॥ స్వగా }

పశు-ఉ-౦-సమ్యగర్థే-౨దర్శనమ్॥ తె॥ ౧లె }

పశుః-ఉ-పు-వాలచతుష్పదవత్సింహాదిగవాదిమూషకాదయః॥ తె॥ పశుజాతి.

పశుక్రియా-ఆ-స్త్రీ-మైథునమ్॥

పశుపతిః-ఇ-పు-శివః-౨వృషభః॥ తె॥ ౧హరుండు-౨ఎద్దు.

పశ్చాత్-౦-౦-ప్రతీచీదిక్-౨చరమః-౩వైరమ్-౪చంచలమ్-౫ఆరంభణవిశేషః-౬ప్రారంభః-౭ఉపాయః॥ తె॥ ౧పడమటిదిక్కు-౨తరువాత, చివర-౩పగ-౪చపలత-౫ఆరంభణవిశేషము-౬మొదలుపెట్టుట-౭ఉపాయము.

పశ్చాత్తాపః-అ-పు-అనుతాపః॥ తె॥ వెనకచింతించుట.

పశ్చిమః-అ-త్రి-అంత్యః-౨పశ్చాద్భాగః॥ తె॥ ౧చివరది-౨వెనకది.

పశ్య-అ-౦-పూజా॥ తె॥ చక్కగా.

పశ్యత-అ-౦-పూజా॥ తె॥ చక్కగ, యోగ్యముగ.

పశ్యతోహరః-అ-పు-స్వర్ణకారకః-౨పశ్యతాంధనహారకః॥ తె॥ ౧కంసాలివాండు-౨వచ్చెపువాండు.

పశ్యన్తీ-ఈ-స్త్రీ-వర్ణరూపవాక్-౨వేశ్యా॥ తె॥ ౧రూపసౌందర్యములనుజెప్పునది-౨వెలయాలి.

పశ్యల్లలాటః-అ-పు-శివః॥ తె॥ హరుండు.

పస్త్యమ్-అ-న-గృహమ్॥ తె॥ ఇల్లు.

పా-ఆ-స్త్రీ-అంబుధారా-౨సుధా॥

పాః-ఆ-త్రి-పానకర్తా-౨రక్షణకర్తా॥

పాంశవః-అ-పు-లవణవిశేషః॥

పాంశుః-ఉ-పు-పరాగః-౨సప్రార్థచిరసంచితగోమయమ్-౩పర్పటః-౪కర్పూరవిశేషః॥ తె॥ ౧దుమ్ము-౨గెత్తము.

పాంశుకాసీసమ్-అ-న-కాసీసమ్॥

పాంశుకులీ-ఈ-సీ-రాజమార్గః॥
పాంశుకూలమ్-అ-న-అనామపట్టోలికా॥
పాంశుచత్వరః-అ-పు-ఘనోపలః॥
పాంశుచన్దనః-అ-పు-శివః॥
పాంశుచామరః-అ-పు - పటవాసః-౨దూర్వాంచితతటీభూమిః- ౩వర్ధాపకః- ౪ప్రశంసా-౫పురోటిః-౬ధూలిగుచ్ఛకః॥
పాంశుజమ్-అ-న-పాంశులవణమ్॥
పాంశుపత్రమ్-అ-న-వాస్తూకమ్॥
పాంశుమర్దనః-అ-పు-కేదారః॥
పాంశురః-అ-పు-దంశకః-౨పీఠసర్పీ-ఖంజః॥
పాంశురాగిణీ-ఈ-సీ-మహామేదా॥
పాంశులః-అ-పు-హరః-౨పాపీ- ౩పుంశ్చలః-౪శంభోఃఖట్వాంగమ్-౫పూతికః॥
పాంశులః-అ-త్రి-పాంశుయుక్తే॥
పాంశులా-ఆ-సీ-కులటా-౨భూమిః- ౩కేతకీ ౪రజస్వలా॥
పాంసనః-అ-త్రి-దూషకః॥
పాంసుః-ఉ-పు-పరాగః॥ తె॥దుమ్ము.
పాంసుకాసీసమ్-అ-న-కాసీసనామకపర్వతధాతుః ॥ తె॥ కాసీసపర్వతమునఁబుట్టినధాతువు॥
పాంసుచన్దనః-అ-పు-శివః॥ తె॥హరుఁడు.
పాంసుచామరమ్-అ-న-కర్పూరకుంకుమమిశ్రచందనచూర్ణమ్॥ తె॥బుకాలోభేదము
పాంసుచామరః-అ- పు- దూర్వాంచితతటీభూమిః-౨నిర్ధాపకః-౩ప్రశంసా॥ తె॥ ౧గరికెమొలచియున్నభూమి-౨ధైర్యముతోపనులుచేయించువాఁడు-౩ప్రశంస.
పాంసులః-అ-పు-పరాగవర్ణలావకః - ౨జారః-౩శంభుః-౪ఖట్వాంగః॥ తె॥ ౧పరాగవర్ణముగలలావకపక్షి - ౨లంజకాఁడు ౩హరుఁడు-౪ఖట్వాంగము.
పాంసులః-అ-త్రి-పరాగచిహ్నితః॥ తె॥ధూళిగులుతు॥
పాంసులవణమ్-అ-న- సంబరీదేశరుమాకరజాతలవణమ్ ॥ తె॥సంబరీదేశమునఁబుట్టినయుప్పు.
పాంసులా- ఆ- సీ- జారస్త్రీ-౨భూః॥ తె॥౧ఱంకులాడి-౨పుడమి.
పాకః-అ-పు- శిశుః-౨పచా-౩రజః-౪విష్ఠా-౫జ్వరః-౬అసురవిశేషః- ౭సుమెణవృక్షః-౮క్లేదనమ్॥ తె॥౧పిల్ల-౨వండడము-౩ముట్టురక్తము-౪మలము-౫జ్వరము-౬పాకాసురుఁడు-౭కలివిచెట్టు-౮పండడము.
పాకకృష్ణః-అ-పు-కృష్ణఫలపాకః॥
పాకకృష్ణఫలః-అ-పు-కరమర్దకవృక్షః-౨పాకకృష్ణః॥ తె॥౧ఓఁకచెట్టు.
పాకజమ్-అ-న- కాచలవణమ్- ౨పరిణామశూలమ్॥
పాకపుటిః-ఇ-సీ-కులాలపాకపుటీ॥ తె॥కుమ్మరఆవము.
పాకపుటీ-ఈ-సీ-కుంభశాలా॥
పాకఫలః-అ-పు-కరమర్దవృక్షః॥ తె॥ఓఁకచెట్టు
పాకఫలకృష్ణః-అ-పు- కరమర్దకః॥ తె॥ ఓఁకచెట్టు.
పాకభాణ్డమ్-అ-న-పాకపాత్రమ్॥
పాకమత్స్యః-అ-పు-మత్స్యవ్యంజనమ్॥
పాకయజ్ఞః-అ-పు- వృషోత్సర్గగృహప్రతిష్ఠాదీనాంహోమః- చరుహోమాంగకకర్మ॥
పాకయజ్ఞికః-అ-పు-పాకయజ్ఞకర్తా॥
పాకరఞ్జనమ్-అ-న-తేజపత్రమ్॥
పాకలమ్-అ-న-పారిభాద్రమ్॥ తె॥ చెంగలికోష్టు.

పాఠశాలినీ-ఈ-సీ-శారీపక్షిణీ॥
పాఠా-ఆ-సీ-అంబష్ఠాలతా॥ తె॥ పాటచెట్టు.
పాఠికా-ఆ-సీ-పాఠా॥
పాఠీన్-పు-చిత్రకవృక్షః-౨పాఠపిశిష్టశ్చ॥
పాఠీకుతః-అ-పు-చిత్రకవృక్షః॥ } తె॥ చిత్రమూలము.
పాఠీనమ్-అ-న-చిత్రకమ్॥
పాఠీనః-అ-పు-అనేకదంష్ట్రిమత్స్యః-౨పాఠకః-౩గుగ్గులువృక్షః॥ తె॥ ౧ఎక్కుడు దంతములుఁగల చేఁప-౨ఉపాధ్యాయుఁడు-౩గుగ్గిలపుచెట్టు
పాఠ్యమ్-అ-త్రి-పఠనీయమ్॥
పాడ్యమీ-ఈ-సీ-ప్రతిపత్తిథిః॥ తె॥ మొదటి తిథి.
పాణః-అ-పు-పాణిః॥
పాణిః-ఇ-సీ-పణ్యవీథీ-హట్టః॥
పాణిః-ఇ-పు-కర్మేంద్రియవిశేషః-౨హస్తః-౩మాత్రికగుణః-రవిత్తమ్-౪పరంతపః-౫కులికవృక్షః॥ తె॥ ౧కర్మేంద్రియవిశేషము-౨ముంజెయ్యి-౩ముత్తెములోఁనీలు రధనము-౪శత్రుబాధచేయువాఁడు.
పాణికచగ్రహణమ్-అ-న-బాహ్యరతివిశేషః॥
పాణికా-ఆ-సీ-సూర్పాకారక్షేపదారు॥ తె॥ సంగడితెడ్డు.
పాణిగృహీతీ-ఈ-సీ-యజ్ఞాధికారిభార్యా॥ తె॥సోమిదేవి.
పాణిగ్రహణమ్-అ-న-వివాహః॥
పాణిఘః-అ-పు-పాణివాదః॥ తె॥చప్పట్లుకొట్టిబ్రతికెడివాఁడు.
పాణిఘాతః-అ-పు-పాణినాహననమ్॥
పాణిజః-అ-పు-నఖః॥
పాణితలమ్-అ-న-చతుశ్శాణప్రమాణమ్-౨హస్తాధోభాగశ్చ॥ తె॥౧గిద్దెడు.

పాణినః-అ-పు-పాణినిమునిః॥
పాణినిః-ఇ-పు-మునివిశేషః॥
పాణినీయమ్-అ-త్రి-పాణినినాకృతమ్॥
పాణింధమః-అ-పు-అంధకారసర్పాద్యావృతమార్గః-౨చర్మభస్త్రికా-౩అయస్కారః-౪రవాద్యభేదః॥ తె॥ ౧చీఁకటి, పాములుగల త్రోవ-౨కొలిమితిత్తి-౩కమ్మరవాఁడు-౪రవాద్యవిశేషము.
పాణింధయః-అ-త్రి-పాణిద్వారాపానకర్తా
పాణిపాదమ్-అ-న-పాణిపాదసమాహారః॥ తె॥ చేతులుకాళ్ల సమూహము.
పాణిపీడనమ్-అ-న-వివాహః॥ తె॥ పెండ్లి.
పాణిభుక్-జ్-పు-ఉదుంబరవృక్షః॥
పాణిభుక్-జ్-త్రి-పాణికరణకభోక్తరి॥
పాణిమర్దః-అ-పు-కరమర్దకః॥
పాణిముక్తమ్-అ-న-అస్త్రమ్॥
పాణిరుహః-అ-పు-నఖః॥
పాణివాదః-అ-పు-పాణిఘః॥ తె॥ నాట్యమాడు వాఁడ్రవెనుక చప్పట్లుఁగొట్టు వాఁడు.
పాణివాదకః-అ-త్రి-పాణివాదః॥
పాణిసర్గ్యా-ఆ-సీ-రజ్జుః॥
పాణీతలమ్-అ-న-తోలకద్వయమ్॥
పాణౌకరణమ్-అ-న-వివాహః॥ తె॥ పెండ్లి
పాణ్డరమ్-అ-న-కుందపుష్పమ్-౨గైరికమ్॥
పాణ్డరః-అ-త్రి-శ్వేతవర్ణవాన్-౨శ్వేతాకపీతవర్ణవాన్॥
పాణ్డరః-అ-పు-శ్వేతవర్ణః-౨శ్వేతాధికపీవర్ణః-౩మరువకవృక్షః॥ తె॥ ౧తెలుపు ౨ఎక్కుడు తెలుపుఁగలిసిన పసపు వర్ణము.
పాణ్డరపుష్పికా-ఆ-సీ-శీతలావృక్షః॥
పాణ్డవః-అ-పు-పాండునందనః॥

పాణ్డవాభీలః-అ-పు-కృష్ణః॥
పాణ్డవాయనః-అ-పు-కృష్ణః॥
పాణ్డవికా-ఆ-సీ-చటకస్త్రీ॥ తె॥ ఆఁడుయూరపిచ్చుక.
పాణ్డవేయః-అ-త్రి-పాణ్డోరపత్యమ్॥
పాణ్డిత్యమ్-అ-న-పండితభావః-౨పండితకర్మ
పాణ్డుః-ఉ-సీ-మాషపర్ణీ-౨పాండువర్ణస్త్రీ॥
పాణ్డుః-ఉ-పు-శ్వేతవర్ణః-౨శ్వేతాధికపీతవర్ణః-౩కటోలలతా-౪పాండురోగః-౫పాండురాజః-౬రథవిశేషః॥ తె॥ ౧తెలుపు-౨ ఎక్కుడు తెలుపుకలిసినపసుపువర్ణము-౩ చేఁతిపాట్లతీఁగె-౪పాండురోగము ౫పాండురాజు-౬ఒకానొకరథము.
పాణ్డుః-ఉ-త్రి-శ్వేతవర్ణవాన్-౨శ్వేతాధికపీతవర్ణవాన్॥
పాణ్డుకః-అ-పు-పాండురోగః-౨పాండురాజా-౩పాండువర్ణః॥
పాణ్డుకణ్టకః-అ-పు-అపామార్గః॥
పాణ్డుకమ్బలః-అ-పు-శ్వేతప్రావారః-౨ప్రస్తరభేదః-౩పాండువర్ణకంబలః॥
పాణ్డుకమ్బలీ-న్-త్రి-పాండుకంబలయుక్తః॥
పాణ్డుకమ్బలీ-న్-పు-పాండువర్ణకంబలావృతరథః॥ తె॥ తెల్లకంబళులుకప్పినతేరు.
పాణ్డుజాతమ్-అ-న-పుష్పకాసీసమ్॥
పాణ్డుతరుః-ఉ-పు-ధవళవృక్షః॥
పాణ్డునాగః-అ-పు-పున్నాగవృక్షః-౨శ్వేతహస్తిసర్పౌచ॥
పాణ్డుపత్నీ-ఈ-సీ-కుంతీ-౨రేణుకా॥ తె॥ ౧కుంతీదేవి-౨రేణుకయను గ్రంథ్యము.
పాణ్డుపత్రీ-ఈ-సీ-రేణుకా॥
పాణ్డుపృష్ఠః-అ-త్రి-పాండువర్ణపృష్ఠయుక్తః
పాణ్డుఫలః-అ-పు-కటోలలతా॥ తె॥ చేఁతిపాట్లతీఁగె.
పాణ్డుఫలా-ఆ-సీ-చిర్భిటా॥
పాణ్డుభూమః-అ-త్రి-పాండువర్ణభూమియుక్తదేశః॥
పాణ్డుమృత్-ద్-సీ-దుగ్ధపాషాణః॥ తె॥ ఉల్లిపాషాణము.
పాణ్డుమృత్తికా-ఆ-సీ-దుగ్ధపాషాణః॥ తె॥ ఉల్లిపాషాణము.
పాణ్డుయావనః-అ-పు-ఖర్జూరవృక్షః॥ తె॥ ఖర్జూరపుచెట్టు.
పాణ్డురమ్-అ-న-శ్విత్రరోగః॥
పాణ్డురః-అ-పు-శ్వేతవర్ణః-౨శ్వేతాధికపీతవర్ణః॥
పాణ్డురః-అ-త్రి-శ్వేతవర్ణవాన్-౨శ్వేతవర్ణాధికపీతవర్ణవాన్-౩కామలారోగః॥
పాణ్డురజ్గః-అ-పు-ఫలశాకవిశేషః॥
పాణ్డురద్రుమః-అ-పు-కుటజవృక్షః॥ తె॥ కొడిసెచెట్టు.
పాణ్డురపృష్ఠః-అ-త్రి-లక్షణహీనః-౨పాండురవర్ణపృష్ఠయుక్తశ్చ॥
పాణ్డురఫలీ-ఈ-సీ-క్షుద్రక్షుపవిశేషః॥
పాణ్డురా-ఆ-సీ-కృష్ణవృంతా॥ తె॥ పాదిరిచెట్టు.
పాణ్డురాగః-అ-పు-దమనకవృక్షః॥
పాణ్డురాగః-అ-త్రి-పాండువర్ణయుక్తః॥
పాణ్డురాగకః-అ-పు-దవనమ్॥ తె॥ దవనము.
పాణ్డురేక్షుః-ఉ-పు-శ్వేతేక్షుః॥
పాణ్డులోమశా-ఆ-సీ-మాషపర్ణీ-౨పాండువర్ణలోమయుక్తాచ॥
పాణ్డులోమా-ఆ-సీ-మాషపర్ణీ॥
పాణ్డులోమా-ఆ-త్రి-పాండువర్ణలోమయుక్తః॥
పాణ్డుశర్కరా-ఆ-సీ-రాగవిశేషః॥
పాణ్డుశర్మిలా-ఆ-సీ-ద్రౌపదీ॥

పాణ్డుసోపాకః-అ-పు- వర్ణసంకరవిశేషః-స తు చాండాలాద్వైదేహ్యాంజాతః॥

పాణ్యః-అ-త్రి-స్తుత్యః॥

పాతః-అ-పు-కనీనికాచలనవిశేషః - ౨పతనమ్॥ తె॥ ౧కంటిగ్రుడ్లుత్రిప్పుట- ౨పడుట.

పాతః-అ-త్రి-రక్షితః ౨రాహుః॥ తె ॥ ౧రక్షింపఁబడినది.

పాతకః-అ-(సీ) - బ్రహ్మహత్యాదిపాపమ్॥ తె॥ బ్రహ్మహత్యమొదలగుపాపము.

పాతఙ్గిః-ఇ-పు-శనైశ్చరః॥ తె॥ శనైశ్చరుఁడు.

పాతఞ్జలమ్-అ-న- పతంజలిముని ప్రణీతపాద చతుష్టయాత్మక యోగకాండ నిరూపక దర్శన శాస్త్రవిశేషః॥

పాతనమ్-అ-న నిద్రావికారభేదః- ౨పతనమ్॥ తె॥ ౧నిద్రావికారము - ౨పడుట.

పాతా-ఋ-త్రి-రక్షితా- ౨గంధపత్రః॥

పాతాలమ్-అ-న- చతుర్థాధోలోకః- ౨బడబాగ్నిః-౩జలమ్- ౪అధోలోకసప్తకసామాన్యమ్॥ తె ॥ ౧క్రిందినాలవలోకము- ౨బడబాగ్ని- ౩ఉదకము - ౪సాధారణముగాను క్రిందియేడులోకములు.

పాతాలః-అ-పు- ఔషధపాకార్థయంత్రవిశేషః॥

పాతాలగరుడీ-ఈ-సీ-ఉదబంధనీ॥ తె॥ దూసరితీఁగె

పాతాలనిలయః-అ-పు-దైత్యః-౨సర్పః॥

పాతాలౌకాః-స-పు-దైత్యః॥

పాతాలౌకాః-స-త్రి-పాతాలవాసిని॥

పాతిః-ఇ-పు-ప్రభుః॥

పాతికః-అ-పు-శిశుమారః॥

పాతిలీ-ఈ-సీ-వాగురా-౨నారీ - ౩మృత్పాత్రభేదః॥

పాతుకః- అ-త్రి- పతనశీలః॥ తె॥ పడునట్టిస్వభావముకలవాఁడు.

పాతుకః-అ-పు-ప్రపాతః-౨జలహస్తీ - ౩అక్షః॥ తె॥ ౧కొండచరియ - ౨నీటియేనుఁగు ౩సొగటాలపాచిక.

పాత్రమ్-అ-న-సర్వపాత్రసామాన్యమ్- ౨భాజనమ్- ౩నాట్యనియుక్తస్త్రీపురుషః ౪యోగ్యః-౫ప్రవీణః- ౬రాజమంత్రీ- ౭పత్రమ్- ౮ఉభయతీరమధ్యనదీప్రదేశః-౯స్రువాది హోమపాత్రసామాన్యమ్॥ తె॥ ౧అన్నిపాత్రములును - ౨కంచము-౩నాట్యమునకు నియోగింపబడిన స్త్రీపురుషులు-౪తగినవాఁడు - ౫ప్రవీణుఁడు-౬రాజమంత్రి - ౭ఆకు-౮పటియిరుగట్టులకునడిమి ప్రదేశము- ౯స్రుక్కు- మొదలగు హోమపాత్రము.

పాత్రః-అ-పు-ధరణః-౨పాత్రసామాన్యమ్ ౩భాజనమ్॥ తె॥ ౧పెంపుడుచిలుక-౩కంచము.

పాత్రటః-అ-పు-కర్పటకః॥

పాత్రటః-అ-త్రి-కృశే॥

పాత్రటీరః-అ-పు-యుక్తవ్యాపారమంత్రీ- ౨లౌహపాత్రమ్-౩కాంస్యపాత్రమ్-౪రజతపాత్రమ్-౫సింహాణమ్- ౬పావకః ౭పింగాశః-౮వాయసః-౯కంకః॥

పాత్రపాలః-అ-పు-తులాధటః॥

పాత్రసంస్కారః-అ-పు-పురోటిః-౨భాజనశుద్ధిశ్చ॥

పాత్రపాత్-త్-౦-దేయమ్॥ తె॥ పాత్రమునందివ్వడము.

పాత్రాధీరః-అ-పు-ముక్తవ్యాపారమంత్రీ ౨లోహకాంస్యరజతాదిపాత్రమ్ - ౩పింగాణమ్-౪పావకః॥

పాత్రివః-అ-(సీ)- యజ్ఞోపకరణమ్-౨అప్రసిద్ధమ్॥ తె॥ ౧యజ్ఞోపకరణద్రవ్యము-౨అప్రసిద్ధము.

పాత్రీ-ఈ-సీ- సర్వపాత్రసామాన్యమ్- ౨భాజనమ్-౩రక్షాకర్త్రీ- ౪పానకర్త్రీ- ౫శోషికా॥ తె॥ ౨కంచము- ౩రక్షచేయునది- ౪పానముచేయునది - ౫ఎండించునది.

పాత్రీయమ్-అ-న-యజ్ఞపాత్రమ్॥

పాత్రీరః-అ-పు-యజ్ఞద్రవ్యమ్॥

పాత్రేసమితః-అ-త్రి-భోజనాదన్యత్ర యోనమిలితఃసః-భోజనేష్వేవదక్షః॥

పాత్రోపకరణమ్-అ-న-ఉపభూషణమ్॥

పాత్రిమ్-అ-న-పాపిత్రాతా॥

పాత్రితా-ఆ-సీ-పాత్రత్వమ్ - ౨విద్యాతపస్యాచారయుక్తతా॥

పాథమ్-అ-న-నవనీతమ్-౨జలమ్॥ తె॥ ౧వెన్న-౨ఉదకము.

పాథః-స్-న-జలమ్- ౨అన్నమ్ - ౩పరమాత్మా-౪చిరంతనమ్॥ తె॥ ౧ఉదకము-౨అన్నము - ౩పరమాత్మ- ౪పాతది, చాలాకాలము నాటిదన్న.

పాథః-అ-పు- నాసాపుటద్వయమ్ - ౨సూర్యః-౩అగ్నిః॥ తె॥ ౧ముక్కుగోళ్లు.

పాథిః-స్-పు-సముద్రః-౨చక్షుః॥

పాథిః-స్-న-కీలాలమ్॥

పాథేయమ్-అ-న-శంబలమ్- ౨కన్యారాశిః॥ తె॥ ౧బత్తెము.

పాథోజమ్-అ-న-కమలమ్॥

పాథోదః-అ-పు-మేఘః॥

పాథోధిః-ఇ-పు-సముద్రః॥

పాథోనిధిః-ఇ-పు-సముద్రః॥

పాద్-ద్-పు-పాదః॥

పాదమ్-అ-న-చక్రకారకః॥ తె॥ వ్యాఘ్రనఖమను గ్రంథ్యము.

పాదః-అ-పు-కిరణః-౨కర్మేంద్రియభేదః- ౩చరణః-౪పర్వతప్రత్యంతపర్వతః - ౫చతుర్థభాగః-౬బుధ్నః॥ తె॥ ౧కిరణము-౨కర్మేంద్రియభేదము-౩పాదము- ౪కొండదరిమెట్ట-౫నాలవవంతు-౬వేరు.

పాదకటకమ్-అ-న-హంసకః॥ తె॥ కాలికడియము.

పాదకటకః-అ-పు- నూపురః - ౨రవభూన్యహంసాకృతిచరణభూషణమ్॥

పాదకృచ్ఛ్రః-అ-సీ-ఏకరాత్రమేకభుక్తమేకరాత్రమయాచితమేకరాత్రముపవాసస్తత్పాదకృచ్ఛ్రాఖ్యవ్రతమ్॥ తె॥ ఒకనాటిరాత్రియొకపూటభోజనము-ఒకరాత్రియయాచితభుక్తియును- ఒకరాత్రియుపవాసముండుట.

పాదగణ్డిరః-అ-పు-శ్లీపదమ్॥

పాదగ్రహణమ్-అ-న-పాదౌస్పృష్ట్వాగోత్రనామపూర్వకనమస్కారః॥ తె॥ పాదములదాఁకిగోత్రనామపూర్వకముగాఁ బ్రవరజెప్పిమ్రొక్కుట.

పాదచత్వరః-అ-పు-ఛాగః-౨సైకతమ్- ౩పిప్పలః-౪కరకః-౫పరదోషైకప్రవక్తా॥

పాదచారీ-న్-పు-పదాతిః॥

పాదచారీ-న్-త్రి-పద్భ్యాంగమనశీలః॥

పాదజః-అ-పు-శూద్రః॥ తె॥ నాలవజాతివాఁడు.

పాదతలమచ్ఛః-అ-పు - కులవృద్ధిలక్షణమ్॥ తె॥ కులవృద్ధిచేయువానిగుఱుతు.

పాదత్రాణమ్-అ-న-పన్నద్ధీ-౨పాదుకా॥ తె॥ ౧పైజారు-౨పావుకోళ్లు.

పాదపః-అ-పు-వృక్షః-౨పాదపీఠమ్ ౩శైలః

పాదపరుహా-ఆ-సీ-వందాకః॥

పాదపా-ఆ-సీ-పాదుకా॥ తె॥ పావుకోళ్లు.

పాదపాశః-అ-పు-ఘంటికా- ౨శృంఖలాక

టకమ్॥ తె॥ ౧ఘుంట-౨గొలుసునకు వేసిన యుంగరము.

పాదపాశీ-ఈ-సీ-ఖడ్డుకా-౨శృంఖలా॥

పాదపీఠమ్-అ-న-పాదస్థాపనాసనమ్॥

పాదపీఠికా-ఆ-సీ-నాపితాదిశిల్పమ్॥

పాదపృష్ఠసచ్ఛః-అ-పు - రోగిలక్షణమ్॥ తె॥ రోగికుండుగుఱుతు.

పాదప్రక్షాళనమ్-అ-న-చరణక్షాళనమ్॥

పాదప్రధారణమ్-అ-న-పాదుకా॥

పాదప్రహారః అ-పు-పదాఘాతః॥

పాదబన్ధనమ్-అ-న-గోమహిష్యాదికమ్- ౨ చరణోద్ధానంచ॥ తె॥ ౧అవులుగేదెలు మొదలయినవి,

పాదమాతా-ఋ-సీ-చటక(స్త్రీ)॥ తె॥ ఆఁడు యూరపిచ్చుక.

పాదమూలమ్-అ-న-చరణాన్తోభాగః॥

పాదరక్షణమ్-అ-న-పాదుకా॥

పాదరజ్జుః ఉ-సీ- హస్తిపాదబంధనరజ్జుః-౨ చరణబంధనదామమాత్రంచ॥

పాదరథీ-ఈ-సీ-పాదత్రాణమ్॥ తె ॥ పైజారు

పాదరోహణః-అ-పు-వటవృక్షః॥

పాదవల్మీకమ్-అ-న-శ్లీపదరోగః॥ తె॥ పాదములు చెదలుతిన్నట్లుండెడురోగము.

పాదవికః-అ-పు-పథికః॥

పాదవిరజాః-స-సీ-పాదుకా॥

పాదశః-స-౹-పాదంపాదమ్॥ (వ్రేలు.

పాదశాఖా-ఆ-సీ- పాదాంగులీ॥ తె॥ కాలి)

పాదశైలః-అ-పు-ప్రత్యంతపర్వతః॥

పాదశోథః-అ-పు-పాదగతశోథః॥

పాదస్ఫోటః-అ-పు-విపాదికా॥ తె॥ కాళ్లుపగిలెడుకుష్ఠు.

పాదహారకః-అ-త్రి- చరణద్వారాహరణకర్తా॥

పాదాః-అ-పు- ఉత్తరపదే,నాట్యోక్తపూజ్యః-౨పూజ్యః ౩యతిసంప్రదాయభేదజ్ఞానార్థచిహ్నమ్॥

పాదాగ్రమ్-అ-న-చరణాగ్రభాగః॥

పాదాఙ్గదమ్-అ-న-తులాకోటిః॥ తె॥ పాగడము,బిరుదు,పెండేరమున్ను.

పాదాఙ్గుష్ఠాధికతర్జనీ-ఈ-సీ - వైధవ్యలక్షణమ్॥ తె॥ విధవకుండుగుఱుతు-అనగాఁ గాలిబొట్టనవ్రేలికంటె రెండవవ్రేలు పొడవుగానుండుట.

పాదాఙ్గుష్ఠికా-ఆ-సీ- పాదాంగుష్ఠభూషణమ్॥ తె॥బొబ్బిలికాయ.

పాదాత్-త్-పు-పదాతిః॥

పాదాతమ్-అ-న-పదాతిసమూహః॥ తె॥ కాలిబలము.

పాదాతః-అ-పు-పాదాతిః॥

పాదాతిః-ఇ-పు-పదాతిః॥

పాదాతికః అ-పు-పదాతిః॥

పాదారకః-అ-పు-పోలిందః॥

పాదాలిన్దః-అ-పు-నౌకా॥

పాదావర్తః-అ-పు-తులా॥ తె॥ పతముమీఁదికట్టు.

పాదావికః-అ-పు-పదాతిః॥

పాదీ-న్-పు- పాదవిశిష్టజలజంతుగణః- ౨చతుర్థాంశభాగీ॥

పాదుః-ఉ-సీ-పాదుకా- ౨ఉపానత్ ॥ తె॥ ౧పావుకోళ్లు-౨చెప్పులు.

పాదుకమ్-అ-న-పాదత్రాణమ్॥ తె॥ పైజారు

పాదుకః-అ-త్రి-గమనశీలః॥

పాదుకా-ఆ-సీ-పాదూః॥ తె॥ పావుకోళ్లు.

పాదుకాకారః-అ-పు-చర్మకారః॥

పాదుకాకృత్-త్-పు-చర్మకారః॥

పాదూః-ఊ-సీ-పాదుకా- ౨ఉపానత్ ॥ తె॥

౧పావుకోళ్లు-౨చెప్పులు.
పాదూకృత్-త్-పు-చర్మకారః॥ తె॥ గొడారువాఁడు.
పాదోదకమ్-అ న-చరణధౌతజలమ్॥
పాదోద్ధావనామికా-ఆ-సీ- దరిద్రవిధవాలతృణమ్॥
పాద్యః-అ-త్రి-పాదప్రక్షాళనార్థజలమ్॥
పాధికమ్-అ-న-శంబలమ్॥ తె॥ బత్తెము.
పానమ్-అ-న-రక్షణమ్-౨పానమ్-౩భాజనం
పానః-అ-పు-శౌండికః-౨నిశ్శ్వాసః॥
పానకః-అ-పు-ఖండశర్కరాదికృతః॥ తె॥ పానకము-
పానగోష్ఠికా-ఆ-సీ-ఆపానమ్॥ తె॥ పదిమంది కూడి మద్యపానము చేసెడిస్థలము.
పానపాత్రమ్-అ-న-చషకమ్॥ తె॥ కల్లు త్రాగేగిన్నె.
పానసీ-ఈ-సీ-కంకసీ॥ తె॥ ఆఁగాకర చెట్టు.
పానవణిక్-జ్-పు-శౌండికః॥
పానభాజనమ్-అ-న-పానపాత్రమ్॥
పానసమ్-అ-న-పనసభవమద్యమ్॥
పానసమ్-అ-త్రి-పనససంబంధి॥
పానాత్యయః-అ-పు-మదాత్యయరోగః॥
పానిలమ్-అ-న-పానపాత్రమ్॥
పానీయమ్-అ-న-జలమ్॥ తె॥ ఉదకము.
పానీయః-అ-త్రి-పేయః- ౨రక్షణీయః॥ తె॥ ౧త్రాగఁదగినది.
పానీయనకులః-అ-పు-ఉద్రః-యథా- ఉద్రస్తుజలమార్జారఃపానీయనకులోవసీ॥
పానీయపృష్ఠజః-అ-పు-కుంభీ॥
పానీయఫలమ్-అ-స-మఖాన్నమ్॥
పానీయమూలకమ్-అ-న-సోమరాజీ॥
పానీయవర్ణికా-ఆ-సీ-వాలుకా॥
పానీయవల్లీ-ఈ-సీ-సుపవీ॥ తె॥ ఆరెచెట్టు.
పానీయశాలికా-ఆ-సీ-జలావస్థానగృహమ్॥
పానీయామలకమ్-అ-న-ప్రాచీనామలకమ్॥
పానీయాలుః-ఉ-పు-కందవిశేషః॥
పానీయాశ్నా-ఆ-సీ-బల్బజా॥
పాన్థః-అ-పు-పథికః॥ తె॥ తెరువరి.
పాన్థాహితః-అ-పు-షడ్బిందుః॥ తె॥ ముండగబ్బితేలు.
పాపమ్-అ-న-దుష్కృతమ్- ౨అష్టసంజ్ఞా॥
పాపః-అ-త్రి-పాపవాన్-౨పరపీడారతః-౩నికృష్టః॥ తె॥ ౧పాపి- ౨ఒకరినిపీడించుటయందాసక్తిగలవాఁడు-౩నిందితుఁడు.
పాపకమ్-అ-న-పాపమ్॥
పాపకృత్-త్-త్రి-పాపకర్తా॥
పాపగ్రహః-అ-పు-అర్ధోనచంద్రః- ౨కుజః-౩రాహుః-౪శనిః- ౫పాపైర్యుక్తోబుధః-౬రవిః॥
పాపఘ్నః-అ-పు-తిలః॥
పాపఘ్నః-అ-త్రి-పాపనాశకః॥
పాపచేలికా-ఆ-సీ-పాఠా॥ తె॥ పాటచెట్టు.
పాపచేలీ-ఈ-సీ-పాఠా॥ తె॥ పాటచెట్టు.
పాపనాపితః-అ-పు-ధూర్తనాపితః॥
పాపపతిః-ఇ-పు-ఉపపతిః॥
పాపపురుషః-అ-పు-పాపమయాంగనరః॥
పాపముక్తః-అ-త్రి-పాపాన్ముక్తః-నిష్పాపః॥
పాపరోగః-అ-పు-మసూరీరోగః॥
పాపర్ధిః-ఇ-సీ-ఆఖేటః॥ తె॥ వేఁట.
పాపలమ్-అ-న-పరిమాణవిశేషః॥
పాపలమ్-అ-త్రి-పాపగ్రాహకః॥
పాపశమనీ-ఈ-సీ-శమీవృక్షః - ౨పాతకనాశికా చ॥
పాపహరా-ఆ-సీ - శమీవృక్షః॥ తె॥ జమ్మిచెట్టు.
పాపాత్మా-న్-పు-పాపీ॥

పాపీ-న్-పు-పాపయుక్తః॥

పాప్మా-న్-పు-పాపమ్॥ తె॥ పాపము॥

పామ-న్-న-విచర్చికా॥

పామః-అ-పు-పాపాత్మా - ౨అపానమారుతః॥ తె॥ ౧పాపాత్ముఁడు- ౨అపానవాయువు.

పామఘ్నః-అ-పు-గంధకః॥

పామఘ్నీ-ఈ-స్త్రీ-కటుకా॥

పామనః-అ-త్రి-కచ్ఛురః॥ తె॥ గజ్జిఁబట్టినవాఁడు.

పామరః-అ-పు-నీచః॥ తె॥ నీచుఁడు.

పామరః-అ-త్రి-అజ్ఞః-౨ఖర్వః॥ తె॥ ౧తెలివిలేనివాఁడు-౨పొట్టివాఁడు.

పామరోద్గారా-ఆ-స్త్రీ-గుడూచీ॥ తె॥ తిప్పతీగె.

పామా-ఆ స్త్రీ-విచర్చికా॥ తె॥ గజ్జి.

పామా న్-స్త్రీ-విచర్చికా॥ తె॥ గజ్జి.

పామారిః-ఇ-పు-గంధకః॥

పాయమ్-అ-న-జలమ్॥ తె॥ ఉదకము.

పాయముఖమ్-అ-న - బడబాగ్నిః॥ తె॥ సముద్రమునందుండుయగ్ని.

పాయమ్పాయమ్-మ్-౦-పీత్వాపీత్వా॥ తె॥ త్రాగి,త్రాగి.

పాయసః-అ-త్రి-పయోవికారః॥

పాయసః అ-పు-సరళద్రవః॥ తె॥ దేవదారుబంకతోచేసినధూపము.

పాయసః-అ-(స్త్రీ)-పరమాన్నమ్॥ తె॥ పరమాన్నము.

పాయికః-అ-పు-పదాతికః॥

పాయుః-ఉ-పు- కర్మేంద్రియవిశేషః॥ తె॥ గుదస్థానము.

పాయ్యమ్-అ-త్రి-నిందనీయమ్॥

పాయ్యమ్-అ-న- అంగుళీమానమ్ - ౨పానీయమ్-౩నింద్యమ్॥ తె॥ ౧జేన- మూరగజము మొదలయినది-౨నీళ్లు - ౩ నిందార్థమైనది.

పారమ్-అ-న-ప్రాంతః॥ తె॥ ప్రదేశము.

పారః-అ-(స్త్రీ)-పరతీరమ్॥ తె॥ అద్దరి.

పారక్-జ్-పు-సువర్ణమ్॥

పారకః-అ-త్రి-పూర్తికారకః- ౨పాలనకారకః-౩ప్రీతికారకః- ౪వ్యాయామకారకః॥

పారక్యమ్-అ-న-పరలోకహితకర్మ॥

పారగః-అ-త్రి-పారగామీ॥

పారగతః-అ-పు-జినః॥

పారగతః-అ-త్రి-పారగె॥

పారజాయికః-అ-పు-పారదారికః॥

పారటీటః-అ-పు-ప్రస్తరః॥

పారణమ్-అ-న- ఉపవాసవ్రతానంతరదివసకర్తవ్యప్రాథమికభోజనమ్॥

పారణః-అ-పు-మేఘః॥

పారణా-ఆ-స్త్రీ-ఉపోషితభుక్తిః॥ తె॥ ఉపవాసముఁజేసినవాని మరునాటి భోజనము.

పారతః-అ-పు-పారదః॥ తె॥ పాదరసము.

పారతన్త్ర్యమ్-అ-న- పరతంత్రతా-పరాధీనత్వమ్॥

పారత్రికమ్-అ-త్రి-పారలౌకికమ్॥

పారదః అ-పు-సూతః॥ తె॥ పాదరసము.

పారదణ్డకః-అ-పు-దేశవిశేషః- సతుఓఢ్రదేశైకభాగఇతికేచిత్॥

పారదారికః-అ-పు-పారయాయికః-పరదారరతః॥

పారదార్యమ్-అ-న-పరదారగమనమ్॥

పారదేశ్యః-అ-త్రి-ప్రోషితః॥

పారధేనుః-ఉ-పు-ఆయోగవః॥ తె॥ వైశ్యస్త్రీయందుశూద్రజాతుఁడు- అనగా-ఎఱుకలవాఁడు, చంచువాఁడున్ను.

పారధేనుకః-అ-పు - ఆయోగవః॥ తె॥ వైశ్య స్త్రీయందుశూద్రపురుషజాతుడు అన గావెలుకలవాఁడు-చంచువాఁడున్ను.
పారమార్థికః-అ-త్రి-పరమార్థయుక్తః - ౨ ముఖ్యమ్॥
పారమేష్ఠిః-ఇ-పు-చతుర్ముఖః॥ తె॥ నలువ.
పారమేష్ఠీ-న్-పు-చతుర్ముఖః॥ తె॥ నలువ.
పారమ్పర్యమ్-అ-న-ఆమ్నాయః-కులక్రమః ౨ పరంపరాయాంభావశ్చ॥
పారమ్పర్యోపదేశః-అ-పు-ఉపదేశపరంపరా
పారలౌకికమ్-అ-న-పరమాన్నమ్॥ తె॥ పాయసము.
పారలౌకికః-అ-త్రి-పరలోకసంబంధీ॥
పారవతః-అ-పు-కలరవపక్షీ॥ తె॥ పావురపిట్ట
పారశవః-అ-త్రి-పరశుజాతే॥
పారశవః-అ-పు - బ్రాహ్మణపురుషశూద్ర స్త్రీజాతః-౨శస్త్రమ్-౩పరాక్తికమ్-౪ అయః॥ తె॥ ౧ బ్రాహ్మణునికినిశూద్రస్త్రీ కినిపుట్టినవాఁడు - ౨బాణము- ౩ముత్తియము-౪ఉక్కు.
పారశీకః-అ-పు- పారశీకదేశాశ్వః॥ తె॥ పారశీకదేశపుగుఱ్ఱము.
పారశ్వధః-అ-పు- పరశుధరః॥ తె॥ గండ్రగొడ్డలిపట్టెడువాఁడు.
పారశ్వధికః-అ-పు- పరశుధరః॥ తె॥ గండ్రగొడ్డలిపట్టెడువాఁడు.
పారశ్వయః-అ-పు-సువర్ణమ్॥ తె॥ బంగారము.
పారసికః-అ-పు-పారసీకః॥
పారసీ-ఈ-సీ-పరస్యభాషా, పారసదేశభవ విద్యాది.
పారసీకః-అ-పు-పరసీకదేశోద్భవఘోటకః- ౨ దేశవిశేషః॥
పారసీకః-అ-త్రి-తద్దేశోద్భవే॥
పారస్త్రైణేయః-అ-పు- పరస్త్రీపుత్రః॥ తె॥ పరస్త్రీపుత్రుఁడు.
పారా-ఆ-సీ- పరంపరగా-౨వేదపఠనమ్-౩న దీవిశేషః- సాతుపారిపాత్రపర్వతోద్భవా॥ తె॥ ౧వరుస-౨వేదముజదువుట.
పారాపతః-అ-పు-పారావతః॥
పారాపారః-అ-పు-పారావారః॥
పారాయణమ్-అ-న-సాకల్యవచనమ్- ౨పారగతిః-౩అంకుశబంధనమ్-౪కార్త్స్న్యమ్ - ౫పారంసమాప్తింఅయతేగచ్ఛతి ప్రాప్నోతి పారాయణమ్ - నంద్యాదిత్వాదనః- ఆవిష్టలింగత్వాద్భిన్నలింగేన సామానాధికరణ్యేపి క్లీబమేవపారాయణమ్॥ తె॥ ౧అంతాచదవడము, అంతానునుట-౨తుదముట్టుట- ౩అంకుశముజారకుండునట్లుకట్టినత్రాఁడు-౪అంతాను.
పారాయణికః-అ-పు-పాఠకః॥
పారాయణీ-ఈ-సీ-సరస్వతీ- ౨భావనా-౩క్రతుః-౪త్విట్॥ తె॥ ౧సరస్వతీదేవి-౨భావించుట-౩యజ్ఞము- ౪కాంతి.
పారారుకః-అ-పు-ప్రస్తరః॥
పారావతః-అ- పు- మర్కటతిందుకవృక్షః- ౨కలరవపక్షీ॥ తె॥ ౧కోఁతితుమికిచెట్టు- ౨పావురాపిట్ట.
పారావతకః-అ-పు- ధాన్యవిశేషః॥ తె॥ పారావతకమనుధాన్యము.
పారావతపటీ-ఈ-సీ- కాకనాసికాలతా॥ తె॥ కాకిదొండచెట్టు.
పారావతపదీ-ఈ-సీ- పారావతాంఘ్రిః-౨కాకజంఘా॥
పారావతాఙ్ఘ్రిః-ఇ-సీ- జ్యోతిష్మతీ॥ తె॥ ఎఱ్ఱదుతీఁగె.

పారావతాఙ్ఘ్రిపిచ్ఛః-అ-పు-వఙ్గదేశీయపారావతః॥

పారావతీ-ఈ-స్త్రీ-గోపగీతమ్-౨నదీభేదః-౩లవలీఫలమ్॥

పారావారమ్-అ-న-తటద్వయమ్॥

పారావారః-అ-పు-సముద్రః॥ తె॥ మున్నీఱు

పారావారీణః-అ-త్రి-పారావారేగచ్ఛతియః॥

పారాశరమ్-అ-న-పరాశరోక్తభిక్షుసూత్రమ్॥

పారాశరః-అ-పు-వ్యాసదేవః॥

పారాశరః-అ-త్రి-పరాశరసంబంధిని॥

పారాశరకల్పికః-అ-పు-పారాశరకల్పాధ్యాయీ-౨పారాశరకల్పవేత్తా॥

పారాశరిః-ఇ-పు-వేదవ్యాసః॥

పారాశరీ-న్-పు-సన్న్యాసి॥

పారాశర్యః-అ-పు-వ్యాసః॥ తె॥ వ్యాసులు.

పారికాఙ్క్షీ-న్-పు-కృఛ్రచాంద్రాయణాదివ్రతశీలః-౨మునిః॥ తె॥ ౧చాంద్రాయణాదివ్రతశీలుఁడు-౨ఋషి.

పారిఖ్యాతీ-ఈ-స్త్రీ-పరిఖ్యాతస్యభావః-౨పరిఖ్యాతస్యకర్మ॥

పారిఖ్యాత్యమ్-అ-న-పరిఖ్యాతభావః-౨పరిఖ్యాతకర్మ.

పారజాతః-అ-పు-దేవవృక్షవిశేషః-౨పారిభద్రః॥

పారిజాతకః-అ-పు-పారిభద్రవృక్షః-౨దేవతరుభేదః॥ తె॥ ౧బాడిదపుచెట్టు.

పారిణాయ్యమ్-అ-త్రి-పరిణయలబ్ధధనమ్

పారిణాహ్యమ్-అ-త్రి-గృహోపకరణశయ్యాసనకుండకటాహాది

పారితథ్యా-ఆ-స్త్రీ-వాలపాశ్యా॥ తె॥ రాగిడిబిల్ల,సిగపువులున్ను.

పారితోషికమ్-అ-త్రి-ఆనతికరమ్-పరితోషజనకద్రవ్యమ్॥

పారీన్ద్రః-అ-పు-సింహః॥

పారిపన్థికః-అ-పు-చోరః॥

పారిపాట్యమ్-అ-న-పరిపాట్యాభావః॥

పారిపాత్రః-అ-పు-పర్వతవిశేషః-సతు,వింధ్యస్యపశ్చిమేమాలవదేశస్యసీమాపర్వతః॥

పారిపాత్రికః-అ-పు-పారిపాత్రపర్వతః॥

పారిపార్శ్వకః-అ-పు-నట్యాఃపార్శ్వస్థః॥

పారిప్లవః-అ-పు-కులాలః-౨గంధమాల్యాదిసంహాతః॥ తె॥ ౧కుమ్మరవాఁడు-౨పూలు,గంధము మొదలగునవి.

పారిప్లవః-అ-త్రి-క్వచిచ్చలనస్వభావవాన్॥ తె॥ చలించునది.

పారిప్లావ్యః-అ-పు-హంసః॥ తె॥ అంచ.

పారిభద్రః-అ-పు-పారిజః-౨దేవదారువృక్షః-౩కంటకవృక్షః-౪నింబవృక్షః॥ తె॥ ౧బాడిదపుచెట్టు - ౨దేవదారుచెట్టు - ౩మారెడుచెట్టు-౪వేపచెట్టు.

పారిభద్రకమ్-అ-న-కుష్ఠౌషధిః॥

పారిభద్రకః-అ-పు-దేవదారువృక్షః-౨పారిజాతకః॥ తె॥ ౧దేవదారువృక్షము-౨పారిజాతపుచెట్టు.

పారిభావికః-అ-పు-హస్తః॥ తె॥ చెయ్యి.

పారిభావ్యమ్-అ-న-కుష్ఠమ్॥ తె॥ చంగలికోష్టు.

పారిమాణ్డల్యమ్-అ-న-పరమాణుపరిమాణం

పారిముఖికః-అ-త్రి-పరిముఖేణతిష్ఠతియః॥

పారియాత్రః-అ-పు-పారియాత్రపర్వతః॥

పారియాత్రకః-అ-పు-పారియాత్రపర్వతః॥ తె॥ పారియాత్రకపర్వతము.

పారియాత్రికః-అ-పు-పారియాత్రః॥

పారియానికః-అ-పు-అధ్వరథః- పరిఘాతికో
పిపాతః॥
పారిరక్షకః-అ-పు-మస్కరీ-తాపసః॥
పారివర్ణమ్-అ-న-మూలకమ్॥ తె॥ ముల్లంగి.
పారిశః-అ-పు-వృక్షవిశేషః॥
పారిషత్-ద్-పు-ప్రమథః॥ తె॥ ప్రమథగణ
ము.
పారిషదః-అ-త్రి-పరిషత్సంబంధిని॥
పారిషదః-అ-పు- శివసభాస్థిత ప్రమథజాతిః
౨రాజాదిసభాస్థితధర్మజ్ఞః॥ తె॥ ౧శివస
భయందుండు ప్రమథులు - ౨రాజసభ
యందుండు న్యాయవేత్తలు.
పారిషద్యః-అ-పు-సభాస్థితధర్మజ్ఞః॥ తె॥ స
భయందుండి న్యాయమెఱుఁగువాఁడు.
పారిహారికః-అ-పు- మాలాకారః॥ తె॥ పూల
దండల మ్మెడువాఁడు.
పారిహారికః-అ-త్రి-పరిహారకర్తా॥
పారిహార్యమ్-అ-న-పరిహారత్వే॥
పారిహార్యః-అ-పు - చాటుకారః॥ తె॥ బంగా
రపుసూడిగాలు.
పారీ-న్-పు-చిత్రకః॥ తె॥ చిత్రమూలము.
పారీ-ఈ-స్త్రీ-పరివ్యాధః-౨మల్లకః -౩దోహ
నభాండమ్-౪పరాగః-౫పానపాత్రమ్-
౬హస్తిపాదరజ్జుః॥ తె॥ ౧నీటిప్రబ్బచె
ట్టు-౨మల్లదిప్ప-౩పాలుపితికెడుకుండ.
పారీక్షితః-అ-పు-పరీక్షితరాజః-జనమేజయః
పారీణః-అ-త్రి-పారగమనకర్తా॥
పారీన్ద్రః-అ-పు-సింహః- ౨అజగరసర్పః॥ తె॥
౧సింగము-౨కొండచిలువ.
పారీరణః-అ-పు-కమఠః- ౨దండః-౩పటశాట
కః॥
పారుః-ఉ-పు-వహ్నిః-౨సూర్యః॥
పారుష్యమ్-అ-న-వివాదేపరుషవచనమ్-౨ప
రుషత్వమ్-౩శక్రవనమ్॥ తె॥ ౧వివాద
మందలికఠినవాక్యము-౨కాఠిన్యము-౩ఇం
ద్రవనము.
పారుష్యః-అ-పు-గీష్పతిః॥ తె॥ బృహస్పతి.
పారేరకః-అ-పు-ఖడ్గః॥
పారేవతమ్-అ-న-రైవతవృక్షః॥ తె॥ ఈడ }
పార్ఘటమ్-అ-న-పాంశుః॥ - చెట్టు. }
పార్థః-అ-పు-అర్జునః-౨పృథివీపాలః-౩అర్జున
వృక్షః॥ తె॥ ౧ధర్మరాజుతోఁబుట్టువు.
పార్థక్యమ్-అ-న-పృథక్త్వమ్॥
పార్థవమ్-అ-న-పృథుతా॥
పార్థివమ్-అ-న-తగరపుష్పమ్॥
పార్థివః-అ-పు-సంవత్సరవిశేషః- ౨భూపా
లకః-౩తురంగః॥ తె॥ ౧అఱువదిసంవత్స
రములలో నొకటి-౨రాజు- ౩గుఱ్ఱము.
పార్థివః-అ-త్రి-భూసంబంధీ॥
పార్థివసభమ్-అ-న-పార్థివసమూహః - ౨
పార్థివశాలా॥ తె॥ ౧రాజసమూహము-
౨రాజసభ.
పార్థివీ-ఈ-స్త్రీ-తుకాక్షీరీ॥ తె॥ తవక్షీరి.
పార్పరః-అ-పు-యమః॥
పార్వణః-అ-పు-చంద్రః-౨మృగవిశేషః॥
పార్వణః-అ-(స్త్రీ)-పిండదానమ్- ౨పర్వసం
బంధీ॥ తె॥ ౧పిండప్రదానము.
పార్వతః-అ-పు-మహానింబః॥
పార్వతః-అ-త్రి-పర్వతసంబంధీ॥
పార్వతికమ్-అ-న - పర్వతసమూహః॥ తె॥
కొండలసముదాయము.
పార్వతీ-ఈ-స్త్రీ-గౌరీ- ౨సల్లకీ-౩గోపాలపు
త్రికా-౪ద్రౌపదీ-౫జీవనీ- ౬సౌరాష్ట్రి
మృత్తికా- ౭క్షుద్రపాషాణభేదా -౮
ధాతకీ-౯సైంహలీ॥ తె॥ ౧పార్వతీదేవి-
౨అందుగుచెట్టు.

పార్వతీకుమారః-అ-పు-పార్వతీపుత్రః॥

పార్వతీనన్దనః-అ-పు-షణ్ముఖః॥ తె॥ కుమారస్వామి.

పార్వతీయః-అ-పు- అక్షోటవృక్షః-౨వనపిప్పలీ-౩మద్యవాసినీ॥ తె॥ ౧కొండగోలుగుచెట్టు-౨అడవిపిప్పలి-౩ఆరెపువ్వు.

పార్వతీలోచనః-అ-పు- తాలప్రాణకలావిశేషః॥

పార్వతేయమ్-అ-న-సౌవీరాంజనమ్॥

పార్వతేయః-అ-త్రి-పర్వతజాతే॥

పార్వతేయః-అ-పు-సూర్యావర్తవృక్షః॥

పార్వరః-అ-పు-భక్తసిక్థమ్-౨కీనాశః-౩రాజయక్ష్మా-౪కదంబకేసరః-౫భస్మ॥ తె॥ ౧కాఁచివిడిచినతేనె-౨యముఁడు-౩క్షయరోగము-౪కదంబకేసరములు-౫బూడిదె.

పార్శవః-అ-పు-పర్శుధారియోద్ధా॥

పార్శ్వమ్-అ-న- పర్శూనాంపృష్ఠాస్థీనాంసమూహః॥ తె॥ వీపుయెముకలగుంపు.

పార్శ్వః-అ-త్రి-సమీపే॥

పార్శ్వః- అ- పు- నఖక్షతస్థానవిశేషముష్టితాడనస్థానవిశేషకక్షాధోభాగః-౨అంతికః॥ తె॥ ౧ప్రక్క-౨సమీపము.

పార్శ్వకః-అ-త్రి-శాఠ్యేనవిభవాన్వేషీ॥

పార్శ్వకక్షకేలికీలః- అ- పు - బాహ్యరతిచేష్టావిశేషః॥ (మౌక్తికదోషః॥)

పార్శ్వకృశః-అ-పు- పార్శ్వోన్నతత్వరూప

పార్శ్వఘట్టనమ్-అ-న-రతిబంధవిశేషః॥ తె॥ ఒకానొకరతి.

పార్శ్వతః-స-౦-పార్శ్వయోరిత్యర్థః॥ తె॥ ప్రక్కలయందనుట.

పార్శ్వతీయః-అ-త్రి-పార్శ్వసంబంధీ - ౨పార్శ్వతోభవః॥

పార్శ్వపరివర్తనమ్-అ-న-కటిదానమ్- కర్ణికాపరివృత్తిః॥

పార్శ్వభాగః-అ-పు-పక్షభాగః-హస్త్యాదేః పార్శ్వదేశః॥

పార్శ్వశూలః-అ-(సీ)- శూలరోగవిశేషః॥

పార్శ్వస్థః-అ-పు-పార్శ్వస్థితనటః॥

పార్శ్వస్థః-అ-త్రి-సమీపస్థితే॥

పార్శ్వావర్తః-అ-పు- స్త్రీసౌఖ్యలక్షణమ్॥ తె॥ ప్రక్కసుడియాఁడుదానికి సుఖపడుటకుగుఱుతు.

పార్శ్వాస్థి-ఇ-న-శరీరపార్శ్వస్థితాస్థి॥

పార్శ్వికమ్-అ-త్రి-పార్శ్వస్యేదమ్ - పార్శ్వజాతమ్॥

పార్శ్వికః-అ-పు-మాయాకారః॥ తె॥ గారిడీవాఁడు.

పార్శ్వోదరప్రియః-అ-పు-కర్కటః॥

పార్షతీ-ఈ-సీ-ద్రౌపదీ॥

పార్షదః-అ-త్రి-పారిషదః॥

పార్షద్యః-అ-త్రి-పార్షదః॥

పార్ష్ణిః-ఇ-ద్వి-గుల్ఫస్యాధోభాగః- పాదగ్రన్థ్యధరః - సతుగర్భస్థస్య మాసద్వయేనభవతి-౨సైన్యపృష్ఠమ్-౩పృష్ఠమ్-౪జిగీషా॥

పార్ష్ణిః-ఇ-పు- పశ్చాద్భాగః - ౨సైన్యపృష్ఠమ్॥

పార్ష్ణిః-ఇ-సీ-ఉన్మత్తనారీ॥ తె॥ వెఱ్ఱిపట్టిన యాఁడుది.

పార్ష్ణిగోపీ-ఈ-సీ-పార్ష్ణిత్రా॥ తె॥ పక్కలుపర్యంతము కప్పియుండెడుతోలుమోజాచెప్పులు.

పార్ష్ణిగ్రాహః-అ-పు- పృష్ఠదేశశత్రుః॥ తె॥ ముందటికిఁబోఁగా వెనుకబాధపెట్టుశత్రువు

పార్ష్ణిత్రమ్-అ-న-పశ్చాత్ రక్షకసేనా॥ తె॥ముందుండిరక్షించెడిసేన.

పార్ష్ణిత్రా-ఆ-సీ-పార్ష్ణిత్రాణమ్॥ తె॥ పిక్కలపర్యంతముండు మోజాముచ్చెలు.

పాలః-అ-త్రి-పాలకః॥

పాలః-అ-పు-దారుపతద్గ్రిహః॥ తె॥ కొయ్యతమ్మతొట్టి.

పాలకః-అ-త్రి-పాలనకర్తా॥

పాలకః-అ-పు-అశ్వాదిపాలకః-౨పరిపాలకః-౩కబంధః-౪చిత్రకవృక్షః॥ తె॥౧ గుఱ్ఱములఁగాచువాఁడు-౨ప్రభువు-౩తలలేనిమొండెము. (తరిః॥)

పాలకాప్యః-అ-పు-మునివిశేషః-౨అధస్వం

పాలకీ-ఈ-సీ-కుందురుః॥ తె॥కుందురుష్కమను గ్రంథ్యము.

పాలక్యమ్-అ-న-క్షురపత్రికా॥ తె॥పాలంకికూరచెట్టు.

పాలక్యా-ఆ-సీ-వాస్తుకలా॥ తె॥ మట్టుబచ్చలిచెట్టు.

పాలఘ్నః-అ-పు-ఛత్రాకారతృణమ్॥ తె॥గొడుగుగడ్డి.

పాలఙ్కః-అ-పు-అశ్వః-౨పక్షి-౩సల్లకీ-౪శాకభేదః॥ తె॥౧గుఱ్ఱము-౨పిట్ట.

పాలఙ్కీ-ఈ-సీ-కుందురునామగంధద్రవ్యమ్-౨శాకభేదః॥

పాలఙ్క్యమ్-అ-న-శాకభేదః॥

పాలఙ్క్యా-ఆ-సీ-కుందురుః-౨పాలంకశాకః॥

పాలనమ్-అ-న-సద్యప్రసూతాయాగోః క్షీరమ్-౨రక్షణమ్॥

పాలనా-ఆ-(పు)-పరిపాలనమ్॥ తె॥ఏలుట.

పాలాశమ్-అ-న-తమాలపత్రమ్॥

పాలాశః-అ-పు-పాలాశవర్ణః॥ తె॥పలాశవర్ణము-అనగా-ఆకుపచ్చవర్ణము.

పాలాశః-అ-త్రి-పాలాశవర్ణవాన్॥ తె॥ ఆకుపచ్చరంగుగలది.

పాలాశషణ్డః-అ-పు-మగధదేశః-౨పలాశసమూహశ్చ॥

పాలిః-ఇ-ద్వి-లతాగ్రమ్-౨అఙ్గప్రదేశః-౩సంజాతశ్మశ్రుయోషిత్-౪ప్రస్థమ్-౫యూకా-౬అంశవిశేషః-౭వారః-౮ప్రదేశాంతరమ్-౯పాత్రమ్-౧౦అస్త్రమ్-౧౧అశ్రిః॥ తె॥౧తీఁగెకొన-౨అంగప్రదేశము-౩మీసములుఁగలయాఁడుది-౪ప్రస్థము-౫పేను-౬పాలు-౭వారము-౮ప్రదేశాంతరము-౯పాత్రము-౧౦ఆయుధము-౧౧కన్నులు.

పాలిః-ఇ-పు-చిహ్నమ్॥ తె॥గుఱుతు.

పాలిః-ఇ-సీ-వృక్షాదిపఙ్క్తిః-౨కుండలినీ-౩ఆయుధధారా॥ తె॥ ౧వరుస-౩ఆయుధములయంచు.

పాలికా-ఆ-సీ-ఆళిందాదిస్తంభః-౨కుండలినీ-౩అశ్రిః-౪దధ్యాదిచ్ఛేదనీ॥ తె॥ ౧చోపాస్తంభము-౩కన్నులు-౪కవ్వము.

పాలితః-అ-పు-శాకోటవృక్షః॥ తె॥ పెద్దబేకుచెట్టు.

పాలితః-అ-త్రి-పుత్రీకృతః॥ తె॥ పెంచుకొనబడినవాఁడు.

పాలినీ-ఈ-సీ-సుషేణికా॥ తె॥ నల్లతేగడ.

పాలిన్దః-అ-పు-కుందురుకః॥

పాలిన్దితః-అ-పు-అశ్మంతకవృక్షః॥

పాలిన్దీ-ఈ-సీ-శ్యామాలతా-౨పాలింధీ-త్రివృతా॥

పాలిన్ధీ-ఈ-సీ-కృష్ణత్రివృతా॥

పాలీ-ఈ-సీ-యూకా-౨సశ్మశ్రుయోషిత్-౩శ్రేణీ-౪స్థాలీ॥

పాలేయమ్-అ-న-పారేవతవృక్షః॥ తె॥ ఈడచెట్టు.

పాల్లవా-ఆ-స్త్రీ-పల్లవప్రహరణవతీక్రీడా॥ తె॥ చివుళ్లతోఁ గొట్టుకొనుట.

పావకః అ-పు-అగ్నిః-౨రక్తచిత్రకః - ౩సదాచారః-౪భల్లాతకవృక్షః-౫విళంగమ్ ౬అగ్నిమంథవృక్షః॥ తె॥ ౧అగ్గి - ౨ఎఱ్ఱచిత్రమూలము-౩పరిశుద్ధుఁడు-౪జీడిచెట్టు-౫విళంగసారము-౬కూరగెన్నిచెట్టు

పావకవల్లభః-అ-పు-సర్జరసః॥ తె॥ అందు }
పావకారణిః-ఇ-పు-అగ్నిమంథః॥ (గుబంక }

పావకిః ఇ-పు-కార్త్తికేయః॥

పావనమ్-అ-న-ప్రాయశ్చిత్తమ్ - ౨గోమయమ్-౩జలమ్-౪రుద్రాక్షమ్-౫కుష్ఠమ్ ౬చిత్రకమ్-౭అధ్యాసః॥ తె॥ ౧ప్రాయశ్చిత్తము.

పావనః-అ-పు-సిల్హకమ్-౨వహ్నిః- ౩వ్యాసః-౪పావకః-౫పీతభృంగరాజః - ౬సిద్ధః॥ తె॥ ౧అందుగుబంకతోఁ జేసినధూపద్రవ్యము-౨అగ్ని.

పావనః-అ-త్రి-పవిత్రీకరణదక్షః॥

పావనధ్వనిః-ఇ-పు-శంఖః- ౨పవిత్రశబ్దశ్చ॥

పావనీ-ఈ-స్త్రీ-హరీతకీ-౨తులసీ-౩గౌః - ౪గంగా॥

పాశః-అ-పు-అక్షః-౨రజ్జుః- ౩ఛత్రాదిభ్యః పరోయదినిందార్థః- ౪కర్ణాత్పరోయదిసువర్ణార్థః-౫కచాత్పరోయదిసమూహార్థః-౬శస్త్రమ్॥ తె॥ ౧సోగటాలపాచిక-౨త్రాడు-౩ఛత్రములకంటెఁబరమగునపుడునిందార్థకము - ౪కర్ణములకంటెఁబరమగునపుడుబంగారు - ౫కచశబ్దమునకంటెఁబరమగునపుడుసమూహార్థము ౬బాణము.

పాశకః-అ-పు-అక్షః॥ తె॥ సోగటాలపాచిక.

పాశపాణిః-ఇ-పు-వరుణః॥

పాశవపాలనమ్-అ-న-ఘాసః॥

పాశితమ్-అ-న-మృగపక్షిధ్వనిః॥ తె॥ మృగములు, పక్షులుచేయుధ్వని.

పాశితః-అ-త్రి-పాశయుక్తః॥

పాశీ-న్-త్రి-పాశధరః॥

పాశీ-న్-పు-వరుణః-౨మహాకుంభీ-౩యమః ౪వ్యాధః॥ తె॥ ౧పెద్దగుమ్ముడుతేకుచెట్టు

పాశీకృతః-అ-త్రి-పాశబద్ధః॥

పాశుపతః-అ-పు-వకాష్ఠీలా- ౨పాశుపతమతప్రవర్తకః॥ తె॥ ౧బకపుష్పపుచెట్టు- ౨పాశుపతమతమువాఁడు.

పాశుపతవ్రతమ్-అ-న-పశుపతివ్రతవిశేషః

పాశుపతాస్త్రమ్-అ-న - పశుపతేఃశూలాస్త్రమ్॥

పాశుపాల్యమ్-అ-న - గవాశ్వాదిరక్షణమ్-౨వైశ్యవృత్తిః॥ తె॥ ౧గోవులుగుఱ్ఱములుమొదలగువానిఁగాఁపాడుట- ౨వైశ్యనివర్తనము.

పాశ్చాత్యః-అ-త్రి-అంత్యః- ౨పశ్చాద్భవః॥ తె॥ ౧చివఱిది-౨వెనుకపుట్టినది.

పాశ్చాత్యః-అ-పు-వరుణః॥ తె॥ వరుణుఁడు.

పాశ్చాత్యాకరసంభవమ్-అ-న- సాంభరీలవణమ్॥

పాశ్యా-ఆ-స్త్రీ- పాశసమూహః॥ తె॥ త్రాళ్లసముదాయము.

పాషకః-అ-పు-పాదాభరణవిశేషః॥

పాషణ్డః-అ-పు - జటాకమండలుకాషాయాదిధారకవేదబాహ్యక్షపణకాదిః॥ తె॥ జటాకమండలు కాషాయాదులనుధరించి వేదనిషిద్ధులగుక్షపణమతస్థులు.

పాషణ్డకః-అ-పు-పాషండః॥

పాషణ్డీ-న్-పు-పాషండః॥
పాషాణః-అ-పు-శిలా॥ తె॥ఱాయి.
పాషాణగర్భకః-అ-పు- అంతఃపాషాణదంభకనీలమణిదోషః॥ తె॥ నీలరత్నములోని దోషము.
పాషాణగైరికమ్-అ-న-గైరికవిశేషః॥
పాషాణదారకః-అ-పు-టంకః॥
పాషాణదారణః-అ-పు-టంకః॥
పాషాణభేదకః-అ-పు-టంకః॥ తె॥ ఱాళ్లుమలిచెడికాశవులి.
పాషాణభేదనః-అ-పు-వృక్షవిశేషః॥
పాషాణభేదీ-న్-పు-అశ్మఘ్నః॥ తె॥ పిండిబండచెట్టు.
పాషాణీ-ఈ-సీ-క్షుద్రపాషాణః- సతుపరిమాపకవిశేషః॥
పాసకః-అ-పు-అక్షః॥ తె॥సొగటాలపాచిక.
పాహాతః-అ-పు-బ్రహ్మదారువృక్షః॥
పికః-అ-పు- కోకిలః-౨కాకః-౩కోకః॥ తె॥ ౧కోయిల-౨కాకి-౩చక్రవాకము.
పికప్రియా-ఆ-సీ-మహాజంబూః॥
పికబన్ధుః-ఉ-పు-ఆమ్రవృక్షః॥
పికమదోద్భవః-అ-పు-చూతవృక్షః॥ తె॥ మామిడిచెట్టు.
పికరాగః-అ-పు-ఆమ్రవృక్షః॥
పికవల్లభః-అ-పు-ఆమ్రవృక్షః॥
పికాక్షః-అ-పు-రోచనీ॥
పికాఙ్గః-అ-పు-పక్షివిశేషః॥
పికానన్దః-అ-పు-వసంతకాలః॥
పికీ-ఈ-సీ-పిక(స్త్రీ)॥ తె॥ ఆఁడుకోయిల.
పికేక్షణా-ఆ-సీ- కోకిలాక్షః- ౨కోకిలచక్షుస్తుల్యచక్షుర్యుక్తాచ॥
పిక్కః-అ-పు-హస్తిశావకః॥ (౧ఇంగువ.
పిఙ్గమ్-అ-న-రామఠమ్-౨హరితాలమ్॥ తె}

పిఙ్గః-అ-పు- గోరోచనాదికపిలవర్ణః-౨మూషకః॥
పిఙ్గః-అ-ద్వి-బాలకః॥
పిఙ్గః-అ-త్రి-గోరోచనాదికపిలవర్ణవాన్॥
పిఙ్గకపిశా-ఆ-సీ-తైలపాయికా॥
పిఙ్గచక్షుః-స్-పు-కుంభీరః॥
పిఙ్గజటః-అ-పు-శివః.
పిఙ్గలమ్-అ-న-(హ్రీ)బేరమ్॥ తె॥కుఱువేలు.
పిఙ్గలః-అ-పు- సూర్యపార్శ్వవర్తిదేవతావిశేషః-౨సంవత్సరవిశేషః-౩గోరోచనాదికపిలవర్ణః-౪నకులః-౫అగ్నిః-౬మునివిశేషః-౭వానరః-౮రుద్రః-౯నదీవిశేషః-౧౦నిధిభేదః-౧౧స్థావరవిషవిశేషః౧౨క్షుద్రోలూకః-౧౩పింగలాచార్యకృతఛందోగ్రంథవిశేషః॥ తె॥౪ముంగిస
పిఙ్గలః-అ-త్రి-గోరోచనాదికపిలవర్ణవాన్॥
పిఙ్గలలోహమ్-అ-న-పిత్తలమ్॥
పిఙ్గలా-ఆ-సీ-యమదిగ్గజభార్యా- ౨ఉలూక(స్త్రీ)-౩సూర్యనాడీ- ౪రాజనీతిః- ౫వేశ్యా॥ తె॥౨ఆఁడుగుడ్లగూబ-౩ముక్కుకుడిరంధ్రము-౪పెలునిత్తడి.
పిఙ్గలికా-ఆ-సీ-బలాకా॥
పిఙ్గసారః-అ-పు-హరితాలమ్॥
పిఙ్గస్ఫటికః-అ-పు-గోమేదమణిః॥
పిఙ్గా-ఆ-సీ-హరి(ద్రా)-౨ఉమా-౩గోరోచనం-౪హింగు-౫వంశరోచనా-౬నాలికా॥ తె॥౧పసపు-౨పార్వతి-౩గోరోచనము
పిఙ్గాక్షః-అ-పు-శివః॥
పిఙ్గాక్షీ-ఈ-సీ-అపుత్రవతీలక్షణమ్॥
పిఙ్గాశమ్-అ-న-జాత్యకాంచనమ్॥ తె॥బంగారులోని భేదము.
పిఙ్గాశః-అ-పు- మత్స్యవిశేషః-౨పల్లీపతిః॥ తె॥౧ఒకానొకచేప-౨పల్లెలకేలిక

పిఙ్గాశీ-ఈ-సీ-నీలికా॥ తె॥నీలిచెట్టు.

పిఙ్గాస్యః-అ-పు-పింగాశమత్స్యః॥

పిఙ్గీ-ఈ-సీ-శమీవృక్షః॥

పిఙ్గేక్షణః-అ-పు-శివః॥

పిచణ్డః-అ-పు- కుక్షిః-౨శయ్యా-౩పశోరవయవః-౪వత్సః॥ తె॥ ౧కడుపు-౨పడక-౩పశువులయంగము-౪ఱొమ్ము.

పిచణ్డిలః-అ-త్రి-తుందిలః॥ తె॥బొజ్జగలవాడు

పిచవ్యః-అ-పు-కార్పాసః॥

పిచిణ్డః-అ-పు-ఉదరమ్-౨పశోరవయవః॥

పిచిణ్డికా-ఆ-సీ-పిండికా॥

పిచిణ్డిలః-అ-పు-బృహదుదరయుక్తః॥

పిచుః-ఉ-పు-తూలమ్-౨అసురావిశేషః-౩కుష్ఠరోగః-౪భైరవాస్యభేదః॥ తె॥౧దూది.

పిచుకః-అ-పు-ఇంగుదీవృక్షః-౨శ్రీహస్తినీ॥ తె॥౧గారచెట్టు-౨గురుగుచెట్టు.

పిచుతూలమ్-అ-న-తూలః॥

పిచుమన్దః-అ-పు-నింబవృక్షః॥ తె॥ వేంపచెట్టు.

పిచుమర్దః-అ-పు-నింబవృక్షః॥ తె॥ వేంపచెట్టు.

పిచులః-అ-పు-ఝాబుకః-౨తూలమ్-౩పింజలమ్-౪జలవాయసః॥ తె॥౧సన్నపాకులప్రక్కెచెట్టు-౨దూది-౩పింజలవర్ణము-౪నీటికాకి.

పిచ్చటమ్-అ-న-వంగమ్-౨సీసమ్॥ తె॥ ౧తగరము-౨సీసము.

పిచ్చటః-అ-పు-నేత్రరోగః॥ తె॥కంటిరోగము

పిచ్ఛమ్-అ-న-శివత్రిశూలమ్-౨అధరాధోదేశః-౩మయూరపుచ్ఛమ్॥ తె॥ ౧శివుని త్రిశూలము-౨క్రింది పెదవిక్రిందిపల్లము.

పిచ్ఛః-అ-పు-లాంగూలమ్॥

పిచ్ఛబాణః-అ-పు-శ్యేనపక్షీ॥

పిచ్ఛలదలా-ఆ-సీ-బదరీవృక్షః॥

పిచ్ఛా-ఆ-సీ-శాల్మలీవేష్టా-౨అశ్వపాదరోగః-౩తుండమ్-౪పూగః-౫ఘటా-౬కోశః-౭మోచా-౮భక్తసంభూతమండమ్-౯పఙ్క్తిః-౧౦చోలికా-౧౧ఫణిలాలా॥ తె॥ ౧బూరుగుబంక-౨గుఱ్ఱపుకాలిరోగము-౩తుండము.

పిచ్ఛితికా-ఆ-సీ-శింశపా॥

పిచ్ఛిలః-అ-పు-శ్లేష్మాతకవృక్షః॥ తె॥ విరిగిచెట్టు.

పిచ్ఛిలః-అ-ద్వ-బింబచ్ఛదా॥ తె॥ ఇరుగుడు చెట్టు.

పిచ్ఛిలః అ-త్రి-విజిలః-౨భక్తమండయుక్తమ్-౩సరసవ్యంజనాది-౪సూపాది-౫స్నిగ్ధసూపాది-౬మండయుక్తభక్తమ్-౭జలయుక్తవ్యంజనమ్॥ తె॥ ౧సారము పుత్తిల్లెడిది.

పిచ్ఛిలకః-అ-పు-ధన్వనవృక్షః॥

పిచ్ఛిలచ్ఛదా-ఆ-సీ-ఉపోదకీ॥

పిచ్ఛిలత్వక్-చ్-పు-నాగరంగవృక్షః-౨ధన్వనవృక్షః॥

పిచ్ఛిలసారః-అ-పు-మోచరసః॥

పిచ్ఛిలా-ఆ-సీ-శాల్మలీవృక్షః-౨చీరికాలతా-౩శూలపత్రీతృణమ్-౪శింశపా-౫సింధుభేదః-౬కోకిలాక్షః-౭వృశ్చికాక్షుపః-౮అతసీ-౯కచ్వీ॥ తె॥ ౧బూరుగుచెట్టు-౩త్రిశూలిగడ్డి.

పిఞ్ఛమ్-అ-న-విష్ణ్వవతంసః-౨మయూరబర్హమ్-౩ఖగచ్ఛదః॥ తె॥ ౧విష్ణుశిరోభూషణము-౨నెమలిపురి-౩పక్షిఱెక్క.

పిఞ్జః-అ-త్రి-వ్యాకులః॥ తె॥వ్యసనపడుట.

పిఞ్జః-అ-పు-మారణమ్-౨కర్పూరభేదః॥ తె॥ ౧చంపడము.

పిఞ్జటః-అ-పు-నేత్రమలమ్-

పిఞ్జనమ్-అ-న-కార్పాసస్ఫోటనధనుః॥

పిఞ్జరమ్-అ-న-హరితాలకమ్ - ౨హేమ- ౩ నాగకేసరమ్ - ౪పక్ష్యాదిబంధనగృహమ్-౫కాయాస్థిబృందమ్॥ తె॥ ౧హరిదళము-౨బంగారము.

పిఞ్జరః-అ-పు-రక్తాధికపీతవర్ణః-౨వ్యాకులః-౩హయవిశేషః-౪తామ్రమ్-౫పీతః॥ తె॥ ౧ఎఱుపధికముగాఁగలపచ్చరంగు-౨కలత-౩ఒకానొకగుఱ్ఱము-౪రాగి-౫పచ్చన.

పిఞ్జరః-అ-త్రి-రక్తాధికపీతవర్ణవాన్-౨వ్యాకులసేనాదిః-౩ధూళివ్యాప్తః॥ తె॥ ౧ఎఱుపధికముగాఁగలపచ్చరంగుగలది-౨కలతజారిన దండు మొదలైనది-౩ధూళిచే వ్యాప్తమైనది.

పిఞ్జరకమ్-అ-న-హరితాలకమ్॥

పిఞ్జలమ్-అ-న-హరిద్రాభమ్॥ తె॥ పచ్చనికాంతిఁగలది.

పిఞ్జలః-అ-పు-కుశపుత్రః॥ తె॥ కుశునికొమరుఁడు.

పిఞ్జలీ-ఈ-సీ-కుశాంతరవేష్టితప్రాదేశమాత్రసాగ్రకుశపత్రద్వయమ్॥

పిఞ్జా-ఆ-సీ-తూలమ్-౨హరిద్రా-౩హింసా॥ తె॥ ౧దూది-౨పసపు.

పిఞ్జానమ్-అ-న-స్వర్ణమ్॥

పిఞ్జికా-ఆ-సీ-తూలనాళికా॥

పిఞ్జూలమ్-అ-న-వర్తికా॥

పిఞ్జూలా-ఆ-సీ-బద్ధదర్భజాలమ్॥ తె॥ దర్భకట్ట

పిఞ్జూషః-అ-పు-తోక్మః॥ తె॥ గులిబి.

పిఞ్జటః-అ-పు-నేత్రమలమ్॥

పిఞ్జోలా-ఆ-సీ-పత్రకాహలా-పత్రశబ్దః॥

పిటమ్-అ-న-చాలః॥

పిటః-అ-పు-పేటః॥

పిటకమ్ అ-న- విస్ఫోటః॥ తె॥ చమటకాయ.

పిటకః-అ-త్రి-విస్ఫోటః॥

పిటకః-అ-పు-మంజూషా॥ తె॥ పెట్టె.

పిటఙ్కాశః-అ-పు-పర్వతోర్మిమత్స్యః॥

పిటఙ్కోకీ-ఈ-సీ-ఇంద్రవారుణీ॥

పిటఙ్గః-అ-పు-మహైర్వారుః॥ తె॥ పెద్ద దోస.

పిటాకః-అ-పు-మునివిశేషః॥

పిట్టకమ్-అ-న-దంతకిట్టకమ్॥

పిఠః-అ-పు-అష్టాదశసంజ్ఞా॥

పిఠరమ్-అ-న-ముస్తా-౨మంథానదండః॥

పిఠరః-అ-పు-కుంభః-౨శరః-౩వేషః॥ తె॥ ౧కుండ-౨బాణము-౩వేషము.

పిఠరీ-ఈ-సీ-అల్పకుంభః॥ తె॥ చిన్నకుండ.

పిడకః-అ-పు-స్ఫోటకః॥

పిడకా-ఆ-సీ-స్ఫోటకవిశేషః॥

పిడాళుకః-అ-పు-కరుణారసః॥ తె॥ దయారసము.

పిణ్డమ్-అ-న-నవనీతమ్-౨అయః-౩గర్భస్థపిండమ్-౪ఆజీవనమ్-౫జపాపుష్పమ్-౬గజకుంభః-౭సిల్హకమ్-౮ఆలాబూభేదః ౯ఖర్జూరీభేదః-౧౦సాంద్రమ్-౧౧బలమ్-౧౨గృహాంశః॥ తె॥ ౧వెన్న-౨ఇనుము-౩కడుపులోనిపిండము-౪కడుపుకూటికిఁజేరుట-౫దాసనపువ్వు-౬ఏనుఁగు కుంభస్థలము-౭తగరము-౮ఆనుగుచెట్టు-౯ఖర్జూరవిశేషము-౧౦దట్టము-౧౧బలము-౧౨ఇంటియంశము.

పిణ్డః-అ-పు-తిలకవృక్షః-౨బోలమ్-౩కబలః-౪నివాపః-౫గోలః-౬బలమ్-౭సాంద్రమ్-౮దేహైకదేశః-౯అగారైకదేశః-౧౦దేహమాత్రమ్-౧౧సిహ్లకః-౧౨ఓఢ్రపుష్పమ్-౧౩బృందమ్-౧౪గజకుంభః

౧౫మదనవృక్షః॥ తె॥ ౨బాలింతబోలు-౩పిడచ-౪పిత్రర్థపిండాదికము-౫ముద్దగుండ్రసిదిన్ని.

పిణ్డః-అ-(సీ)-శరీరమ్॥ తె॥ఒడలు.

పిణ్డః-అ-ద్వి-సమూహః॥ తె॥సముదాయము,

పిణ్డకమ్-అ-న-హరితాలకమ్-౨బోలమ్-౩పిండమూలమ్॥ తె॥ ౧హరిదలము.

పిణ్డకః-అ-పు-సిహలమ్-౨పిశాచః-౩పిండాలుః॥ తె॥ ౧అందుగుబంకతో జేసినధూపద్రవ్యము.

పిణ్డకన్దః-అ-పు-పిండాలుః॥

పిణ్డఖర్జూరః-అ-పు-స్వనామఖ్యాతఖర్జూరః॥

పిణ్డఖర్జూరీ-ఈ-సీ-అచ్ఛపిండా॥ తె॥ ముద్దఖర్జూరము.

పిణ్డగోసః-అ-పు-గంధరసః॥

పిణ్డతైలకః-అ-పు-తురుష్కః॥

పిణ్డదః-అ-పు-పిణ్డదానకర్తా॥

పిణ్డపదమ్ అ-న-అంకవిశేషః॥

పిణ్డపాదః-అ-పు-హస్తీ॥

పిణ్డపిణ్యాకః-అ-పు-తురుష్కమ్॥ తె॥ తురుష్కమను గ్రంథ్యము.

పిణ్డపుష్పమ్-అ-న-అశోకవృక్షః-౨జపావృక్షః-౩కుశేశయమ్॥ తె॥ ౧అశోకపుచెట్టు-౨దాసనచెట్టు-౩కమలము.

పిణ్డపుష్పకః-అ-పు-వాస్తూకమ్॥

పిణ్డఫలా-ఆ-సీ-కటుతుంబీలతా॥ తె॥ చేందానుగుచెట్టు

పిణ్డబీజకః-అ-పు-కర్ణికారవృక్షః॥

పిణ్డముస్తా-ఆ-సీ-నాగరముస్తా॥

పిణ్డమూలమ్-అ-న-గర్జరమ్-౨మూలకభేదః॥

పిణ్డరోపణమ్-అ-న-నాగరంగవృక్షః॥ తె॥ నారంజిచెట్టు.

పిణ్డలః అ-పు-సేతుః॥

పిణ్డసః-అ-పు-భిక్షాశీ-భిక్షోపజీవీ॥

పిణ్డా-ఆ-సీ-హరిద్రా-౨పిండాయసమ్-౩కస్తూరీభేదః-౪వంశపత్రీ॥ తె॥౧పసపు.

పిణ్డాతః-అ-పు-సిహ్లకః॥

పిణ్డాభ్రమ్-అ-న-ఘనోపలః॥

పిణ్డాయసమ్-అ-న-తీక్ష్ణాయసమ్॥

పిణ్డారమ్-అ-న ఫలశాకవిశేషః॥

పిణ్డారః-అ-పు-క్షపణకః-౨గోపః-౩మహిషీరక్షకః-౪ద్రుమభేదః-౫వికంకతవృక్షః॥

పిణ్డాలమ్-అ-న-హరితాలకమ్॥ తె॥ హరిదలము.

పిణ్డాలుః ఉ-పు-ఫలశః॥ తె॥చారకంద.

పిణ్డాలుకమ్-అ-న-ఆలువిశేషః॥

పిణ్డాహ్వా-ఆ-సీ-నాడీహింగు॥

పిణ్డిః-ఇ-సీ-పిండికా॥

పిణ్డికా-ఆ-సీ-రథాంగమధ్యరంధ్రమ్-౨జంఘామాంసమ్॥ తె॥ ౧బండినడిమికన్ను-౨తొడలయొక్క మాంసము.

పిణ్డితమ్-అ-న-గణితమ్-౨సాంద్రమ్-౩సిహ్లకమ్॥

పిణ్డితః-అ-పు-తురుష్కః॥

పిణ్డిలః-అ-పు-సేతుః-౨గణకః॥

పిణ్డిలా-ఆ-సీ-గోడుంబా॥

పిణ్డీ-న్-పు-పిండీతకః॥ తె॥ మ్రంగచెట్టు.

పిణ్డీ-ఈ-సీ-సమూహః-౨పిండీతగరః-౩అలాబూః-౪ఖర్జూరవిశేషః-౫జ్ఞాననిరూపణార్థకోపన్యాసః-౬పిండికా-౭పిండమ్॥ తె॥౧సముదాయము.

పిణ్డీతకః-అ-పు-మదనవృక్షః-౨తగరః-౩ఫణిజ్జకః॥ తె॥౧మ్రంగచెట్టు-౨గ్రంథితగరపుచెట్టు-౩మరువము.

పిణ్డీతగరః-అ-పు-తగరవిశేషః॥

పిణ్డీతగరకః-అ-పు-తగరమ్॥

పిణ్డీతరుః-ఉ-పు-పుత్రజీవః॥ తె॥ పుత్రజీవి చెట్టు.
పిణ్డీపుష్పః-అ-పు-అశోకవృక్షః॥
పిణ్డీరః-అ-పు-దాడిమవృక్షః-౨హిండీరః॥
పిణ్డీరః-అ-త్రి-నీరసే॥
పిణ్డీశూరః-అ-పు-స్వగేహమాత్రేవసన్ పరద్వేషీ॥
పిణ్డోలిః-ఇ-సీ-భుక్తసముజ్ఝితః॥
పిణ్యా-ఆ-సీ-జ్యోతిష్మతీ॥
పిణ్యాకః-అ-(సీ)-పలికా-౨శ్రీవాసః-౩కిణ్వమ్-౪సింధకమ్-౫కుంకుమమ్-౬హింగు తె॥ ౧ తెలికపిండి-౨దేవదారుబంక - ౩ మద్యసారహేతునానా ద్రవ్యజాతము-౪మైనము-౫కుంకుమము-౬ఇంగువు.
పితరః-ఋ-పు-పితృవంశ్యాః॥ తె॥ తండ్రి మొదలయినవారు.
పితరౌ-ఋ-పు-జననీజనకౌ॥
పితా-ఋ-పు-జనకః॥
పితామహః-అ-పు-చతుర్ముఖః - ౨పితృపితా-౩జనకః-౪ఫాలలోచనః-౫విష్ణుః॥ తె॥ ౧ నలువ-౨తండ్రితండ్రి-౩తండ్రి-౪శివుడు-౫విష్ణువు.
పితామహో-ఆ-సీ-గోధేనుః॥
పితామహీ-ఈ-సీ-పితామహపత్నీ॥
పితృకమ్-అ-త్రి-పితృసంబంధి॥
పితృకాననమ్-అ-న-శ్మశానమ్॥
పితృగృహమ్-అ-న-శ్మశానమ్- ౨పితృవేశ్మ॥
పితృతర్పణమ్-అ-న-పితృతీర్థమ్-తత్తుతర్జన్యంగుష్ఠయోర్మధ్యమ్-౨నివాపః-౩తిలః- ౪ పితృతీర్థేనపితృద్దేశ్యకజలదానమ్ - ౫పితౄణాంతృప్తిమాత్రంచ॥
పితృతిథిః-ఇ-పు-అమావాస్యా॥ తె॥ అమవస.
పితృతీర్థమ్-అ-న-గయా-౨తర్జన్యంగుష్ఠయోర్మధ్యమ్ - ౩అంతరాంగుష్ఠదేశిన్యోః పితౄణాంతీర్థముత్తమమ్॥
పితృదానమ్-అ-న - పిత్రాద్యుద్దేశేనాన్నవస్త్రాదిదానమ్॥
పితృదానకమ్-అ-న-పితృద్దేశ్యకదానమ్॥
పితృదేవతా-ఆ-సీ-మఘానక్షత్రమ్॥ తె॥ మఘానక్షత్రము.
పితృపతిః-ఇ-పు-యమః॥ తె॥ జముఁడు.
పితృపితా-ఋ-పు-పితామహః॥
పితృప్రసూః-ఊ-సీ-సాయంకాలః - ౨ప్రాతఃకాలః-౩పితామహీచ॥
పితృప్రియః-అ-పు-భృంగరాజః॥
పితృబన్ధుః-ఉ-పు-పితామహభగినీపుత్రః-౨పితామహీభగినీపుత్రః - ౩పితుర్మాతులపుత్రః॥
పితృబాన్ధవః-అ-పు-పితృబంధుః॥
పితృభోజనమ్-అ-న-పితౄణాంభక్షణే॥
పితృభోజనః-అ-పు-మాషః॥
పితృభ్రాతా-ఋ-పు-పితృవ్యః॥
పితృయజ్ఞః-అ-పు-పితృతర్పణమ్॥
పితృలోకః-అ-పు-పితౄణాంభువనమ్॥
పితృవనమ్-అ-న-శ్మశానమ్॥
పితృవనేచరః-అ-పు-శివః॥ తె॥ హరుఁడు.
పితృవసతిః-ఇ-సీ-శవశయనస్థానమ్॥
పితృవ్యః-అ-పు-పితృభ్రాతా॥ తె॥ పినతండ్రి పెద్దతండ్రి.
పితృష్వసా-ఋ-సీ-పితుర్భగినీ॥
పితృష్వస్రీయః-అ-త్రి పితృష్వసురపత్యమ్-పితృభాగినేయః॥
పితృసన్నిభః-అ-పు-పితృతుల్యః॥
పితృసూః-ఊ-సీ-సంధ్యా॥
పిత్తమ్-అ-న-మాయుః॥ తె॥ పైత్యము.
పిత్తఘ్నీ-ఈ-సీ-గుడూచీ॥ తె॥ తిప్పతీఁగె.

పిత్తజ్వరః-అ-పు-పైత్తికజ్వరః॥
పిత్తద్రావీ-న్-పు-మధురజంబీరవృక్షః॥ తె॥ తియ్యనిమ్మచెట్టు.
పిత్తరక్తమ్-అ-న-రోగవిశేషః॥
పిత్తలమ్-అ-త్రి-పిత్తయుక్తె॥
పిత్తలమ్-అ-న-రీతిః-౨తైజసద్రవ్యమ్-౩పిత్తసంయుతమ్॥ తె॥ ౧ఇత్తడి-౨తేజోద్రవ్యము-౩పిత్తముతోఁగూడినది.
పిత్తలః-అ-పు-తోయపిప్పలీ॥ తె॥ నీటిపిప్పళ్లు-
పిత్తలా-ఆ-సీ-తోయపిప్పలీ॥ తె॥ నీటిపిప్పళ్లు.
పిత్తారిః-ఇ-పు-పర్పటః-౨లాక్షా-౩బర్బరమ్
పిత్ర్యమ్-అ-న-రజతమ్-౨పితృసంబంధి॥ తె॥ ౧వెండి-౨తండ్రిది.
పిత్ర్యమ్-అ-త్రి-పితృసంబంధిని॥
పిత్ర్యః-అ-పు-జ్యేష్ఠభ్రాతా-౨మాషః॥
పిత్ర్యా-ఆ-సీ-మఘానక్షత్రమ్-౨పౌర్ణమాసీ
పిత్సన్-త్-పు-విహంగః-౨పతనేచ్ఛుః-౩నేతా॥ తె॥ ౧పక్షి.
పిత్సన్-త్-త్రి-ప్రతిపన్నే-౨పతనేచ్ఛౌచ॥
పిత్సలమ్-అ-న-పంథాః॥
పిధానమ్-అ-న-ఆచ్ఛాదనమ్-౨గజాచ్ఛాదనపటః-౩శరావః॥ తె॥ ౨పనుఁగుమీఁదిబురకా-౩మూకుడు.
పినద్ధః-అ-త్రి-శరీరబద్ధకవచః॥
పినాకః-అ-(సీ)-శివధనుః-౨త్రిశూలమ్-౩పాంసువర్షమ్॥
పినాకాభ్రకమ్-అ-న-అభ్రకవిశేషః॥ తె॥ ఒకానొకఅభ్రకము.
పినాకినీ-ఈ-సీ-వీణావిశేషః-౨నదీవిశేషః॥
పినాకీ-న్-పు-శివః-౨ఏకాదశరుద్రవిశేషః॥
పిన్యాసమ్-అ-న-హింగు॥
పిపతిపన్-త్-త్రి-పతనేచ్ఛుః॥
పిపతిషన్-త్-పు-విహంగమః॥
పిపతిషుః-ఉ-పు-పక్షీ॥
పిపాసా-ఆ-సీ-తృష్ణా॥ తె॥ దప్పి.
పిపాసితః-అ-త్రి-పిపాసాయుక్తః॥
పిపాసుః-ఉ-త్రి-తృషితః॥ తె॥ దప్పిగొన్నవాఁడు.
పిపీతకః-అ-పు-బ్రాహ్మణవిశేషః॥
పిపీతకీ-ఈ-సీ-వైశాఖశుక్లద్వాదశీ॥
పిపీలకః-అ-పు-పీలకః॥
పిపీలికమధ్యా-ఆ-సీ-అగ్నిబ్రాహ్మీచ్ఛందసో ద్యాన్యవాక్షరపాదమధ్యత్రిపాదీమంత్రః॥
పిపీలికా-అ-ద్వ-లూతా॥ తె॥ చీమ.
పిపీలీ-ఈ-సీ-పిపీలికా॥ తె॥ చీమ.
పిప్పకా-ఆ-సీ-ఖంజరీటీ॥ తె॥ ఆఁడుఉవ్వపిట్ట.
పిప్పటా-ఆ-సీ-ఖాద్యద్రవ్యవిశేషః॥
పిప్పలమ్-అ-న-వస్త్రచ్ఛేదభేదః-౨జలమ్॥ తె॥ ౧గుడ్డ-౨జలము.
పిప్పలః-అ-పు-అశ్వత్థవృక్షః-౨నిరంగులపక్షివిశేషః॥ తె॥ ౧రావిచెట్టు-౨బాతు.
పిప్పలకమ్-అ-న-స్తనవృంతమ్-౨సీవనసూత్రమ్॥
పిప్పలా-ఆ-సీ-ఊషణా॥ తె॥ పిప్పలిచెట్టు.
పిప్పలాదః-అ-పు-ఋషివిశేషః-౨సూర్యకిరణః॥
పిప్పలాశనః-అ-పు-గజః॥ తె॥ పసుఁగు.
పిప్పలిః-ఇ-పు-అశ్వత్థవృక్షః॥ తె॥ రావిచెట్టు.
పిప్పలికమ్-అ-న-స్తనవృంతమ్-౨సీవనసూత్రమ్॥ తె॥ ౧చన్నులవట్రువ-౨కుట్టుచున్నదారము.
పిప్పలికా-ఆ-సీ-అశ్వత్థికా॥ తె॥ కండ్లరావిచెట్టు.
పిప్పలీ-ఈ-సీ-ఊషణా-౨గజకర్ణమూలమ్॥ తె॥ ౧పిప్పలిచెట్టు.

పిప్పలీకా-ఆ-సీ-అశ్వత్థీవృక్షః॥ (పిదుంప-
పిప్పలీమూలమ్-అ-న-గ్రంథికమ్॥ తె॥పిప్ప)
పిప్పికా-ఆ-సీ-దంతమలమ్॥
పిప్లుః-ఉ-పు - దేహస్థకృష్ణవర్ణచిహ్నమ్॥ తె॥ పుట్టుమచ్చ.
పియాలః-అ-పు-వృక్షవిశేషః॥
పిలుకః-అ-పు-పీలువృక్షః॥
పిలుపర్ణీ-ఈ-సీ-మోరటా॥
పిల్లః అ-త్రి-క్లిన్నాక్షః - ౨క్లిన్ననేత్రే-క్లీ॥ తె॥౧పుశికట్టెడుకండ్లు.
పిల్లకా-ఆ-సీ-హస్తినీ॥
పిల్లాకః-అ-పు-పక్షిశిశుః॥ తె॥పిట్టపిల్ల.
పిశఙ్గః-అ-పు-గోరోచనాదికపిలవర్ణః॥
పిశఙ్గః-అ-త్రి- గోరోచనాదికపిలవర్ణవాన్॥
పిశఙ్గీ-ఈ-సీ-గోరోచనాదికపిలవర్ణవతీ॥
పిశాచః-అ-పు-బేతాలాదిపిశాచజాతిః --౨మార్జాలః-౩ప్రేతః॥
పిశాచకః-అ-పు - గురునాథాదిశివసహచరభూతాని॥
పిశాచకీ-న్-పు-కుబేరః॥
పిశాచకీ-న్-త్రి-గ్రహిలః॥ తె॥ పిచాచముపట్టినవాఁడు.
పిశాచద్రుః-ఉ-పు-శాఖోటవృక్షః॥
పిశాచవృక్షః-అ-పు-శాఖోటవృక్షః॥
పిశాచసభమ్-అ-న- పిశాచసమూహః-౨పిశాచశాలా॥
పిశాచా-ఆ-సీ-భూతజటా॥ తె॥జటామాంసి.
పిశాచికా-ఆ-సీ-కూపనిష్ఠభేక(స్త్రీ)॥ తె॥నూతిలోనియాఁడుకప్ప.
పిశాచీ-ఈ-సీ-మాషపర్ణీ - ౨పిశాచికా-(స్త్రీ) పిశాచీ-౩గంధమాంసీ॥ తె॥ ౧కాఋుమినపచెట్టు.
పిశితమ్-అ-న-మాంసమ్॥ తె॥నంజుడు.

పిశితా-ఆ-సీ-భూతజటా॥ తె॥ జటామాంసి.
పిశితాశీ-న్-పు-శాష్కులః- మాంసభక్షకః॥
పిశీ-ఈ-సీ-జటామాంసీ॥
పిశునమ్-అ-న-కుంకుమమ్॥ తె॥ కుంకుమము.
పిశునః-అ-పు-కపివక్త్రః-౨నారదః-౩కాకః॥
పిశునః-అ-త్రి-సూచకః-౨ఖలః॥ తె॥ ౧కొండెగాఁడు-౨నీచుఁడు.
పిశునా-ఆ-సీ-స్పృక్కా - ౨తస్కరీ॥ తె॥౧స్పృక్క-యనెడుగ్రంథ్యము- ౨కొండబెండచెట్టు.
పిష్టమ్-అ-న-సీసకమ్-౨పిష్టకః॥
పిష్టమ్-అ-త్రి-చూర్ణీకృతే॥
పిష్టకమ్-అ-న-తిలచూర్ణమ్॥
పిష్టకః-అ-పు-అపూపసామాన్యమ్- ౨నేత్రరోగః॥ తె॥౧పిండివంటలు - ౨కంటిరోగము.
పిష్టచక్రకః-అ-పు-నాభికమ్॥ తె॥గారె.
పిష్టపమ్-అ-(సీ)-భువనమ్॥
పిష్టపచనమ్-అ-న-పిష్టపాకపాత్రమ్॥
పిష్టపాకభృత్-త్-న- పిష్టపాకపాత్రమ్
పిష్టపూరః-అ-పు-వటకః-౨పిష్టకవిశేషః॥
పిష్టవర్తిః-ఇ-పు - ముద్గమసూరాదిపిష్టమ్॥
పిష్టసౌరభమ్-అ-న-చందనమ్॥
పిష్టాతః-అ-పు-పటవాసకః- ౨కర్పూరకుంకుమమిశ్రచందనచూర్ణః॥ తె॥ ౧బుక్క--౨బుక్కాలోభేదము.
పిష్టికమ్-అ-న-తండులోద్భవతవక్షీరమ్॥
పిష్టికా-ఆ-సీ-పిష్టద్విదళః॥
పిష్టోడీ-ఈ-సీ-శ్వేతామ్లిః॥
పిహితమ్-అ-న-అలంకారవిశేషః - ౨పద్మక్రియావిశేషః॥ తె॥ ౧ఒకానొకయలంకారము-౨కనుఱెప్పమూయడము.
పిహితమ్-అ-త్రి-ఆచ్ఛాదితమ్॥

పిచమ్-అ-న-అధరాధోభాగః॥ తె॥ క్రిందిపెదవిక్రిందిపల్లము.
పీఠమ్-అ-న-విష్టరః॥ తె॥పీట.
పీఠకేళిః-ఇ-పు-పీఠమర్దనాయకః॥
పీఠమర్దః-అ-పు-అనుకూలనాయకనర్మసచివః॥
పీఠసర్పి-న్-త్రి-ఖంజః॥
పీఠితః-అ-త్రి-కుఠారాదికృత్తశాఖాదిః॥
పీఠీ-ఈ-సీ-మహాపీఠః॥ తె॥ఉత్కృష్టమయినపీఠము.
పీడః-అ-ద్వ-కష్టమ్॥ తె॥కష్టము-బాధ-వ్యథ.
పీడః-అ-త్రి-సమర్థః॥ తె॥సమర్థుఁడు.
పీడనమ్-అ-న-అవమర్దః॥ తె॥ పీడ బెట్టడము.
పీడా-ఆ-సీ-అవమర్దః-౨సరళవృక్షః-౩శిరోమాల్యమ్-౪కరుణా॥ తె॥౧పీడపెట్టడము
పీడితమ్-అ-న-ఆలింగనవిశేషః-౨చుంబనవిశేషః-౩రతిబంధవిశేషః॥
పీడితః-అ-త్రి-బాధితః-౨యంత్రితః॥
పీతమ్-అ-న-పానమ్-౨హరితాలమ్॥
పీతః-అ-త్రి-పీతవర్ణవాన్-౨పీతః॥ తె॥-౨త్రాగబడ్డది.
పీతః-అ-పు-పీతవర్ణః-౨వైశ్యవర్ణః-౩కుసుంభః-౪అంకోఠః-౫శాఖోటః-౬పుష్పరాగః॥
పీతకమ్-అ-న-హరితాలకమ్-౨కుంకుమమ్-౩అగురు-౪పద్మకాష్ఠమ్-౫రీతిః-౬మాక్షికమ్-౭నందీవృక్షః-౮పీతశాలః-౯శోనాకప్రభేదః-౧౦హరిద్రుః-౧౧కింకిరాతవృక్షః॥ తె॥౧హరిదలము.
పీతకః-అ-త్రి-పీతవర్ణవాన్॥
పీతకదళీ-ఈ-సీ-స్వర్ణకదళీ॥
పీతకద్రుమః-అ-పు-హరిద్రువృక్షః॥
పీతకన్దమ్-అ-న-గర్జరమ్॥

పీతకరవీరకః-అ-పు-పీతవర్ణకరవీరపుష్పవృక్షః॥
పీతకావేరమ్-అ-న-కుంకుమమ్-౨పిత్తలమ్॥
పీతకాష్ఠమ్-అ-న-మలయపర్వతజాతపీతచందనవృక్షః॥
పీతకీలా-ఆ-సీ-ఆవర్తకీలతా॥
పీతఘోషా-ఆ-సీ-పీతపుష్పఘోషాలతా॥
పీతచన్దనమ్-అ-న-మలయపర్వతజాతపీతచందనమ్॥
పీతచమ్పకః-అ-పు-ప్రదీపః-౨పీతవర్ణచంపకపుష్పవృక్షః॥
పీతతణ్డులః-అ-పు-కంగునీ॥
పీతతణ్డులా-ఆ-సీ-ప్రియంగుః॥ తె॥ కొఱ్ఱలు.
పీతతా-ఆ-సీ-హరిద్రాభతా-పీతత్వమ్॥
పీతతుణ్డః-అ-పు-కారండవపక్షీ॥
పీతతైలమ్-అ-న-స్థౌణేయమ్॥ తె॥ స్థౌణేయమను గ్రంథ్యము.
పీతతైలా-ఆ-సీ-జ్యోతిష్మతీలతా-౨మహాజ్యోతిష్మతీ॥
పీతదారు-ఉ-న-దేవదారువృక్షః॥ తె॥ దేవదారుచెట్టు.
పీతదుగ్ధా-ఆ-సీ-ధేనుష్యా-దుగ్ధబంధకైఃసంస్థితా గౌః॥
పీతద్రుః-ఉ-పు-సరలదేవదారువృక్షః-౨దారుహరిద్రా॥ తె॥౨మ్రానిపసపు.
పీతద్రుమః-అ-పు-సరళదేవదారువృక్షః॥
పీతనమ్-అ-న-కుంకుమమ్-౨హరితాలకమ్-౩పీతదారు॥ తె॥ ౧కుంకుమము-౨హరిదలము.
పీతనః-అ-పు-కపీతనవృక్షః॥ తె॥ అంబాల}
పీతనకః-అ-పు-ఆమ్రాతకః॥ (పుచెట్టు.}
పీతనస్యః-అ-పు-శాఖోటవృక్షః॥ తె॥ పెద్దశేకుచెట్టు.

పీతనీ-ఈ-సీ-విదారిగంధా॥ తె॥ ముయ్యాకు పొన్న.
పీతపర్ణీ-ఈ-సీ-శ్వి త్రఘ్నీ॥
పీతపాదః-అ-త్రి-పీతచరణయుక్తః॥
పీతపాదా-ఆ-సీ-శారికావక్షీ॥
పీతపుష్పమ్-అ-న-ఆహుల్యవృక్షః-౨హరిద్రాభకుసుమంచ॥
పీతపుష్పః-అ-పు-కర్ణికారవృక్షః-౨చంపకవృక్షః-౩పీతఝింటీ-౪పిండీతకభేదః॥ తె॥ ౧కొండగోగు చెట్టు.
పీతపుష్పా-ఆ-సీ-కాసమర్దకః॥ తె॥ కసిందచెట్టు.
పీతపుష్పీ-ఈ-సీ-శణపుష్పీ॥ తె॥ పచ్చజనపచెట్టు
పీతఫలః-అ-పు-శాఖోటవృక్షః-౨కర్మారవృక్షః॥
పీతఫలకః-అ-పు-శాఖోటవృక్షః॥
పీతబీజః-అ-త్రి-పీతవర్ణబీజయుక్తే॥
పీతబీజా-ఆ-సీ-మేంథీ॥ తె॥ మెంతిచెట్టు.
పీతభద్రః-అ-పు-కర్ణికారవృక్షః॥ తె॥ కొండగోగుచెట్టు.
పీతభృఙ్గరాజః-అ-పు-పీతవర్ణభృంగరాజః॥
పీతమణిః-ఇ-పు-పుష్పరాగః॥
పీతమాక్షికమ్-అ-న-మాక్షికమ్॥
పీతముణ్డః-అ-పు-నీలకంఠః॥ తె॥ బంగారుపిచ్చుక.
పీతముద్గః-అ-పు-ముద్గవిశేషః॥
పీతమూలకమ్-అ-న-గర్జరమ్॥
పీతయూథీ-ఈ-సీ-స్వర్ణయూథీ॥
పీతరక్తమ్-అ-న-పుష్పరాగమణిః॥
పీతరాగమ్-అ-న-కింజల్కమ్-౨శిక్థకమ్.
పీతరాగః-అ-పు-పీతవర్ణే॥
పీతరాగః-అ-త్రి-తద్వతి॥

పీతరోహిణీ-ఈ-సీ-కాశ్మరీ॥
పీతలః-అ-పు-పీతవర్ణః॥
పీతలః-అ-త్రి-తద్యుక్తే॥
పీతలకమ్-అ-న-పిత్తలమ్॥
పీతలోహమ్-అ-న-పిత్తలభేదః॥ (కతాచ॥)
పీతవాలుకా-ఆ-సీ-హరిద్రా-౨పీతవర్ణసి(
పీతవాసాః-స-పు-శ్రీకృష్ణః॥
పీతవాసాః-స-త్రి-పీతవస్త్రయుక్తే॥
పీతవృక్షః-అ-పు-శోనాకప్రభేదః-౨సజ
పీతశాలః-అ-పు-అశనవృక్షః॥ (శవృక్షః॥)
పీతసారమ్-అ-న-మలయపర్వతజాతపీతచందనమ్-౨గోమేధికరత్నమ్॥
పీతసారః-అ-పు-అంకోలవృక్షః-౨బర్బరవృక్షః॥ తె॥ ౧ఊడుగుచెట్టు ౨తుమ్మచెట్టు
పీతసారకః-అ-పు-సర్జకవృక్షః-౨నింబవృక్షః ౩అంకోలవృక్షః॥ తె॥ ౧వేగిసచెట్టు.
పీతసారి-ఇ-న-స్రోతోంజనమ్॥
పీతసాలకః-అ-పు-పీతవర్ణసాలవృక్షః॥
పీతస్ఫటికః-అ-పు-పుష్పరాగమణిః॥
పీతా-ఆ-సీ-కపిలశింశపావృక్షః-౨హరిద్రా ౩దారుహరిద్రా-౪మహాజ్యోతిష్మతీ-౫ప్రియంగుః-౬గోరోచనా-౭అతివిషా॥ తె॥ ౧పచ్చయిరుగుడుచెట్టు-౨పసపు-౩మ్రానిపసపు.
పీతాఙ్గః-అ-పు-శ్యోనాకప్రభేదః॥
పీతాబ్ధిః-ఇ-పు-అగస్త్యమునిః॥
పీతాభమ్-అ-న-మలయపర్వతజాతపీతచందనమ్॥
పీతాభః-అ-పు-ఇంద్రః-౨కుబేరః॥
పీతామ్బరమ్-అ-న-విష్ణువస్త్రమ్॥ తె॥ విష్ణువస్త్రము.
పీతామ్బరః-అ-త్రి-పీతవస్త్రయుక్తే॥
పీతామ్బరః-అ-పు-విష్ణుః-౨నటవిశేషః-౩కై

త్యవిశేషః-౪భాగ్యయుక్తః-౫గోకరీషః తె॥౧విష్ణువు-౨పీతాంబరనదము - ౩పీతాంబరుఁడనురక్కసుఁడు-౪అదృష్టము గలవాఁడు-౫ఆవుపేఁడతోఁజేసినపిడకలు పరుపిడకలున్ను.

పీతాప్సరా-ఆ-సీ-గౌరీ॥ తె॥ పార్వతీదేవి.

పీతాప్సరీ-ఈ-సీ-గౌరీ॥ తె॥సర్వమంగళ.

పీతాశ్మాన్-పు-పుష్పరాగమణిః॥

పీతిః-ఇ-సీ-పానమ్-౨శుండా॥

పీతిః-ఇ-పు-అశ్వః-౨పానమ్॥ తె॥౧గుఱ్ఱము-౨త్రాగడము.

పీతికా-ఆ-సీ-పీతవచా-౨హరిద్రా - ౩దారుహరిద్రా-౪స్వర్ణయూథీ॥

పీతిన్-పు-పీతిః-ఘోటకః॥

పీతుః-ఉ-పు-సూర్యః-౨అగ్నిః-౩యూథపతిః

పీత్వా-ఆ-౦-పానంకృత్వా తె॥పానముచేసి

పీథమ్-అ-న-క్షీరమ్-౨జలమ్-౩నవనీతమ్ - ౪ఘృతమ్-౫అగ్నిః-౬కాలః॥ తె॥ ౧పాలు-౨ఉదకము-౩వెన్న.

పీథః-అ-పు-అర్కః॥ తె॥ వేఁడివేలుపు.

పీథిః-ఇ-పు-పీతిః-ఘోటకః॥

పీనమ్-అ-న-ఆనందః॥ తె॥సంతసము.

పీనః-అ-పు-స్వేదః॥ తె॥చెమట.

పీనః-అ-త్రి-స్థూలః॥ తె॥లావుది.

పీనసః-అ-పు-ప్రతిశ్యాయః॥ తె॥పడిసెము.

పీనసా-ఆ-సీ-కర్కటీ॥

పీనసీన్-త్రి-పీనసరోగీ॥

పీనస్కన్ధః-అ-పు-సూకరః॥ తె॥అడవిపంది.

పీనాహః-అ-పు-కూపముఖబంధనమ్ - ౨కుశమ్॥ తె॥౧నూతివాయికట్టు - ౨కుశదర్భగడ్డి.

పీనోధ్నీ-ఈ-సీ-పీవరస్తనీ॥ తె॥ పెద్దపొదుగుఁగలయావు.

పీపరిః-ఇ-పు-హ్రస్వప్లవృక్షః॥

పీయుః-ఉ-పు-కాలః-౨ఘూకః-౩రవిః-౪కాకః॥ తె॥౧కాలము-౨గుడ్లగూబ.

పీయూషమ్-అ-న-అమృతమ్-౨యజ్ఞసోమః-౩శర్కరా-౪ద్రాక్షా॥ తె॥ ౧అమృతము-౨యజ్ఞమునందుసోమము - ౩పంచదార-౪ద్రాక్షచెట్టు.

పీయూషః-అ-పు - నవప్రసూతగోక్షీరమ్॥ తె॥ముఱ్ఱుపాలు, జున్నుపాలు.

పీయూషః-అ-త్రి-మాత్సర్యయుక్తః॥ తె॥ ఓర్వజాలనివాఁడు.

పీయూషమహాః-స్-పు-చంద్రః॥

పీయూషరుచిః-ఇ-పు-చంద్రః-౨అమృతప్రియశ్చ॥

పీలకః-అ-పు-పిపీలికా॥ తె॥చీమ.

పీలుః-ఉ-పు-గుడఫలవృక్షః-౨కమలవల్లభః-౩గజః-౪ప్రమాణమ్-౫పరమాణుః-౬కాండః-౭పుష్పమ్-౮అస్థిఖండమ్-౯బాణః-౧౦కృమిః-౧౧కొంకణాదిదేశేప్రసిద్ధఃఫలవృక్షవిశేషః॥ తె॥ ౧గోలుగుచెట్టు-౨పిన్నవరగోఁగుచెట్టు-౩పనుఁగు.

పీలుకః-అ-పు-పక్షిశిశుః॥ తె॥పిట్టపిల్ల.

పీలునీ-ఈ-సీ-మూర్వా॥

పీలుపత్రః-అ-పు-మోరటలతా॥

పీలుపర్ణీ-ఈ-సీ-మూర్వా-౨మురుంగీ-౩బింబికా॥ తె॥౧చాగచెట్టు-౨చేఁదొండచెట్టు ౩దొండచెట్టు

పీవన్-త్రి-స్థూలమ్॥

పీవరః-అ-త్రి-స్థూలః॥ తె॥లావుది.

పీవరః-అ-పు-కచ్ఛపః॥ తె॥ తాఁబేలు.

పీవరస్తనీ-ఈ-సీ-పీనోధ్నీ- ౨స్థూలస్తనయుక్తానారీచ॥ తె॥ ౧పెద్దపొదుగుఁగలయావు- ౨పెద్దచనులతోఁగూడికొనినయాఁడుది.

పీవరా- ఆ -సీ - అశ్వగంధా-౨శతావరీ-3 స్థూలాచ॥

పీవరీ- ఈ - సీ - బల్యా-౨శుకభార్యా-3శతమూలీ-౪సాలపర్ణీ-౫తరుణీ-౬గౌః॥ తె॥ ౧పెన్నేరుచెట్టు.

పీవా-న్-పు-జలవాన్-౨వాయుః-3స్థూలః॥

పీవా-ఆ-సీ-ఉదకమ్॥

పీవా-న్-త్రి-పీవరః॥ తె॥లావుది.

పుంలిఙ్గమ్-అ-న-పుంచిహ్నమ్॥

పుంలిఙ్గః-అ-పు-శబ్దవాచకతాయామ్॥

పుంవృషః-అ-పు-గంధమూషికః - ౨పుంగవశ్చ॥

పుంశ్చలః-అ-పు-వ్యభిచారీ॥

పుంశ్చలీ-ఈ-సీ-జారస్త్రీ- ౨బుధగ్రహభార్యా॥ తె॥౧జంకులాడి-౨బుధునియాలు

పుంశ్చిహ్నమ్-అ-న-శిశ్నః॥

పుంసవనమ్-అ-న-క్షీరమ్- ౨షోడశకర్మవిశేషః॥ తె॥౧పాలు - ౨షోడశకర్మములలో నొకకర్మము.

పుంస్త్వమ్-అ-న-శుక్రమ్- ౨పురుషత్వంచ॥

పుంస్త్వవిగ్రహః-అ-పు-భూతృణమ్॥

పుకశః-అ-పు-చండాలః॥

పుకషః-అ-పు-చండాలః॥

పుకసః-అ-పు-చండాలః॥

పుకసః-అ-త్రి-అధమః॥

పుకసీ-ఈ-సీ-కాలికా-౨నీలీ॥

పుఙ్ఖః-అ-పు-శ్యేనః॥ తె॥ డేగ.

పుఙ్ఖః-అ-ద్వ-బాణపుంఖః ॥ తె ॥ నారిమీఁద మోపెడిపింజ.

పుఙ్ఖలోభః-అ-పు-నైరృతిశూలమ్॥

పుఙ్ఖా-ఆ-సీ-తాలప్రాణకలావిశేషః॥

పుఙ్గః-అ-(సీ)-సమూహః॥

పుఙ్గలః-అ-పు ఆత్మా॥

పుఙ్గవః-అ-పు-ఉత్తరపదే- సజాతీయసమూహశ్రేష్ఠః-౨వృషభః-3భేషజాంతరమ్॥

పుచ్ఛమ్-అ-న-లోమవల్లాంగూలే- ౨కలాపేచ॥

పుచ్ఛః-అ-పు-పశ్చాద్భాగే॥

